ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-10-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 270 పేజీలు: 12 వెల: 6.50




రాజకీయాలకుకొత్త.. అయినా భయపడను: నటుడు విజయ్ 2లో

## డిజిటల్ అరెస్టులకు భయపడకండి




### ఆగండి, ఆలోచించండి, చర్యలు తీసుకోండి

### మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ సూచనలు

**న్యూఢిల్లీ,అక్టోబరు 27:** డిజిటల్ సెక్యూరిటీకోసం మూడు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధాని తెలిపారు. ఆగండి, ఆలోచించండి, చర్య తీసుకోండి అనేవి మూడు ప్రధాన అడుగులని చెప్పారు. వీలుంటే స్క్రీన్ షాట్‌తీసుకోవాలని, కాలర్ మాటలు రికార్డుచేయాలని, ఏప్రభుత్వ సంస్థకూడా ఫోన్లలో బెదిరించడం, డబ్బులు డిమాండ్‌చేయడం ఉండదని ప్రధాని అన్నారు. ఆదివారం మన్‌కీబాత్ ఎపిసోడ్‌లో ప్రధాని మాట్లాడుతూ డిజిటల్ అరెస్టులపై అవగాహన పెంచుకోవాలని కోరారు. అమాయకులను భయపెట్టి వసూలుచేస్తున్న సైబర్‌నేరగాళ్ల భరతం పట్టించాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు చెప్పిన మోడీ డిజిటల్ అరెస్టు మోసాలకింద కాలర్లు తమను తాము పోలీసులుగా సిబిఐ, ఆర్‌బిఐ, నార్కోటిక్స్ అధికారులుగాపరిచయం చేసుకుంటారని చాలా నమ్మకంగా మాట్లాడతారని ఈ అంశాన్ని మన్‌కీబాత్‌లో మాట్లాడాలని ప్రజలు అనేకమంది కోరినట్లు మోడీ చెప్పారు. అవగాహన పెంచుకోవాలని, మీ వ్యక్తిగత సమాచారం, కాలర్లు మొదట మీ సమాచారం రాబడతారని, ఆలోచించే వ్యవధికూడా ఇవ్వనంతగా భయపెడతారు. ఫలానా సమయంలోగా అంటూ ఒత్తిడి >>2

# ధరల నియంత్రణకు పకడ్బందీ ప్రణాళిక



### డ్వాక్రా మహిళలకు రూ.2 వేల కోట్ల రుణాలు

### ఒక్కొక్కరికీ రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు మంజూరు: సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.నిత్యావరసర వస్తువుల ధరలను అదుపులో పెట్టేందుకు చేపట్టిన కార్యచరణను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అధికారులను ఆదేశించారు. నిత్యావసర వస్తువుల ధరల భారం ప్రజలపై పడకుండా సివిల్ సప్లై శాఖ తీసుకుంటున్న చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' సామాజిక మాధ్యమంగా వెల్లడించారు.ఈ విషయంలో నిరంతరం పౌర సంబంధాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో నిరంతరం అధికారిక సమీక్ష జరుగుతుందన్నారు. ఇక అధికారులతో నిత్యావసర వస్తువులపై సిఎం చంద్రబాబు నిర్వహిస్తున్న సమీక్షల్లో మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా సాధ్యమైనంత వరకు ప్రజలపై నిత్యావసరాల భారం పడకుండా చూడాలని సిఎం అధికారులకు సూచించారు. డిమాండ్ సప్లై మధ్య వ్యత్యాసానికి గల కారణాలను విశ్లేషించి తగుచర్యలు చేపట్టాలని సిఎం సూచించారు. ధరలు పెరిగినతరువాత తగ్గించే ప్రయత్నం చేయడం, సబ్సిడీలో అందించడం కంటే మూడు శాఖలు నిరంతర పర్యవేక్షణ ద్వారా ధరల పెరుగుదలను ముందుగానే గ్రహించి అందుకు తగిన విధంగా చర్యలుతీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ విషయంలో సివిల్ సప్లై వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఫలితాలు వస్తాయని సిఎం సూచించారు. నిత్యావసర వస్తువుల ధరల భారం తగ్గించేందుకు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను సిఎంకు అధికారులు వివరించారు.

నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలకు, తాత్కాలికంగా, దీర్ఘకాలికంగా చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం రైతు బజార్లలో కౌంటర్ల ద్వారా చేపట్టిన అమ్మకాలపై సమీక్షలో వివరించారు. పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్, కందిపప్పు, టమోటా,ఉల్లిపాయలు రైతు బజార్లలో కౌంటర్లు ఏర్పాటు చేసి మార్కెట్ ధరకంటే రూ.10 నుంచి రూ.15 తక్కువకు అమ్మకాలు చేస్తున్నట్లు తెలిపారు. విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ క్రియాశీలకంగా పనిచేయాలని వ్యాపారుల కూడా సహకరించేలా చూడాలని సిఎం అధికారులకు సూచించారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన రాష్ట్రంలో పామాయిల్, కూరగాయలు, పప్పుల వంటి ఉత్పత్తులు పెంచేందుకు వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని సూచించారు. >>2

## ఉపాధిహామీలో తనిఖీలు తప్పనిసరి

### డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడకూడదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధిశాఖమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఉపాధి హామీతోపాటు 15వ ఆర్థిక సంఘంనుంచి నిధులు వచ్చిన క్రమంలో వాటిని సక్రమగా పారదర్శకంగా సద్వినియోగం చేయాలని స్పష్టం చేశారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా 13326 పంచాయతీల్లో అభివృద్ధి పనుల నాణ్యతను అధికారులు తనిఖీచేశారు. వీటిపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్ కృష్ణతేజ్ ఉపాధి హామీ పథకం అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో పవన్ కల్యాణ్ ఆదివారం ఉదయం సమీక్షించారు. 2024-25 సంవత్సరంలో సిమెంట్ రోడ్లు 3000 కిలోమీటర్లు, బీటీ రోడ్లు 500 కిలోమీటర్లు, గోకులాలు 22525 ఫారం పాండ్లు 25000, 30000 ఎకరాలకు సంబంధించి నీటి సంరక్షణ కందకాలు చేపట్టామని వాటి పనులు పల్లె పండుగ నుంచి మొదలుపెట్టామని తెలిపారు.

ఈ పనులు నిర్దేశించినవిధంగా సాగుతున్నాయని వివరించారు. పవన్ కల్యాణ్ స్పందిస్తూ ఉపాధి హామీ ఆర్థిక సంఘం నిధుల ద్వారా చేపట్టే పనులను >>2

## లోకేశ్ చైర్మన్‌గా మంత్రుల కమిటీ

**విజయవాడ అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు సూచనలు చేసేందుకు మానవ వనరులు, ఐటీ శాఖల మంత్రినారా లోకేశ్ చైర్మన్‌గా మంత్రుల బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో మంత్రులు టిజి భరత్ గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేశ్, పి.నారాయణ, కొండపల్లి శ్రీనివాస్‌లను నియమించింది. టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న సూపర్ సిక్స్‌లో భాగంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను దశల వారీగా చేపడుతున్న ప్రభుత్వం 20 లక్షల >>2

## దీపావళినుంచే ఉచిత సిలిండర్లు

### ఎల్‌పిజి కనెక్షన్, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరి

### ప్రతియేటా ప్రభుత్వంపై రూ.2684.75 కోట్ల భారం: మంత్రి నాదెండ్ల



**విజయవాడ అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ఈ దీపావళి నుండే మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని సంబంధిత మార్గదర్శకాలను విధి విధానాలను నిర్ధేశిస్తూ నేడు ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు రాష్ట్రఆహార పౌర సరఫరాల వినియోగదారుల వ్యవహారాలమంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ నెల 31న రాష్ట్ర ముఖ్య >>2





E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.

MARUTI SUZUKI AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms and Conditions apply. Terms & Conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offer valid on select variants and in select states only. Accessories and features shown may not be part of the standard fitment. For more details contact your nearest ARENA dealership. Offers/ Savings shown above may change without prior notice. Images used are for illustration purposes only. Appearance of black glass shade on glass is due to lighting effect. *Ex- showroom price of standard L variant with waltz Edition Kit. ***Mileage is as per the test result of Rule 115 of CMVR, 1989. Scratch and Win offers are applicable on select models/ variants.




ఆదివారం విల్లుపురంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న సినీనటుడు, టివికె చీఫ్ విజయ్

# రాజకీయాలకుకొత్త.. అయినా భయపడను

## టివికె తొలి మహానాడులో పార్టీ అధ్యక్షుడు విజయ్

**చెన్నై, అక్టోబరు 27:** రాజకీయ అనుభవం లేకపోవచ్చని, కానీ తాను పాలిటిక్స్‌లో భయ పడటంలేదని ప్రముఖ సినీ నటుడు విజయ్ అన్నారు. సినీరంగంతో పోలిస్తే రాజకీయ రంగం చాలా సీరియస్ అని అన్నారు. విల్లు పురం సమీపంలో ఆదివారం నిర్వహించిన తమిళగ వెట్రి కళగం (టివికె) పార్టీ మొదటి మహానాడులో ఆయన సుదీర్ఘప్రసంగంచేసారు. పార్టీ సిద్ధాంతాలతోపాటు పలు అంశాలపై మాట్లాడారు.

ఈ సభకు వేలాదిమంది అభిమా నులు, కార్యకర్తలు హాజరయ్యారు. టివికె అధ్యక్షుడుగా విజయ్ తమ పార్టీ భావజాలాన్ని సిద్ధాంతాలను ప్రకటించారు. ద్రవిడ, తమిళ జాతీయవాద సిద్ధాంతాలను అనుసరిస్తాం. తమిళనాడు గడ్డకు ఇవి రెండుకళ్లు వంటివని లౌకిక, సామాజిక న్యాయసిద్ధాంతాలే మా భావ జాలం వాటి ఆధారంగానే పనిచేస్తామని పరియార్ ఈవీ రామస్వామి, కె కామరాజ్, బాబాసాహెబ్ అంబేద్కర్, వేలు నాచియార్, అంజలి అమ్మాళ్ ఆశయాలతో పార్టీని ముందుకు తీసుకెళతా మన్నారు. రాజకీయాల్లో వైఫల్యాలు, విజయాల స్టోరీలు చదివాక నా కెరీర్‌ని పీక్‌లో వదిలేసి మీఅందరిపైనా అచంచలమైన విశ్వాసం ఉంచి మీ విజయ్‌గా ఇక్కడకు వచ్చానని అన్నారు. 2026ఎన్నికల్లో ప్రజలు మమ్మల్ని పూర్తిస్థాయి మెజార్టీతో గెలిపిస్తారని పూర్తిగా నమ్ముతున్నట్లు పేర్కొన్నారు. పార్టీలు పొత్తుపెట్టుకోవాలను కుంటే వారికి అధికారంలో భాగస్వాముల్ని చేస్తామన్నారు.

టివికె నాయకుడు ప్రొఫెసర్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ తమ పార్టీ సిద్ధాంతాలు విధానాలు వివరించారు. సెక్యూరిజం, రాష్ట్రస్వయం ప్రతిపత్తి, సమ్మిళిత అభివృద్ధి, ద్విభాషా విధానం, అవినీతిపై పోరాటం, తిరోగమన ఆలో చనల తిరస్కరణ, డ్రగ్స్‌రహిత తమిళనాడు వంటివే తమకు ప్రధాన లక్ష్యాలన్నారు. మధురైలో సచివాలయం ఏర్పాటు, కులగణన, విద్యను రాష్ట్రజాబితాలోకి తెచ్చేందుకు కేంద్రంపై ఒత్తిడి, గవర్నర్‌పదవి రద్దుకు ప్రతిపాదన, మూడింట ఒకవంతుస్థానాలు మహిళలకే కేటాయించడం వంటివి ఉంటాయన్నారు.

# ఎంఎస్ఎంఇ పాలసీ మార్గదర్శకాల ఖరారు

**విజయవాడ అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎంఎస్ఎంఇ పాలసీ మార్గదర్శకాలను ప్రభుత్వం ఖరారు చేసింది. ప్రతి కుటుంబం నుంచి పారిశ్రా మికవేత్త తయారుకావాలన్న లక్ష్యంతో రూపొం దించిన ఎంఎస్ఎంఇ పాలసీ రూపొందించింది,ఆ దిశలో ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం ద్వారా ఐదేళ్లలో రూ.50 వేల కోట్ల పెట్టుబడు లను రాబట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. వీటి ఆధారంగా 2030 నాటికి ఐదు లక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్లడించింది. ఈ పాలసీ ఐదేళ్లపాటు లేదా కొత్త పాలసీ ప్రకటించే వరకు అమల్లో ఉంటుందని తెలిపింది. అమరావతిలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేస్తాం. పరిశ్రమల స్థాపనకు వీలుగా అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. స్టాంప్ డ్యూటీ, భూ మార్పిడి ఛార్జీలను నూరు శాతం తిరిగి చెల్లిస్తాం. పెట్టుబడుల ఆధారంగా ఇతర ప్రోత్సాహకాలతో పాటు కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తాం అని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

# పకడ్బందీ ప్రణాళిక

>>పెద్ద ఎత్తున గిడ్డంగులను అందుబాటులోకి తేవడం ద్వారా రైతులకు వినియోగదారులకు కూడా న్యాయం చేయవచ్చని సిఎం సూచించారు. నిత్యా వసర వస్తువుల బ్లాక్ మార్కెటింగ్ వ్యవ హారంపై దృష్టి సారించాలన్నారు.'ఎక్స్' వేదికగానే సిఎం చంద్రబాబు మరో పోస్టులో మహిళా సంక్షే మంపై పలుఅంశాలు వివరించారు,మహిళా స్వయం శక్తి సంఘాలకు ఆర్థికంగా మరింత పటిష్టవంత మయ్యేందుకు వీలుగా తమ ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఆ దిశలోనే డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.అయిదు లక్షల వరకు రుణాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలి పారు.ఆ దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టినట్లు తెలిపారు.డ్వాక్రా మహిళలకు మరింత మేలు చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర పథకాలైన ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర ప్రైజెస్ పథకం (పీఎంఎఫ్ఎంఇ), ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన కార్యక్రమాన్ని (పిఎం ఇజిపి) దీనికి అనుసంధానించాలని నిర్ణయించిందని తెలిపారు. డ్వాక్రా సంఘాలు ఎంఎస్ఎంఇ హోదాను కల్పిస్తామన్నారు. డ్వాక్రా సంఘాలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన డ్వాక్రా సంఘాలను పునరుత్తేజం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని పొదుపు సంఘాల్లోని మహిళల జీవనోపాధి కల్పనకు బ్యాంకుల ద్వారా ఇస్తున్న గ్రూప్ రుణాలతోపాటు పెద్ద మొత్తంలో వ్యక్తిగత రుణాలు కూడా అందించి ప్రోత్సహించాలని నిర్ణయించింది. బ్యాంకులతో మాట్లాడి ఒక్కో సభ్యురాలికి రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రుణంగా ఇప్పిస్తారు. ఒకే సమయంలో సంఘంలో గరిష్ఠంగా ముగ్గరికి అందించే వెసులుబాటు ఉంది. ఇప్పటికే ఏదైనా యూనిట్ (జీవనోపాధి) ఉన్నవారికి, కొత్తగా ఏర్పాటు చేసుకోవాలనే వారికి ఈ రుణాలు అంది స్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షన్నర మంది డ్వాక్రా మహిళలకు రూ.2 వేల కోట్ల మేర వ్యక్తిగత రుణాలు అందించాలని సెర్ప్ అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో 1.35 లక్షల మందికి రూ.లక్ష మేర, 15 వేల మందికి రూ.5 లక్షల రుణాలను అందించను న్నారు. లబ్ధిదారుల ఆసక్తి, యూనిట్ ఏర్పాటు వ్యయానికి అనుగుణంగా రుణాన్ని భవిష్యత్తులో రూ.10 లక్షలకు కూడా పెంచుతామని పేర్కొంటు న్నారు. డ్వాక్రా మహిళలకు మరింత మేలు చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర పథకాలైన ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం (పీఎంఎఫ్ఎంఇ), ప్రధానమంత్రి ఉద్యోగకల్పన కార్యక్రమాన్ని (పీఎం ఇజిపి) పథకం కింద ఎంపిక చేసిన జీవనోపాధి ఏర్పాటు చేసుకున్నవారికి రుణంలో 35 శాతం రాయితీ వర్తిస్తుంది. 35% రాయితీ వర్తించే.. రూ.లక్ష నుంచి రూ.5 లక్షలతో ఏర్పాటు చేసుకోగలిగే యూనిట్లు ఈ పరిధిలోకి వస్తాయి. కారంపొడి, పసుపు, మసాలాపొడి ప్యాకింగ్ యూనిట్, తేనే తాయరీ, బేకరీ, స్వీట్‌షాప్, ఐస్‌క్రీమ్, ఊరగాయల తయారీ, ప్యాకింగ్ యూనిట్,అప్పడాల తయారీ,వెజిటబుల్ సోలార్ డ్రయ్యర్, భోజనం (బఫే) ప్లేట్ల తయారీ,డీజే సౌండ్ సిస్టమ్,డెయిరీ(పాడి పరిశ్రమ), పౌల్ట్రీ (కోళ్ల ఫారాలు) తదితరాలకు ప్రధానమంత్రి ఫార్మలై జేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం పరిధిలో సహకారం లభిస్తోంది.ఇవి కాక ఇన్నోవేటివ్ ఉపాధి అంశాలకు బ్యాంకర్లును ఒప్పించి రుణాలను అందిస్తారు. గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా రైతుల భూము లను కబ్జాకు యత్నించిందన్నారు. ఈ యాక్ట్ రద్దు కోసం బిల్లు తీసుకుని వచ్చామన్నారు.. ఈ చట్టాన్ని చూస్తే చాలా భయంకరమైనందునే రద్దు చేసామన్నారు. ఏ మాత్రం కూడా ఆలోచించకుండా ఈ చట్టాన్ని తీసుకురావడం చాలా సమస్యలకు దోహదం చేసింది. ఎన్నో రోజులుగా లాయర్స్ అయితే ప్రజలను చైతన్యవంతులను చేస్తు ఎక్కడికక్కడ ఆందోళనలు చేశారు. ఈ చట్టం కనుక వచ్చి ఉంటే పౌరుల ఆస్తి హక్కును మొత్తం మింగేసే పరిస్థితి వస్తుంది. 22ఎ ఎవరికైనా భూమి ఉంటే దాని పక్కన 22ఎ అని వేసేస్తే అది ప్రభుత్వ భూమి అయిపోతుంది. అక్కడ నుంచి ఎవరైతే సెటిల్‌మెంట్ చేసుకోవాలని అనుకుంటారో వీళ్లందరూ రావడం నెగోసియేషన్స్ మొదలుపెడ తారు. లేకపోతే ఇది గవర్న్‌మెంట్ భూమి అవుతుంది. మనం కనుక ఒప్పుకుంటే వాళ్ల ఒప్పుకుంటే దాన్ని ఆటోమేటిక్‌గా మళ్లీ ప్రైవేట్ భూమి కింద సెటిల్‌మెంట్ చేసుకునే పరిస్థితికి వచ్చారు. నేరస్తుల దగ్గర టెక్నాలజీ ఉంటే మొత్తం, రికార్డులు మార్చేయడం చాలా ఈజీగా అయిపోయే పరిస్థితి వస్తుంది. ఇప్పుడు దానికి తోడు ఇటీవల కాలంలో ఇవన్నీ తరతరాలుగా వారసత్వ ప్రకారం వస్తుంది. మాతాత, మా ముత్తాత ఇచ్చిన భూములు ఇప్పుడుకూడా మాకు కుటుంబం నుంచి వస్తుంటాయి. అలాంటి భూమిలో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం ఆనవాయితీగా పెట్టుకుంటాం. రాజముద్ర వేస్తాం అంటే ప్రభుత్వ ముద్ర వేసి ఇస్తాం. అలాంటిది ముఖ్యమంత్రి ఫోటో వేసుకుని పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం అంటే సెంటిమెంట్స్‌తో ఆడుకోవడం.

ఈ చట్టం వల్ల పౌరుల ఆస్తి మొత్తం లాగేసే పరిస్థితి వస్తుంది. ఈ చట్టాన్ని రద్దు చేసాం.జగన్ ఫోటోతో ఉన్న పాస్ పుస్తకాలు, సర్వేరాళ్ళు వెనక్కి తీసుకున్నాం, రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలు ఇస్తున్నామన్నారు.జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో ఏపీని కమ్యూనికేషన్ రంగంలో ముందంజన ఉంచుతామన్నారు. ఐటీ. ఎలక్ట్రా నిక్స్, కమ్యూనికేషన్‌రంగంలో రాష్ట్రాన్ని అన్ని దిశలో అభివృద్ధి చేస్తామన్నారు.



జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఓటర్లతో ముచ్చటిస్తున్న సిఎం సతీమణి కల్పనా సోరెన్

# దీపావళినుంచే ఉచిత సిలిండర్లు

>> మంత్రి నారాచంద్రబాబు నాయుడు లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, వెంటనే ప్రతి ఇంటికీ మొదటి గ్యాస్ సిలిండర్ డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. ఎల్‌పిజి కనెక్షన్ తెల్ల రేషన్ కార్డు ఆధార్ కార్డు అర్హతగా ఈ పథకం అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో 1.55 కోట్ల గ్యాస్ కనెక్షన్లు 1.47 రేషన్ కార్డులు ఉన్నాయని వీరిలో అర్హులు అందరికీ ఈ పథకంన వర్తింప చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం అమలుకై ప్రతి ఏడాది ప్రభుత్వంపై రూ.2684.75 కోట్ల మేర భారం పడుతుంద న్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్నా సరే ఎన్నికల మేని ఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం అమల్లో భాగంగా ఈనెల 29నుండి గ్యాస్ బుకింగ్స్ ప్రారం భించడం జరుగుతుంది. గ్యాస్ బుకింగ్ చేసుకోగానే ఒక ఎస్ఎంఎస్. సంబంధిత లబ్దిదారుని ఫోన్ నెంబరుకు వెళుతుందని గ్యాస్ బుక్ చేసుకున్న 24 గంటల్లో పట్టణ ప్రాంతాల్లో, 48 గంటల్లో గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్ డెలివరీ చేసిన 48 గంటల్లోనే డిబిటి విధానం ద్వారా లబ్దిదారుల ఖాతాలోని నేరుగా రాయితీ సొమ్ము జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందజేసే మూడు ఉచిత సిలిండర్లలో మొదటి సిలిండర్ మార్చి 31లోపు మూడోది నవంబరు 30 లోపు ఎప్పుడైగా పొందవచ్చని ఆయన తెలి పారు. ఈ పథకం అమలుకై ఏడాదిని మూడు బ్లాక్ పీడియడ్లుగా పరిగణించడం జరుగుతుందని మొదటి బ్లాక్ పీడియడ్ ఏప్రిల్ 1 నుండి జులై 31 వరకు, రెండో బ్లాక్ పీడియడ్‌ను ఆగస్టు 1 నుండి నవంబరు 31 వరకు మరియు మూడో బ్లాక్ పీడియడ్‌ను డిసెంబరు 1 నుండి మార్చి 31 వరకు పరిగణించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పథకం అమల్లో లబ్దిదారులకు ఏమన్నా సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీం నెం. 1967కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చ న్నారు.

ఈపథకం అమలుకు సంబంధించి ఇప్ప టికే మూడు ఆయిల్ కంపెనీలతో మాట్లాడటం జరి గిందని ఆయిల్ కంపెనీల వద్ద మరియు ప్రభుత్వం వద్దఉన్న డాటాను అనుసంధానపరుస్తూ ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం అమలుకై ఆయిల్ కంపెనీలకు అడ్వా న్సుగా రూ.894.92 కోట్లను ఈ నెల 29న చెక్కు రూపేణా చెల్లించడం జరుగుతుందన్నారు.

# ఉపాధిహామీలో తనిఖీలు తప్పనిసరి

>> నిర్దేశిత ప్రమాణాల ప్రకారం చేయాలి. ప్రతి దశలోనూ నాణ్యత ప్రమాణాలు తనిఖీ చేయాలి. పనులు ఏ దశలోఉన్నాయో కూడా ప్రజలకు తెలియజేస్తే పారదర్శకత వస్తుంది.

గత పాలకుల మాదిరి పంచాయతీలకు దక్కాల్సిన నిధులను పక్కదారి పట్టడం లేదు అని ప్రజలకు తెలుస్తుంది. అదేవిధంగా సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డుల ద్వారా కూడా ఏ పంచాయతీకి ఎంత నిధులు అందాయో, వాటి ద్వారా చేస్తున్న పనులు ఏమిటో కూడా ప్రజలకు వివరించే ప్రక్రియను కూడా ప్రభావవంతంగా చేపట్టాలి.

రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి గ్రామ సభల నిర్వహణ పల్లె పండుగ కార్యక్రమాల ద్వారా పనుల ప్రారంభం జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాయి. అదేవిధంగా మనం చేపట్టిన అభివృద్ధి పనులను సైతం నాణ్యంగా పూర్తి చేయడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలవాలి అన్నారు.

# ప్రైవేటు పారిశ్రామిక పార్కుల పాలసీకి ఆమోదం

**విజయవాడ అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రైవేటు పారిశ్రామిక పార్కుల పాలసీని ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఐదేళ్లపాటు ఈ పాలసీ అమల్లో ఉంటుం దని తెలిపింది. నానో, ఎంఎస్ఎంఈ, పెద్ద, మెగా పార్కుల్లో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, నీటి సరఫరా, వ్యర్థాల శుద్ధి, టెలిఫోన్ లైన్ల వంటి మౌలిక సదుపాయాలు, టెస్టింగ్ ల్యాబ్‌లు, శిక్షణ కేంద్రాలు, ట్రేడ్ సెంటర్లు, గోదాములు, ముడి సరుకుల డిపో, ప్యాకింగ్ యూనిట్లు, క్యాంటీన్, కార్మికులకు వసతిగృ హాలు, కార్మికుల విశ్రాంతి గదులకు భవనాల ఉంటాయి. లార్జ్, మెగా కేటగిరీ పార్కుల్లో కన్వె న్షన్ సెంటర్లు, వ్యాపార కేంద్రాలు, ఎడ్యుకేషన్ అండ్ స్కిల్ ట్రైనింగ్‌సెంటర్లు, హెటళ్లు, సర్వీసు అపార్ట్‌మెంట్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, వినోదకేంద్రాలు, షాపింగ్‌మాల్స్ వంటివి ఉంటాయి. జాయింట్ వెంచర్ విధానం, బిల్డ్ ఓన్ ఆపరేట్ విధానం, డిజైన్ బిల్డ్ ఫైనాన్స్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో ఈ పార్కులను అభివృద్ధి చేసి నిర్వహించేందుకు అవకాశ మిచ్చారు. ప్రైవేటు సంస్థల ద్వారా ప్రపంచ స్థాయి పారిశ్రామిక పార్కుల అభివృద్ధిని ప్రోత్స హించడం, పెట్టుబడులు తీసుకురావడానికి అనువైన వాతావరణం కల్పించడం, తద్వారా ఉపాధి కల్పన, సెక్టార్లవారీగా పారిశ్రామిక పార్కుల ఏర్పాటును ప్రోత్సహించడం లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంది. ప్లగ్ అండ్ ప్లే విధానంలో ఇది అమలవుతుందని వెల్లడించింది. ఈ పార్కుల డెవలపర్‌కు ప్రోత్సాహకాలు, రాయితీ లను ప్రభుత్వం అందిస్తుంది. వ్యవసాయ భూమిని వ్యవసాయేతరంగా మార్చేటప్పుడు వర్తించే కన్వర్షన్ ఛార్జీలు నోటిపై చేసిన మాస్టర్ ప్లాన్‌లో భూవినియోగ మార్పులకు ఛార్జీలను పూర్తిగా మినహాయిస్తారు. లేఅవుట్ అప్రూవల్ ఫీజు, ఈ పారిశ్రామిక పార్కుల కోసం మూలధన రాయితీ అవకాశమిచ్చారు. మొదటి దశలో ప్రాజెక్టు అనుమతి పొంది రహదారులు, విద్యుత్, నీటి సదుపాయం కల్పిస్తే కొంత సబ్సిడీలు వస్తాయి. రెండో దశలో 25 శాతం అభివృద్ధి చేస్తే 30 శాతం రాయితీ, మూడో దశలో 75 శాతం పార్కు అభివృద్ధి చేస్తే 20 శాతం సబ్సిడీ, నాలుగో దశలో వంద శాతం అభివృద్ధి చేస్తే మరో 20 శాతం, అయితో దశలో నిర్వహణ దశలో మిగిలిన 30 శాతం రాయితీ అందుతుంది. రాష్ట్రంలో 30 లక్షల కోట్ల పెట్టుబడులు, ఐదు లక్షల మందికి ఉపాధి కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి పాలసీ-4.0ను విడుదల చేసింది. ఈ నెల 16న మంత్రివర్గ సమావేశంలో ఆమోదించిన పాలసీ విధివిధానాలతో ప్రభుత్వం జీవోఎంఎస్ నం-68 ద్వారా మార్గదర్శకాలను ప్రకటించింది. ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌లో 72% వరకు ప్రోత్సాహకాలు ఇవ్వనుంది. రూ.83 వేల కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు పీ3/పీ4 విధానంలో 175కు పైగా పారి శ్రామిక పార్కులను అభివృద్ధి చేయనుంది.

# అరెస్టులకు భయపడకండి

>> చేయడం మూడో వ్యవస్థ అని డిజిటల్ అరెస్టు బాధితుల్లో అన్ని వర్గాలవారు అన్ని వయసులవారు ఉన్నారని, కష్టపడి సంపాదించు కున్న లక్షలాదిరూపాయలు పోగొట్టుకున్నవాళ్లు కూడా చాలామందే ఉన్నారన్నారు. ప్రజలకు అలాంటి కాల్స్‌వస్తే అసలు భయపడవద్దని, ఏ దర్యాప్తుసంస్థకూడా ఇలాంటి ఫోన్లు, విడియోకాల్స్ చేయదన్నారు. డిజిటల్ సెక్యూరిటీకోసం మూడు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధాని తెలిపారు. డిజిటల్ అరెస్టులపేరుతో ఎవరైనా భయపెడితే నేషనల్‌సైబర్ హెల్ప్‌లైన్ 1930కి ఫోన్‌చేయాలని సైబర్ క్రైమ్‌లో పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. డిజిటల్ అరెస్టు అనేది చట్టంలో లేదని ఇదొక మోసమని నేరస్తులుచేసే పని అని ప్రధాని వివరించారు. ఇలాంటిమోసాలను అరిక ట్టేందుకు దర్యాప్తుసంస్థలు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాయన్నారు. వేలాది విడియో కాలింగ్ ఐడిలను, లక్షల్లో సిమ్‌కార్డులు, మొబైల్ ఫక్షన్లు బ్యాంక్ ఖాతాలను బ్లాక్‌చేసినట్లు చెప్పారు. దర్యాప్తుసంస్థలు వాటిపని అవిచేసినప్పటికీ ప్రతి ఒక్కరూ అప్రమత్తంగాఉండి డిజిటల్ అరెస్టు పేరుతో జరుగుతున్న మోసాలపై అవగాహన పెంచు కోవాలని సూచించారు. ఆత్మనిర్భర్‌తో భారత్ ప్రతి రంగంలోను అద్భుతాలు సృష్టిస్తాం దని మోడీతెలిపారు. స్వయంసమృద్ధి అనేది కేవలం విధానంమాత్రమేకాదని అది మన అభిరుచి అని కొన్నేళ్లక్రితం భారత్‌లో ఏదైనా క్లిష్టమైన సాంకేతికతక అభివృద్ధిచెందు తుందని చెపితే ఎవరూ నమ్మలేని, అపహాస్యం చేసారని, ఇపుడు ప్రతిరంగంలోను అద్భుతాలు వస్తున్నాయన్నారు

# లోకేశ్ ఛైర్మన్‌గా మంత్రుల కమిటీ

>> ఉద్యోగాల కల్పనకు గల అవకాశాలు, ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై మంత్రుల బృందం అధ్యయనం చేసి, ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ప్రత్యేకించి ప్రభుత్వ శాఖల్లో పెట్టుబడులు ఆకర్షించేలా విధానాల రూపకల్పన తద్వారా ఉద్యోగాల కల్పనకు గల అవకాశాలపై సూచనలు చేయనుంది. నైపుణ్యాభివృద్ధి కి శిక్షణ తదితర అంశాలపైనా అధ్యయనం చేయనుంది.

## వారం - వర్జ్యం

తేది : 28-10-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
ఏకాదశి ఉ.7.51
పుబ్బ మ.3.23
వర్జ్యం : రా.11.32-1.21
దు.మ.12.23-1.09
(2) మ.2.42-3.28
శుభసమయం: ఉ.6.00-7.00,
(2) మ.3-50-4.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. పారిశ్రామిక, సాంకేతిక రంగాల వారికి అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుంది.

**వృషభం:** అకారణంగా వివాదాలు ఏర్పడ వచ్చు. జాగ్రత్తగా వుండండి. షేర్లు, క్రయ విక్రయాలలో స్వల్పంగా లాభాలు పొందుతారు.

**మిథునం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** నూతన ప్రయత్నాలు అను కూలించి ముందుకు సాగుతారు. బంధువు లను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**సింహం:** దూరప్రాంతాల నుండిశుభ వార్తలు అందుకొంటారు. ఇంతకాలం పడ్డ శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది.

**కన్య :** సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** విలువైన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. అరుదైన ఆహ్వానాలు అందుకొంటారు.

**వృశ్చికం:** ఇంటా బయటా అనుకూలంగా వుండును. అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**ధనుస్సు:** ఆర్థికలావాదేవీలు సంతృప్తి కరంగా సాగుతాయి. రుణబాధల నుండి విముక్తి పొందుతారు.

**మకరం:** కొత్తమిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల కలయిక.

**కుంభం:** సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. సేవా కార్యక్రమాలపై ఆసక్తి పెరుగుతుంది.

**మీనం :** ఇంటా బయటా అనుకూల స్థితి ఏర్పడుతుంది. ఒర్పు, నేర్పులతో దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND
Results of 27/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 157865
2nd Prize Rs.7000/- 17171
3rd Prize Rs.3500/-
19497 20778 31202 33244 34434
36898 56214 57076 80667 96654
4th Prize Rs.200/-
0305 1003 1349 1496 1981
4117 4322 7464 7759 8453
5th Prize Rs.100/-
1205 1926 2623 2791 3766
4813 4894 5650 5671 5792
6th Prize Rs.50/-
0087 1868 3194 5663 7082 8757
0105 1880 3230 5801 7112 8793
0178 1961 3283 5831 7172 8867
0249 1977 3589 5932 7347 8925
0410 1991 3628 6126 7379 9062
0434 2149 3649 6242 7387 9089
0467 2214 3760 6282 7420 9098
0664 2226 3956 6290 7424 9164
0899 2240 4054 6296 7630 9172
1030 2710 4162 6299 7939 9323
1076 2725 4248 6354 7953 9608
1085 2777 4311 6727 7964 9665
1176 2793 4315 6739 8080 9719
1177 2839 5142 6802 8305 9734
1357 3017 5551 6851 8402 9758
1740 3047 5574 6902 8452
1854 3105 5614 6916 8612

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 206322
2nd Prize Rs.7000/- 02809
3rd Prize Rs.3500/-
09418 12506 32653 36952 39421
40495 43720 55678 72230 73897
4th Prize Rs.200/-
0963 2019 2353 2665 3174
3708 3870 4730 5457 6405
5th Prize Rs.100/-
0011 0057 3053 4194 5043
5156 5416 8953 9231 9655
6th Prize Rs.50/-
0061 1740 3016 4676 6763 9019
0112 1783 3060 4740 6884 9026
0121 1831 3197 4803 6954 9051
0212 1906 3203 4921 6975 9213
0235 1936 3284 5336 7041 9262
0302 2113 3437 5337 7129 9281
0351 2169 3610 5384 7298 9337
0392 2180 3716 5742 7635 9351
0554 2200 3744 5793 7653 9356
0792 2223 3750 5832 7813 9472
0904 2293 3815 5879 8117 9474
1008 2567 3828 6232 8272 9536
1057 2570 3901 6307 8320 9545
1060 2660 4259 6417 8356 9729
1120 2733 4270 6468 8520 9902
1124 2801 4440 6533 9000
1547 2965 4446 6655 9014

KUIL SERIES Dr No:17
1st Prize Rs.100000/- 040366
2nd Prize Rs.7000/- 14941
3rd Prize Rs.3500/-
01672 07347 13617 15358 55441
56848 59656 65978 66892 78357
4th Prize Rs.200/-
0907 1053 1531 1710 4834
6371 6448 7594 7987 9866
5th Prize Rs.100/-
0971 1911 2093 2874 4636
5227 6326 7542 9395 9682
6th Prize Rs.50/-
0077 1977 3016 5101 6367 8571
0123 2001 3064 5113 6566 8592
0210 2172 3549 5140 6612 8803
0218 2390 3614 5202 6623 8813
0378 2503 3671 5262 6858 8848
0439 2522 3822 5480 6976 8883
0456 2532 3846 5662 7345 8994
0651 2670 4000 5678 7564 9012
0876 2715 4040 5684 7577 9125
0881 2716 4297 5699 7629 9462
0966 2719 4354 5910 7940 9590
0967 2772 4514 5961 8032 9719
1082 2793 4715 6009 8148 9734
1225 2804 4801 6012 8162 9832
1322 2831 4884 6038 8244 9949
1607 2871 4936 6107 8289
1825 2983 4958 6167 8399

ROSA SERIES Dr No:17
1st Prize Rs.100000/- 359174
2nd Prize Rs.7000/- 58287
3rd Prize Rs.3500/-
34887 41759 56402 58756 61836
70493 79276 88480 88777 91639
4th Prize Rs.200/-
1349 3463 4360 5126 7100
7859 7918 8131 8731 9874
5th Prize Rs.100/-
0254 0710 1122 1318 1472
1887 2330 6045 6341 9452
6th Prize Rs.50/-
0143 1842 3084 4752 5976 8290
0403 1908 3425 4854 6007 8413
0433 1953 3436 4913 6008 8554
0555 1967 3638 4980 6292 8681
0642 2077 3703 5108 6560 8899
0692 2092 3751 5144 6790 9076
1006 2138 3815 5281 6870 9129
1089 2198 4002 5292 7251 9203
1145 2264 4054 5307 7298 9352
1206 2413 4180 5429 7486 9491
1455 2439 4201 5458 7577 9685
1465 2455 4218 5471 7841 9804
1479 2555 4375 5744 7861 9824
1623 2746 4458 5785 7973 9876
1767 2880 4578 5807 8032 9880
1816 2944 4628 5826 8067
1821 2996 4642 5929 8141

DEAR SERIES Dr No:17
1st Prize Rs.100000/- 276748
2nd Prize Rs.7000/- 83442
3rd Prize Rs.3500/-
08727 21047 28337 31423 42924
45178 62843 76624 87452 94405
4th Prize Rs.200/-
1493 1917 3045 3273 4198
5827 7453 9173 9229 9683
5th Prize Rs.100/-
1014 1212 1559 1564 2131
3864 4327 4717 4996 5633
6th Prize Rs.50/-
0111 1522 3347 4775 6335 8206
0214 1576 3564 4801 6393 8296
0271 1733 3581 4991 6410 8549
0339 1914 3779 5040 6419 8575
0354 1953 3830 5154 6931 9016
0471 2067 4032 5174 7171 9253
0524 2076 4047 5294 7313 9273
0576 2098 4071 5445 7403 9348
0707 2342 4105 5489 7595 9364
0840 2473 4146 5523 7620 9388
0952 2559 4331 5555 7656 9642
1178 2620 4356 5736 7687 9688
1181 2742 4448 5782 7811 9935
1363 2795 4549 5795 7827 9948
1393 2834 4596 5956 7852 9957
1490 3109 4616 6013 7906
1507 3260 4621 6204 7959

THANGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 516119
2nd Prize Rs.7000/- 17772
3rd Prize Rs.3500/-
07556 10118 10850 11497 15207
24144 24225 33276 41080 43395
4th Prize Rs.200/-
0776 1866 2801 4150 4430
6061 6480 6514 6741 7756
5th Prize Rs.100/-
0312 0837 3608 3636 4127
4608 5579 5963 9868 9961
6th Prize Rs.50/-
0106 2089 3370 5382 6717 7734
0207 2094 3418 5407 6720 7841
0260 2150 3421 5489 6737 7850
0298 2283 3628 5597 6750 7904
0372 2442 3843 5713 6804 7950
0436 2460 3854 5765 6850 7971
0458 2697 4146 5845 6978 8053
0581 2720 4307 6301 6987 8187
0606 2771 4393 6376 7068 8251
0911 2806 4592 6386 7117 8704
0978 2816 4714 6422 7163 8954
1202 3019 4792 6465 7220 8963
1249 3152 4844 6482 7518 9556
1285 3215 4941 6538 7519 9662
1312 3220 5011 6539 7540 9893
1776 3287 5313 6574 7627
2038 3331 5356 6601 7708

## THE GOVERNMENT OF BODOLAND
Results of 27/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 836956
2nd Prize Rs.7000/- 74429
3rd Prize Rs.3500/-
12609 37125 54296 57764 64984
69865 74733 82995 85052 91620
4th Prize Rs.200/-
0607 0609 1597 3615 3983
4166 6113 6304 7552 9804
5th Prize Rs.100/-
0616 1835 2471 2520 3943
5244 6011 6796 7215 9139
6th Prize Rs.50/-
0077 1586 3498 4979 5982 7608
0266 1683 3604 4994 6149 7657
0379 1789 3753 5125 6244 7699
0399 1853 3854 5211 6281 7816
0438 2006 3868 5232 6314 7953
0516 2104 4157 5260 6320 7967
0518 2198 4163 5363 6370 8063
0532 2270 4264 5390 6379 8134
0600 2346 4411 5391 6476 8374
0866 2421 4525 5420 6651 8469
1040 2426 4573 5464 6747 8677
1117 2458 4750 5487 6799 8860
1119 2513 4823 5612 6959 9205
1169 2555 4833 5647 7027 9332
1172 2767 4841 5744 7466 9403
1320 2974 4855 5759 7485
1556 3262 4964 5764 7506

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 777719
2nd Prize Rs.7000/- 39076
3rd Prize Rs.3500/-
22444 34759 40968 42617 44911
49420 57171 71258 73554 90827
4th Prize Rs.200/-
0541 1140 1505 3308 5443
6112 8206 8350 9694 9868
5th Prize Rs.100/-
0233 0628 1616 3036 3060
4704 4777 5255 5818 6939
6th Prize Rs.50/-
0008 1886 3670 5362 7118 8260
0052 2102 3802 5411 7180 8332
0259 2104 4113 5479 7244 8349
0437 2173 4248 5499 7310 8586
0637 2210 4372 5513 7391 8786
0807 2307 4378 5615 7481 9241
0818 2321 4760 6331 7619 9395
0841 2388 4799 6389 7636 9468
0916 2446 4957 6421 7644 9540
0940 2634 5085 6451 7669 9604
1077 2635 5145 6469 7822 9671
1164 2738 5159 6734 7884 9722
1245 2782 5161 6778 7964 9732
1411 2853 5215 6828 7983 9777
1479 2934 5236 6962 8155 9959
1484 3439 5304 7034 8162
1637 3456 5341 7078 8170

KUMARAN SERIES Dr No:17
1st Prize Rs.100000/- 754863
2nd Prize Rs.7000/- 78702
3rd Prize Rs.3500/-
16821 18664 25367 49293 78575
85423 87365 93515 93794 99365
4th Prize Rs.200/-
0716 1093 1316 5484 5935
6629 8487 8581 8707 9339
5th Prize Rs.100/-
0859 0911 2338 3459 6620
8027 8099 8449 8670 8965
6th Prize Rs.50/-
0136 1184 3359 5997 7014 8739
0155 1307 3534 6069 7029 8961
0161 1455 3721 6118 7087 8999
0288 1623 3797 6252 7349 9302
0368 1788 3958 6284 7417 9306
0433 1795 4060 6430 7562 9371
0437 2421 4237 6443 7654 9457
0688 2432 4632 6518 7955 9611
0742 2506 4901 6551 8086 9629
0752 2772 4949 6631 8340 9770
0773 2882 4992 6640 8373 9823
0907 3061 5046 6679 8447 9834
0929 3090 5323 6689 8462 9912
1033 3155 5417 6724 8498 9917
1055 3254 5626 6937 8560 9985
1071 3269 5856 6961 8637
1092 3313 5912 7012 8663

VISHNU SERIES Dr No:17
1st Prize Rs.100000/- 875645
2nd Prize Rs.7000/- 68216
3rd Prize Rs.3500/-
04749 05417 15635 16812 45537
50458 57869 65610 69728 76517
4th Prize Rs.200/-
1309 2473 2488 2614 2775
5748 5971 8410 9471 9818
5th Prize Rs.100/-
0793 0848 1201 2210 2928
3665 4902 6566 9193 9621
6th Prize Rs.50/-
0074 1471 2734 3805 5930 7839
0079 1475 2792 3855 5931 7873
0085 1511 2994 3943 5959 7975
0101 1648 3003 4038 6034 8079
0226 1684 3010 4096 6068 8094
0285 1687 3037 4163 6161 8201
0335 1696 3090 4258 6182 8293
0582 1769 3281 4354 6228 8360
0740 1866 3332 4592 6383 8462
0749 1930 3342 4635 6761 8480
0782 2056 3360 4805 6876 8973
0866 2144 3532 5046 6966 9279
0960 2167 3612 5283 7114 9357
1028 2299 3615 5395 7122 9642
1090 2402 3672 5662 7128 9773
1147 2447 3728 5880 7680
1434 2716 3775 5886 7714

SWARNALAXMI SERIES Dr No:17
1st Prize Rs.100000/- 735971
2nd Prize Rs.7000/- 57275
3rd Prize Rs.3500/-
13700 24309 24756 35187 46607
68140 79309 81234 81923 92475
4th Prize Rs.200/-
1409 1548 2020 3181 3533
3916 4064 4530 4877 6258
5th Prize Rs.100/-
0037 0118 0318 2108 2781
4221 6103 6307 6783 8578
6th Prize Rs.50/-
0042 2390 3690 5369 6979 9048
0138 2607 3695 5523 7024 9103
0205 2614 3751 5642 7102 9173
0253 2680 4008 5808 7111 9195
0287 2798 4017 5912 7247 9239
0349 2804 4102 6003 7316 9273
0376 2885 4174 6058 7604 9324
0412 2897 4277 6066 7770 9468
0413 3017 4449 6094 7818 9606
0600 3131 4503 6220 7874 9658
0637 3231 4589 6569 8021 9732
0703 3271 4606 6698 8347 9803
0923 3282 4681 6703 8391 9810
0952 3373 4911 6705 8497 9824
1377 3378 5039 6936 8513 9911
1435 3519 5063 6941 8520
2148 3568 5209 6971 8755

LION SERIES Dr No:17
1st Prize Rs.100000/- 434428
2nd Prize Rs.7000/- 91221
3rd Prize Rs.3500/-
12697 23818 34794 45355 45778
56315 67741 78919 89639 91503
4th Prize Rs.200/-
0830 3497 4855 5119 5614
5679 5759 6281 8175 8191
5th Prize Rs.100/-
0257 3916 4857 4962 5376
5543 6920 8700 8949 9308
6th Prize Rs.50/-
0118 2008 3506 5285 6832 8774
0167 2081 3619 5332 6837 8869
0419 2117 3757 5371 6863 8991
0439 2167 3766 5440 6905 9007
0507 2259 4278 5473 6960 9018
0509 2334 4356 5501 7049 9106
0691 2397 4363 5553 7164 9203
0812 2624 4413 5557 7365 9235
1068 2630 4518 5558 7463 9485
1090 2815 4535 5590 7492 9502
1095 2898 4656 6082 7973 9605
1105 2943 4725 6091 7994 9758
1513 2971 4924 6167 8185 9885
1538 2983 4932 6342 8339 9930
1642 3135 5037 6458 8391 9939
1857 3219 5107 6504 8479
1961 3444 5192 6549 8638

# టిటిడి బోర్డు మరింత జాప్యం



## నవంబర్ రెండవ వారంలోనే ఏర్పాటుకు కసరత్తు

## చైర్మన్, సభ్యుల ఎంపిక విషయంలో ఒత్తిళ్లే జాప్యానికి కారణం..

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రఖ్యాతి గాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పాలన వ్యవహారాలు పర్యవేక్షణకు నియామకం కావాల్సిన ధర్మకర్తల మండలి జాప్యమవుతోంది. గత ఐదునెలలుగా టిటిడి బోర్డు ఏర్పాటుకు ఎన్నో అడ్డంకులు, తీవ్ర ఒత్తిళ్ళే కారణమని తెలుస్తోంది. ఎంతో ప్రాధాన్యత ఉన్న బోర్డులో చైర్మన్ పదవికోసం ఆశావహులు చాంతాండంత జాబితాతో ఉండటంతో ఎవరికి చైర్మన్ పదవి కట్టబెడితే అటు భక్తులకు ఇటు ధార్మికసేవ చేస్తారని ముఖ్యమంత్రి ఆలోచన. ఇప్పటికే పలువురు ఆశావహులు పేర్లు వినిపించినా అవన్నీ ఉత్తుత్తేనని తేలిపోయింది. దసరా పండుగకు టిటిడి నూతన బోర్డు ఏర్పాటవుతుందని, ఇద్దరు ప్రముఖుల పేర్లు వినిపించినా చివరకు చంద్రబాబు సుముఖత లేకపోవడంతో మళ్ళీ వాయిదాపడింది. అంతేగాక ఈనెలలో దేవదేవుని బ్రహ్మోత్సవాలను ఇద్దరు సీనియర్ అధికారులు టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి విజయవంతంగా, గతంకంటే భిన్నంగా పూర్తిస్థాయిలో సమన్వయంతో భక్తులు ఆనందించేలా నిర్వహించగలిగారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా టిటిడి అధికారుల పనితీరును అభినందించడం విశేషం. అయినా ఇప్పటి పరిస్థితుల్లో పూర్తిస్థాయిలో టిటిడి బోర్డు ఏర్పాటుపై మరికొద్దిరోజులు జాప్యం జరిగే సూచనలు ఉన్నాయి. టిటిడి చైర్మన్‌గా పలువురి పేర్లు మాజీమంత్రి అశోక్‌గజపతిరాజు, ,ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణమరాజు, విజయవాడ, విశాఖపట్నంకు చెందిన ప్రజాప్రతినిధులు పేర్లు, ఓ టివి ఛానెల్ ఎండి పేరు ,చివరకు ఓ విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి పేరు కూడా తెరపైకి వచ్చాయి. ఇక సభ్యులుగా పలువురు పారిశ్రామికవేత్తలు, మన రాష్ట్రానికి చెందిన అధికార ఎన్‌డిఎ పార్టీల ప్రజాప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు పేర్లు కూడా బలంగా వినిపిస్తూనే ఉన్నాయి. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేనాని పవన్‌కల్యాణ్,బిజెపి నేత పురందేశ్వరిపై ఒత్తిళ్ళు కారణంగానే బోర్డు ఏర్పాటులో జాప్యం జరుగుతోందనే సమాచారం. ఇప్పటికే గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో టిటిడిలో పెద్దతప్పిదాలు జరిగాయని, అక్రమాలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. టిటిడిలో అధికార యంత్రాంగం ద్వారా పాలన సవ్యంగానే సాగుతోందని, అనేక అంశాలు గాడినపెట్టారని వాదన కూడా లేకపోలేదు. ఈ సమయంలో రాజకీయ నేతల ప్రమేయం ఉంటే కొన్ని అభివృద్ధి పనులు సాగవనేది కూడా ఆలోచన చేస్తున్నట్లు కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరేదైనా దీపావళి పండుగ తరువాత నూతన బోర్డు ఏర్పాటయ్యే అవకాశం ఉంది.



## మంత్రి మనోహర్ అధ్యక్షతన ధరల స్థిరీకరణకు మంత్రివర్గ ఉపసంఘం

**విజయవాడ అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ధరల పర్యవేక్షణ, నియంత్రణ, మార్కెట్ జోక్యంపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఈ క్రమంలో ధరల స్ధిరీకరణకు పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన రాష్ట్రప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ మేరకు సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ శనివారం ఉత్తర్వులనిచ్చారు. వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌లు ఈ ఉపసంఘంలో సభ్యులు. వ్యవసాయ ఉత్పత్తులు, ఇతర సరకుల ధరల అకస్మాత్తు పెరుగుదలను అంచనా వేయడం, విశ్లేషించడం, ఉత్పత్తి, సరఫరా,పంపిణీ, డిమాండ్‌ల్లో వచ్చే కాలానుగుణ, స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యూహాల్ని విశ్లేషించడం, పంట విధానంలో మార్పులపై సూచనలు చేయడం, ఉత్పత్తులను వినియోగదారుడికి సరసమైన ధరలకు అందించడం శాశ్వత ధరల స్థిరీకరణ నిధి తదితర అంశాలపై ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. వారి సిఫార్సులను మంత్రిమండలి పరిశీలనకు పంపుతుంది.

# డిసెంబరులో రైల్వే కార్మిక సంఘాల ఎన్నికలు

## సీమ రైల్వే డివిజన్‌లో మొత్తం 14,453మంది ఓటర్లు

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 27,ప్రభాతవార్త:** ఈ ఏడాది డిసెంబరులో జరగనున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో మొత్తం 14,453మంది రైల్వే సిబ్బం ది(ఓటర్లు) తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఎన్నికలఅధికారులు తెలిపారు.

డిసెంబరు 4,5,6వతేదీల్లో రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు నిమిత్తం రైల్వే యాజమాన్యం రహస్య బ్యాలెట్ పద్దతిలో నిర్వహించనున్న ఈ ఎన్నికలు-03లో రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరు, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలలో పనిచేస్తున్న మొత్తం 14,453మంది రైల్వే నాన్ గెజిటెడ్ సిబ్బంది(ఓటర్లు) తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.


డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన నిర్ణీత రైల్వే స్టేషన్లలో ఓటు హక్కును వినియో గించుకోనున్న ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో అత్యధికంగా 4,136 మంది ఓటర్లు ఉండగా, గుత్తిలో 1,860, తిరుపతిలో 1,031,రేణిగుంటలో 937, డోన్‌లో 650, రాయచూర్‌లో 614, ఎర్రగుంట్లలో 472, నందలూరులో 421,కడప లో 374, పాకాలలో 373,ధర్మవరంలో 353,అనంతపురంలో 350,యాద్గీర్‌లో283,ఆదోనిలో 276,కోడూరులో 257, వెంకటగిరిలో 242,కదిరిలో 215, కొండాపురంలో 203,క్రిష్ణాలో 184, చిత్తూరులో 182,నంద్యాలలో 179,మంత్రాలయంలో 178,శ్రీకాళహస్తిలో 155, మదనపల్లెలో 147, బనగానపల్లెలో 110మంది చొప్పున డివిజన్ పరిధిలోని మొత్తం 27రైల్వే స్టేషన్/కేంద్రాల పరిధిలోపనిచేస్తున్న 14,453మంది రైల్వే సిబ్బంది(ఓటర్లు) తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# కొత్త బోధనాసుపత్రుల సూపరింటెండెంట్‌లు, ప్రిన్సిపాళ్ల బదలీ

**విజయవాడ అక్టోబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎంబీబీఎస్‌లో ప్రవేశాలు జరిపేందుకు నిర్ణయించిన నాలుగు కొత్త బోధనాసుపత్రుల్లో ప్రిన్సిపాళ్లు, సూపరింటెండెంట్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని కళాశాలలను భవిష్యత్తులో పీపీపీ విధానంలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి మేరకు ఇక్కడ ప్రవేశాలు జరగలేదు. దాంతో వీటి ప్రిన్సిపాళ్లు, సూపరింటెండెంట్లకు బదిలీలు జరిగాయి. రాష్ట్రంలోని ప్రధాన బోధనాసుపత్రుల సూపరింటెండెంట్లకు కూడా స్థానచలనం కలగబోతున్నట్లు తెలిపింది. విజయవాడ బోధనాసుపత్రి సూపరింటెండెంట్‌గా ఏవీరావు ను నియమించి, ఇక్కడి సూపరింటెండెంట్ వెంటకేష్‌ను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌లో అదనపు డీఎంఈగా బదిలీ చేయనున్నారు. కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రభాకర్‌రెడ్డి స్థానంలో అక్కడే పనిచేసునతన్న వెంటకేశ్వర్లను నియమించనున్నారు. గుంటూరు వైద్యకళాశాల ప్రిన్సిపల్‌గా సుందరా చారిని, మచిలీపట్నం వైద్యకళాశాల ప్రిన్సి పల్‌గా టీటీకేరెడ్డిని నియమించనున్నారు. పరస్పర బదిలీల కేటగిరిలో వీరిద్దరీ బదిలీలు జరుగుతున్నాయి. గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ స్థానంలో అక్కడే పనిచేస్తున్న సీనియర్ ప్రొఫెసర్ ఎస్.ఎస్.వి రమణను నియమించేలా తయారైన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదంతెలిపినట్లు తెలిసింది. విశాఖ కేజీహెచ్ శాశ్వత సూపరింటెండెంట్‌గా ఎవరిని నియమించాలన్న దానిపై సందిగ్ధత నెలకొంది.

# షర్మిలది ఆస్తి తగాదాకాదు..అధికారం కోసం తగాదా

## చంద్రబాబు కళ్లలో ఆనందం చూడటానికే జగన్‌పై పోరాటం: వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి



**హైదరాబాద్,అక్టోబరు 27,ప్రభాతవార్త:** ఏపీసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన సోదరుడు మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలపై ఎంపి విజయసాయిరెడ్డి స్పందించారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ షర్మిలది ఆస్తితగాదా కాదని అధికారం కోసం తగాదా అని అన్నారు. 95శాతం ప్రెస్‌మీట్‌లు జగన్‌ను తిట్టడానికి పెట్టినవేనని చంద్రబాబు కళ్లలో ఆనందం చూడటంకోసమే జగన్‌పై ఆమె పోరాటం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ మరణానికి కారణమైన కాంగ్రెస్, చంద్రబాబుతో షర్మిల చేతులు కలపడం బాధాకరనమన్నారు. తండ్రి మరణానికి చంద్రబాబు కారణమని గతంలో అనేకసార్లు షర్మిలా చెప్పలేదా అని ప్రశ్నించారు. జగన్ మళ్లీ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోకూడదని షర్మిలా భావిస్తున్నారని, ఎవరూ ముఖ్యమంత్రి అయినాపర్లేదు..కానీ జగన్ మళ్లీ సిఎం కావద్దని షర్మిల కంకణం కట్టుకున్నారని విజయసాయిరెడ్డి ఆరోపించారు. శత్రువులకు మేలు చేయడంకోసం సొంత అన్నకు అన్యాయం చేసేవాళ్లని ఎవర్నీ చూడలేదని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చనిపోవడానికి కారకులు ఎవరో గుండెపై చేయివేసుకుని షర్మిల చెప్పాలన్నారు. చంద్రబాబు ఎజెండాను షర్మిల అమలు చేస్తున్నారని విజయసాయిరెడ్డి విమర్శించారు. టిడిపి నేతలు శంకర్‌రావు, ఎర్రనాయుడు, అశోక్‌గజపతిరాజు, బైరెడ్డిరాజశేఖర్‌రెడ్డిని ఉపయోగించి చంద్రబాబు జగన్‌ను జైలుకు పంపారని పిసిసి అధ్యక్షురాలిగా వైఎస్ తనయగానా..జగన్ చెల్లిగానా ఎలా మాట్లాడుతున్నారో షర్మిల చెప్పాలన్నారు విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.

# క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి, పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి చర్యలు: మంత్రి రాంప్రసాద్‌రెడ్డి



ఆదివారం కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, అక్టోబరు 27, ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని ఆరోగ్యంగా జీవించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నేతాజీ స్కూలు, రాయచోటిలో 68వ రాష్ట్ర స్థాయి స్కూలు గేమ్స్ ఫెడరేషన్ అన్నమయ్య జిల్లా అండర్ 17 బాల బాలికల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో అండర్-17 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో జరిగే కబడ్డీ పోటీలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని వాటిని సమానంగా స్వీకరించాలన్నారు. రాబోయే 2 సంవత్సరాల్లో రాయచోటి పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మన రాష్ట్రంలో జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించి రాష్ట్రాన్ని క్రీడా హబ్‌గా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గతంలో కొంత మంది దొంగ సర్టిఫికెట్లు తెచ్చుకొని వ్యాయామ ఉద్యోగాలు పొందేవారని ఈ ప్రభుత్వంలో అలాంటి దొంగ సర్టిఫికెట్లు పొందేందుకు వీలు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. రాబోయే 5 సంవత్సరాలలో రాయచోటి పట్టణంలో అన్ని కార్యక్రమాలకు వేదికగా ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకు రావడం జరుగుతుందన్నారు. ఈ కబడ్డీ పోటీలకు 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సభా కార్యక్రమానికి ప్రార్థనాగీతం, జాతీయ పతాకా విష్కరణలతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమానికి హాజరైన అతిథులు క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడోత్సవాలను ప్రారంభించారు. అనంతరం కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను లాంచనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

# తిరుమల సమాచారం

## 31న దీపావళి ఆస్థానం

### విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు
### 30న సిఫార్సులేఖలు స్వీకరించరు



**తిరుమల,అక్టోబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం సప్తగిరులపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 31వతేదీ గురువారం దీపావళి ఆస్థానం జరుగుతుంది. వైఖానస ఆగమోక్తంగా ఆలయంలోపల బంగారు వాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. సాధారణంగా దీపావళి అందరికీ పవిత్రమైన పండుగ. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని 31వతేదీఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయంలోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విశ్వక్సేనులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహింపజేస్తారు. అదేరోజు సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్రదీపాలంకార సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. సాయంత్రం ఓడు(మట్టి కుండలతో తయారైన వాటిల్లో)దీపాలను వెలిగిస్తారు. ఆలయం ఆవరణలో, పరిసరాల్లో నేతిదీపాలు వెలిగించి స్వామివారిని ఆనందింపజేస్తారు.

**31న విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో వేడుకగా ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆరోజు ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. 30వతేదీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలు స్వీకరించరు. భక్తులు గమనించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

**నవంబర్ 5న నాగులచవితి,పెద్దశేషవాహనం:** దీపావళి పర్వదినం నాల్గవరోజు నాగులచవితి పర్వదినాన్ని వేడుకగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా నవంబర్ 5వతేదీ మంగళవారం సాయంత్రం తిరుమలలో పెద్దశేషవాహన సేవ నిర్వహిస్తారు. ఏడుతలల శేషునిపై మలయప్ప ఉభయదేవేరులతో కలసి ఊరేగుతారు.

## నవంబరు 9న పుష్పయాగం, 8న అంకురార్పణ



**తిరుమల,అక్టోబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతి ఏటా పుష్పయాగం నిర్వహిస్తారు. దేవదేవుడికి జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల సమయంలో తెలిసీతెలియక దోషాలు నివృత్తికి ఈ పుష్పయాగం బ్రహ్మోత్సవాలు ముగిశాక జరిపించడం పరిపాటి. ఈ ఏడాది నవంబర్ 9వతేదీ శనివారం ఆలయంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామికి పుష్పయాగం జరిపించనున్నారు. ఇందుకు 8వతేదీ శుక్రవారం రాత్రికి అంకురార్పణ చేపడతారు. 9వతేదీ మధ్యా హ్నం 1గంట నుండి సాయంత్రం 5గంటల వరకు పలు రకాల సువాసనల పుష్పాలతో ఈ యాగం నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం శ్రవణనక్షత్రంలో పుష్పయాగం చేస్తారు. కంకణధారులైన ఆలయ అర్చకులు ఆనందనిలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు ఎదురుగా ఆచార్య రుత్విక్ వరణం చేస్తారు. పాలు,పెరుగు,తేనె, నెయ్యి, కొబ్బరి జలం, పసుపు. చందనం, కుంకుమ పువ్వు, వట్టివేర్లు కలసిన సుగంధద్రవ్యాల జలాలతో అభిషేకం చేస్తారు. అనంతరం ఉత్సవ మూర్తులకు 27రకాల పుష్పాలతో అర్చిస్తారు. సంపంగి, కనకాంబరం,లిల్లీ, రకరకాల గులాబీలు, చామంతి, కదిరిపచ్చ, బిల్వ, తామర పూలు, విరజాజి, మొగలి,అగ్రకర్ణికా, వంటి పుష్పాలతో పుష్యకైంకర్యంచేస్తారు. ఆరోజు ఆర్జితసేవలు రద్దుచేశారు.

## దీపావళికి 'కా'-చిత్రం
## ప్రేక్షకులను అలరిస్తుందన్న కిరణ్ అబ్బవరం





**తిరుమల,అక్టోబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల అతిముఖ్యమైన పండుగ దీపావళి రోజు "కా"చిత్రం విడుదల కానుందని, ఆ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందని సీనినటుడు కిరణ్ అబ్బవరం తెలిపారు. ఎంతో ఆసక్తికరమైన సన్నివేశాలు ఈ చిత్రంలో ఉన్నాయన్నారు. ఆదివారం ఉదయం దర్శకుడు, నిర్మాత బివిఎస్ రవితో కలసి నటుడు అబ్బవరం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. దీపావళి పర్వదినం ప్రతి ఒక్కఇంట్లో ఆనందం నింపాలని, కా చిత్రం విజయవంతం కావాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. దర్శనానంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## వెంకన్న సేవలో గోవాపీఠాధిపతి వాడేర్‌స్వామి



**తిరుమల,అక్టోబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం గోవాపీఠాధిపతి విద్యా దేశ్‌తీర్థ శ్రీపాదవాడేర్ స్వామిశిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి ఆలయ అధికా రులు, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్వామివారితో ఉన్నారు.

# రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిదుతాం

## క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి వుంది

## ఎంపీ దగ్గుమళ్ల, శాప్ చైర్మన్ రవినాయుడు



రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ప్రథమస్థానం సాధించిన బాలుర,బాలికల జట్లుకు బహుమతులను ప్రధానం చేస్తున్న ఎంపీ, దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు శాప్ చైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే మురళీమోహన్‌లు

**కాణిపాకం, అక్టోబరు 27 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి, క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, శాప్ చైర్మన్ రవినాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్‌లు అన్నారు. కాణిపాకం జడ్పీ ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా జరుగుతున్న 43వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల ఖోఖో పోటీలు 2024-2025 ఆదివారం ఘనంగా ముగిశాయి. జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు నల్లబోతుల ప్రవీణ్ ఆధ్వర్యంలో రాత్రి జరిగిన ముగింపు కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, శాప్ చైర్మన్ రవినాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు మాట్లాడుతూ గ్రామీణ క్రీడల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు కట్టుబడి వున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. జాతీయస్థాయిలో క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు రైల్వేలో రాయితీ పాసులు ఇప్పించేందుకు కృషి చేసా_మన్నారు. అలాగే శాఫ్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో 4,039 పాఠశాలలకు క్రీడామైదానాలు లేవని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పేరుగతో 119 కోట్లు రూపాయల ప్రజా ధనాన్ని వృధా చేసిందన్నారు. అలాగే ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగానికి అన్ని విధాలా తోడ్పాడునందిస్తున్నట్లు తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించే అవకాశముందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్రఖోఖో సంఘం కార్యదర్శి సీతారామరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్,కార్యదర్శి శరత్, డీఎస్‌డీఓ బాలాజి, కో కన్వీనర్ ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షుడు గిరిధర్‌బాబు, ఐరాల జడ్పీటీసీ సుచిత్ర, ఆలయ మాజీ చైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధు సూధన్ రావు, టీడీపీ జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు హరిబాబునాయుడు, మాజీ జడ్పీటీసీ లతతో పాటు పలువురు పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా బాలుర జట్టు ప్రథమస్థానం**

కాణిపాకం జడ్పీ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు జరిగిన జూనియర్ బాలబాలికల ఖోఖో పోటీలో ప్రకాశం జిల్లాకు చెందిన బాలుర జట్టు ప్రథమస్థానం సాధించింది. అలాగే అలాగే కృష్ణాజిల్లా బాలుర జట్లు ద్వితీయ స్థానం సాధించింది. అలాగే బాలికల జట్లులో తూర్పు గోదావరి జిల్లా ప్రథమస్తానం, శ్రీకాకుళం జిల్లా జట్లు ద్వితీయస్థాన సాధించింది. వీరికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, శాప్ చైర్మన్ రవినాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్‌ల చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.

# ఇకపై అయ్యప్పభక్తులు విమానాల్లోను ఇరుముడి తీసుకెళ్లవచ్చు

## విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు



**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** అయ్యప్ప దీక్షాసమయంలో స్వామి వారి దర్శనంకోసం విమానంలో ప్రయాణించే భక్తులు ఇకపై ఇరుముడిని చెకిన్ బ్యాగేజిలో కాకుండా తమ వెంట తీసుకెళ్లవచ్చని కేంద్ర పౌరవిమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఇప్పటివరకూ భద్రతా కారణాల రీత్యా ఇరుముడిని వెంట తీసుకెళ్లేందుకు అనుమతించలేదు. అయితే భక్తుల ఇబ్బందులను పరిగణనలోనికి తీసుకుని వచ్చే ఏడాది జనవరి 20వ తేదీ వరకూ ఈ నిబంధననుంచి మినహాయింపునిస్తున్నట్లు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టుచేసారు. ఆ తర్వాత మీడియా సమావేశంలో కూడా ఇదే అంశాన్ని స్పష్టం చేసారు.

వార్త

మనం ఎంత నిజాయితీపరులమై ఉంటే ప్రభుత్వ పరిపాలన అంత చక్కగా సాగుతుంది.

-జఫర్సన్

# హిందూమైనార్టీలకు కొరవడిన భద్రత

పొరుగుదేశాల్లో భారతీయులపై దాడులు చేయడం, మైనార్టీ వర్గాలకింద అణిచివేత చర్యలకు పాల్పడటం అనేది ఇటీవలి కాలంలో పెరిగిపోయింది. నిన్న మొన్నటివరకూ పాకిస్థాన్‌లో ఇదే పరిస్థితి ఉంది. ఇప్పటికీ కొనసాగుతోంది. ఇప్పుడు కొత్తగా బంగ్లాదేశ్‌లో కూడా ఇదేపరిస్థితి అలుముకుంది. అక్కడిహిందూ మైనార్టీలపై దాడులు పెరిగాయి. వారి వ్యాపారసంస్థలను ధ్వంసం చేయడం,కుటుంబీకులపై దాడులకు పాల్పడటం అనేది పరిపాటిగా మారింది. వాస్తవానికి బంగ్లాదేశ్ ప్రధానిగా షేక్ హసీనా రాజీనామా చేసిన తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం ఈ దాడులకు పురిగొలుపుతుందన్నది కాదనలేని వాస్తవం. ఏ కోణం నుంచి చూసినా మైనార్టీలపైనే దాడులు పెరుగుతున్నాయి. ఛట్టోగ్రామ్‌లో జరిగిన భారీ ర్యాలీ ఇప్పుడు హిందువుల్లో ఐక్యతను చాటిచెపుతోంది. బంగ్లాదేశ్ సనాతన్ జాగ్రన్ మంచ్ పేరిట జరిగిన ఈ ర్యాలీ హిందువులపట్ల తాత్కాలిక ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తేటతెల్లంచేస్తోంది. పొరుగుదేశంతో మైత్రీ అవసరమని చెపుతున్న యూనస్ సర్కారు భారత్‌వల్లనే తమకు విముక్తి లభించిందన్నది విస్మరిస్తోంది. ఆనాడు పాకిస్థాన్ చెర నుంచి విముక్తి పొందిన బంగ్లాదేశ్ ఎప్పటికీకూడా భారత్‌కు కృతజ్ఞతా పూర్వకంగానే ఉండాలి. అందుకు బదులుగా ఇప్పుడు భారత్‌పై నిప్పులు చెరుగుతున్నట్లు ప్రస్తుత ఉద్రిక్తతలు స్పష్టంచేస్తున్నాయి. 17కోట్ల బంగ్లాదేశ్ జనాభాలో ఎనిమిదిశాతం వరకూ హిందూ మైనార్టీ వర్గాలున్నాయి.అంటే 13 మిలియన్ల జనాభా బంగ్లా రాజకీయాలను కచ్చితంగా ప్రభావితం చేస్తుంది. ముస్లిం ప్రాబల్యం ఉన్న దేశంగా బంగ్లాదేశ్‌లో కొత్తతరం పాలకులు హిందూ మైనార్టీలపై కక్షలు పెంచుకుంటున్నట్లు జరుగుతున్న పరిణామాలు స్పష్టంచేస్తున్నాయి. మరీ ముఖ్యంగా బంగ్లామాజీ ప్రధాని షేక్ హసీనాకు భారత్‌లో ఆశ్రయం ఇచ్చారన్న అక్కసుతోనే ఆదేశంలోని హిందూ మైనార్టీవర్గాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు ఉపక్రమిస్తున్నట్లు ప్రస్తుతపరిస్థితులు కనిపిస్తున్నాయి. భవిష్యత్తులో పరిస్థితులు మరింత దిగజారే ప్రమాదం ఉన్నందువల్ల తనే ఎనిమిది డిమాండ్లతో కూడిన అల్టిమేటమ్ యూనస్ సర్కారుకు ఇచ్చారు. దశాబ్దాల తరబడి బంగ్లాదేశ్‌లో స్థిరనివాసం ఏర్పరుచుకున్న ఈ హిందూ మైనార్టీలపై దాడులు ఎప్పుడూ ఇంతగా జరగలేదు. హసీనా ప్రభుత్వానికి ముందునుంచి మిలిటరీ ఆధ్వర్యంలో కూడా హిందువులను టార్గెట్ చేసిన దాఖలాలు లేవు. హసీనా ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన తర్వాత నుంచే ఈ మతపరమైన హింస పెరుగుతున్నట్లు ద్యోతకం అవుతోంది. అందువల్లనే ఆ దేశంలోని హిందూ సమాజం ఇప్పుడు ఏకతాటిపైకి వచ్చింది. తమకు రక్షణ కల్పించేందుకు వీలుగా ఒక ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి మైనార్టీలపై దాడుల కేసులు సత్వర విచారణచేయాలని కోరుతున్నారు. బాధిత కుటుంబాలకు సరైన రీతిలో పునరావాసం కల్పించాలని, మైనార్టీ పరిరక్షణ చట్టాన్ని ఎలాంటి జాప్యంలేకుండా అమలుచేయాలని ముక్తకంఠంతో కోరుతున్నారు. అంతేకాకుండా దేశ మంత్రివర్గంలోనే మైనార్టీ వ్యవహారాల పేరిట ఒక మంత్రిత్వశాఖ ఉండాలి. ప్రతి విద్యాసంస్థలోను మైనార్టీలకు ప్రార్థనామందిరాలు ఉండాలని లేదా వేదికలయినా ఉండాలన్నది వీరి వాదన. హాస్టళ్లలో కూడా ప్రార్థనా గదులు ఉండాలని సంస్కృతం, పాలి విద్యాబోర్డును ఆధునీకరించడంతోపాటు దుర్గాపూజలకోసం ఐదురోజుల సెలవులు ప్రకటించాలని వారు డిమాండ్లుగా యూనస్ సర్కారుకు పంపించారు. మతపరమైన దాడులపరంగా చూస్తుంటే దుర్గా పూజామండపంపై జరిగిన దాడులనుంచే ఈ మైనార్టీలపట్ల హింసాత్మకవైఖరి ప్రబలిందనే చెప్పాలి. హసీనాపై తిరుగుబాటు ఉద్యమ సందర్భంగా కూడా హిందూ ధార్మిక సంస్థలపై దాడులు జరిగాయి. హిందు వ్యాపారవేత్తల ఇళ్లు, వాణిజ్యసముదాయాలపైనా దాడులుచేసారు. అయినా కూడా తాత్కాలిక ప్రభుత్వం వీటిగురించి ఇప్పటికీ ఎక్కడా ప్రస్తావించడం లేదు. పైగా పొరుగుదేశంతో చెట్టాపట్టాలేసుకుని మరీ తిరుగుతున్నట్లు కనిపిస్తోంది. తిరుగుబాటుకు కుట్రరచించింది కూడా సాదిలోనేనని, పాక్‌కు చెందిన ఐఎస్ఐ అధికారుల ముఠా ఒకటి బంగ్లాలో హసీనా వ్యతిరేకులతో సమాలోచనలు చేయడంపై పథకరచన అమలుచేయడం వంటివి అందరికీ తెలిసిందే. ఇక ఇప్పుడు పరిస్థితులు చేయిదాటిపోయాయి. తాత్కాలిక ప్రభుత్వంలో హిందువులకు రక్షణ లేకుండాపోయిందనే చెప్పాలి. నోబెల్ పురస్కారగ్రహీత మహ్మద్‌యూనస్ ఇచ్చిన హామీలు కూడా ఎక్కడా అమలుకు రాలేదు. మైనార్టీలపై నేరాలుఘోరాలు పెరుగుతూనే ఉన్నాయి. విధ్వంసం, లూటీ చేయడం, భౌతిక దాడులకు గురిచేయడం వంటివి రానురాను పెరిగిపోతున్నాయి.దుర్గాపూజా మండపాలపై దాడులు,హిందూ దేవాలయాల్లో దొంగతనాలు పెరుగుతుండటం చూస్తుంటే పాకిస్థాన్ తరహాలోనే బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీలకు రక్షణ కరువయిందని తెలుస్తోంది. భారత ప్రధానమంత్రి 2021లో జెషోరేశ్వరి కాళి మాతకు బహుమతిగా ఇచ్చిన కిరీటాన్ని దొంగిలించుకుపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు దుర్గాపూజను బంగ్లాదేశ్‌లో హిందువులు గట్టి బందోబస్తుమధ్య నిర్వహించుకోవాల్సిన పరిస్థితులు అలుముకున్నాయని చెప్పకతప్పదు. యూనస్ సర్కారు తక్షణమే స్పందించి హిందువులపై దాడులు అరికట్టకపోతే భవిష్యత్తులో సరిహద్దు తగాదాలు మరింత ముమ్మరం అవుతాయి. రానురాను దాడులు ప్రతిదాడులు మరింత జరిగే ప్రమాదం లేకపోలేదని ప్రస్తుతపరిస్థితులు చెపుతున్నాయి. బంగ్లాపాలకులు తక్షణమే మేల్కొని హిందుమైనార్టీలకు భద్రత కల్పించకపోతే భవిష్యత్తులో భారీమూల్యం చెల్లించుకునేపరిస్థితులు తాత్కాలిక సర్కారుకు ఎదురవుతాయి.

# బ్రిక్స్ సమ్మిట్ భారత్‌కు లాభదాయకమే!

*ప్రధాని మోడీ ఎప్పుడూ ఉటంకించే సిద్ధాంతం, డైలాగ్స్ -డిప్లమసీ ముఖ్యం యుద్ధంకాదు' అని అనటంతో పాటు యుద్ధ భూమిలో పరిష్కారాలు దొరకవు అన్న సహేతుకమైన నిజాన్ని చెప్పటం, భారతదేశం సమదూరం పాటిస్తూ యుద్ధాలకు దూరంగా చర్చలూ, దౌత్యపరమైన పరిష్కారాలకు దగ్గరగా ఉంటుందని సంఘర్షణలను సృష్టించే దేశాలకు చెప్పినట్లయింది. అంతేకాదు ఇజ్రాయిల్‌కు సంబంధించిన గాజా డిక్లరేషన్‌లో పాలస్తీనను గట్టిగా సపోర్టు చేయడం కూడా ఆకర్షించింది. ఏదిఏమైతేనేం బ్రిక్స్ సమావేశం జటిలమైన సమస్యలను సమదృష్టితో చర్చల ద్వారా పరిష్కారాల దిశగా ప్రయత్నించడం గొప్ప పరిణామంగా భావించక తప్పదు. ఇరాన్- యుఎఇ, ఈజిప్ట్- ఇథోపియా, ఇండియా -చైనా లాంటి దేశాల మధ్య ఉన్న సమస్యలను మరొక్కసారి బేరీజువేసుకొనే ప్రయత్నం బ్రిక్స్ సమ్మిట్‌ద్వారా కలిగిన లాభంగా భావించవచ్చు. మనదేశానికి సంబంధించి నంత వరకూ ప్రధాని మోడీ, చైనా ప్రెసిడెంట్ జిన్‌పింగ్‌ల మధ్య జరిగిన సమావేశాలద్వారా ఎన్నోయేళ్ల తరబడి ఉన్న లైన్‌ఆఫ్ కంట్రోల్ సమస్య ముఖ్యంగా డోక్‌లాం విషయంలో పరిష్కార దిశగా అడుగులుపడ్డాయని చెప్పుకోవచ్చు.*



రావులపాటి సీతారాంరావు

భారతదేశ మొక్కటే కాదు ప్రపంచంలోని అన్ని దేశాలువిదేశాంగ విధానాలను మరొక్కసారి విధానపరంగా ఆలోచించుకొని సరిదిద్దుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కెనడా దేశంతో భారతదేశ సంబంధాలు దిగజారే పరిస్థితులు ఏర్పడతాయని ఎవరూ ఊహించనేలేదు. కెనడాతో దౌత్య సంబంధాలు చెడటానికి కారణం హరదీప్ సింగ్ నిజ్జర్ అనే ఖలిస్థాన్ నాయకుడిని హత మార్చటంలో మన ఏజెంట్ల హస్తముందని కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో, ఎలాంటి ఆధారాలు లేకుండానే, రాబోయే ఎన్నికలలో తన పార్టీకి లబ్ధి చేకూర్చడానికి ఒక సాకును వెతికి పట్టుకొని మనదేశం మీద అభాండం వేయడంతో ఇరు దేశాల రాయబారులనూ, అధికారులనూ, దేశం నుంచి బహిష్కరించడం, త్రిప్పి పంపటం దాకా పరిస్థితులు దారితీయడం అనూహ్యంగా జరిగిపోయాయి. ఉక్రెయిన్ సమస్య రష్యాసమస్య! కానీ ఇరుపక్షాలూ అన్ని దేశాలకూ పులమటడానికి ప్రయత్నిస్తున్నాయి. మన ప్రధాని మోడీ సంయమనంతో వ్యవహరిస్తుండటం చేత మనదేశ అలీన విధానానికి గౌరవంతోపాటు మన ప్రధాని సమస్యను పరిష్కరించడంలో జోక్యం చేసుకోవాలని ఇరు పక్షాలు కోరుతుండటం గమనార్హం. ఇవి చాలవనట్లు ఇజ్రాయిల్ లెబనాన్ మధ్య భీకర యుద్ధాలలో ఇరాన్ కూడా తలదూర్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. హెజ్‌బొల్లా దళాలను బలోపేతం చేసి లెబనాన్, ఇరాన్‌లు ఇజ్రాయిల్‌ను దెబ్బతీయాలని చూశాయి. కానీ ఇజ్రాయిల్ మెరుపుదాడులతో హెజ్‌బొల్లాను కట్టడి చేయడమే కాకుండా చీఫ్ నస్రల్లా తర్వాత ఆస్థాయి నాయకులను అంతమొందిస్తూ 'నన్నెవరూ కట్టడి చేయలేరు' అన్నట్లు తెగింపు ధోరణితో ఇప్పటివరకూ పైచేయి సాధిస్తుండటం శత్రువులను భయభ్రాంతులకు లోనుచేస్తుంది. భారత దేశానికి పొరుగుదేశాలతోనే ఎడతెగని సమస్య అని దౌత్య నిపుణుల అంచనా! చైనా, పాకిస్థాన్‌లు మనకెప్పుడూ పక్కలో బల్లాలే! చైనా కుటిలత్వం వెనుక కనపడని దీర్ఘకాల ప్రణాళికలతో భారతదేశాన్ని అంతర్జాతీయంగాతనను మించి పోనివ్వకుండా కట్టడిచేయాలనే వ్యూహరచనలలో సైతం భారతదేశం తిప్పికొట్టడానికి సన్నద్ధం అయినప్పుడు, రెండు అడుగులు వెనక్కు వేసి చీనీ-భారత్-భాయీ భాయీ అని మోసపూరిత సిద్ధాంతాన్ని మళ్లీ తెరమీదకు తేవటం అలవాటుగా మార్చుకుంది. పాకిస్థాన్‌కూ భారతదేశానికి పాలివాళ్ల తగాదాల మాదిరి ఎప్పుడూ ఏదో ఒక గొడవ ఉంటూనే ఉంటుంది. రెండు దేశాల ప్రజలు ఒకరినొకరు ఆదరించుకుంటారు, గౌరవించుకుంటారు. కానీ పాకిస్థాన్‌లోని మిలటరీ అధికారుల చేతుల్లో అక్కడి ప్రభుత్వాలు బందీలుగా మారటంతో ఎంతటి మంచి పాలకులు అనుకున్నవారుకూడా భారతదేశంతో ఆర్మీ వల్ల తగాదాలూ, మతసంబంధ గొడవలు, అన్నిటినీ మించి బార్డర్ సమస్యలతోపాటు, నిరంతరం కాశ్మీరు సమస్యను ఎగదోసే అక్కడి నాయకుల వల్ల రావణకాష్టం మండుతూనే ఉంటుంది. ఇండియా చైనాల మధ్య సంబంధాలు మెరుగుపడే సూచనలు ప్రస్తుతం వెలుగులోకి వస్తున్నాయి. డెప్సాంగ్, డెమ్‌చోక్‌లలో 2020 సంవత్సరంలో ఇరు దేశాల మధ్య తగాదాలు తారస్థాయికి చేరుకున్నాయి. వాస్తవ అధీన రేఖ విషయంలో (లైన్ ఆఫ్ ఏక్చువల్ కంట్రోల్) తూర్పులడక్ ప్రాంతంలో ఈ గొడవలు బాగా ముదిరాయి. కానీ ఈ మధ్యనే ఒక ఒడంబడికద్వారా




ఈ సమస్యను పరిష్కరించుకోవడంతోపాటు పూర్వం యధావిధిగా అనుకున్న వాస్తవ ఆధీన రేఖనే తు.చ తప్పకుండా పాటిద్దామని ఇరుపక్షాలు అనుకోవటం దిశగా చర్యలు చేపట్టడం శుభసూచకంగా పరిగణించకతప్పదు. అయితే అంతర్జాతీయస్థాయిలో దేశాల మధ్య పరస్పర అవగాహనతోపాటు సత్సంబంధాలు ఏవిధంగా నెలకొల్పుకోవాలన్న విషయంలో బ్రిక్స్‌సమ్మిట్ ముఖ్యంగా పడమర దేశాలపరంగా కొంతమేర పరిష్కారాలవైపు అడుగులు వేస్తున్న సూచనలు కనపడుతున్నాయి. కజాన్‌లో అంటే రష్యా భూభాగంలో 2022 ఉక్రెయిన్ యుద్ధం తర్వాత జరుగుతున్న పెద్ద సమావేశంగా భావించవచ్చు. తొమ్మిది దేశాల నాయకులు ఈ సమ్మిట్‌లో పాల్గొనటంతోపాటు 30 మంది నాయకులు దక్షిణ గ్లోబల్ ప్రాంతం నుంచి ప్రత్యేకంగా రావటం కూడా రష్యా దేశం స్నేహితులు లేని ఒంటరి దేశంగా భావించనవసరం లేదన్న విషయాన్ని తేటతెల్లం చేస్తున్నది. ఉక్రెయిన్ సంఘర్షణ వల్ల ఒకవిధంగా రష్యా ఒంటరిదయిపోతున్న దేశంగాచాలామంది అనుకున్నారు. కజాన్ డిక్లరేషన్ ఆర్థిక పురోభివృద్ధితోపాటు ఈ దేశాల మధ్య ఆర్థికపరమైన దృఢసంబంధాలు ఏర్పరుచుకొనే ఒడంబడికతో సిద్ధంగా ఉన్నాయన్న సంకేతం ఇవ్వటంతో ఇరాన్, రష్యాలకు వ్యతిరేక సాంక్షన్లు సాధ్యపడవని స్పష్టం చేసినట్లయింది.ఇంటర్ బ్యాంక్ సహకారం,దృఢపర్చే మెకానిజం, ఆహార ధాన్యాలు ఇచ్చిపుచ్చుకోవటాలు, క్రాస్ బార్డర్ పేమెంట్ విధానం, ఇన్సూరెన్సు కంపెనీల సహకారం, బ్రిక్స్ కొత్తగా ఏర్పరిచే డెవలప్‌మెంట్ బ్యాంక్, బ్రిక్స్ దేశాల మధ్య ఇచ్చి పుచ్చుకొనే లాభాల జాబితాను ధృవపర్చినట్లయింది.అంతేగాదు ఇరాన్,ఈజిప్ట్, ఇథోపియా, యు.ఏ.ఇ సౌత్ అరేబియాలను బ్రిక్స్‌లో చేర్చుకోవటంతో వెస్టన్ దేశాల ఆర్థిక బలాలను కౌంటర్ బాలన్స్ ఈ బ్రిక్స్ సమ్మిట్ చేస్తున్నదా అన్న అభిప్రాయం కూడా కలగక మానదు. నిజానికి బ్రిక్స్‌లో చేరిన చాలా దేశాలతో, అమెరికాకు సత్సంబంధాలతోపాటు ఆర్థిక సంబంధాలు కూడా దృఢంగానే ఉన్నాయి. యూరప్ దేశాలతో కూడా అదే రకమైన స్నేహ సంబంధాలున్నాయి. ఈ బ్రిక్స్ సమ్మిట్ అమెరికా, యూరప్ దేశాల (ఓల్డ్‌గార్డ్ అనబడే) నాయకత్వాన్ని దెబ్బతీసేట్లు కనపడకపోయినా, ఓల్డ్ గార్డ్ దేశాలకు మనస్తాపం కచ్చితంగా ఈ బ్రిక్స్ సమ్మిట్ కలిగిస్తుంది. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రధాన మంత్రి మోడీ పాత్ర, ప్రాముఖ్యతను సంతరించుకుంటున్న విషయాన్ని విదేశాంగ నిపుణులు, దౌత్యసంబంధాలతో ఆరితేరినవారు గమనిస్తూనే ఉన్నారు. బ్రిక్స్ సమ్మిట్ అంతర్గత సమావేశంలో ప్రధాని మోడీ ఈ సమ్మిట్ దేశాలను విభజించడానికి కాదు,దేశాలన్నిటినీ కలుపుకొని పోవడానికని చెప్పడం మోడీ విశిష్టపాత్రను,ముందు ముందు అంతర్జాతీయంగా భారతదేశ ప్రాముఖ్యతను అంతర్జాతీయంగా పరిగణనలోకి తీసుకొనక తప్పటంలేదు. అంతేగాదు బ్రిక్స్‌లో ఉన్న భారతదేశం ఒక్కటే అమెరికా సారథ్యంలో ఉన్న 'క్వాడ్', 'ఇండో -పాసిఫిక్ ఎకనామిక్ ఫ్రేమ్ వర్క్'లో కూడా భాగస్వామిగా ఉండటంవిశేషం. ఆ విధంగా భారతదేశం అన్ని దేశాలమధ్య సమతుల్యతను పాటింప చేయడంలో తన ప్రత్యేకతను నిలబెట్టుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఎప్పుడూ ఉటంకించే సిద్ధాంతం, డైలాగ్స్ -డిప్లమసీ ముఖ్యం యుద్ధంకాదు' అని అనటంతో పాటు యుద్ధ భూమిలో పరిష్కారాలు దొరకవు అన్న సహేతుకమైన నిజాన్ని చెప్పటం, భారతదేశం సమదూరం పాటిస్తూ యుద్ధాలకు దూరంగా చర్చలూ, దౌత్యపరమైన పరిష్కారాలకు దగ్గరగా ఉంటుందని సంఘర్షణలను సృష్టించే దేశాలకు చెప్పినట్లయింది. అంతేకాదు ఇజ్రాయిల్‌కు సంబంధించిన గాజా డిక్లరేషన్‌లో పాలస్తీనను గట్టిగా సపోర్టు చేయడం కూడా ఆకర్షించింది. ఏదిఏమైతేనేం బ్రిక్స్ సమావేశం జటిలమైన సమస్యలను సమదృష్టితో చర్చల ద్వారా పరిష్కారాల దిశగా ప్రయత్నించడం గొప్ప పరిణామంగా భావించక తప్పదు. ఇరాన్- యుఎఇ, ఈజిప్ట్- ఇథోపియా, ఇండియా -చైనా లాంటి దేశాల మధ్య ఉన్న సమస్యలను మరొక్కసారి బేరీజువేసుకొనే ప్రయత్నం బ్రిక్స్ సమ్మిట్‌ద్వారా కలిగిన లాభంగా భావించవచ్చు. మనదేశానికి సంబంధించినంత వరకూ ప్రధాని మోడీ, చైనా ప్రెసిడెంట్ జిన్‌పింగ్‌ల మధ్య జరిగిన సమావేశాలద్వారా ఎన్నోయేళ్ల తరబడి ఉన్న లైన్ ఆఫ్ కంట్రోల్ సమస్య ముఖ్యంగా డోక్‌లాం విషయంలో పరిష్కార దిశగా అడుగులుపడ్డాయని చెప్పుకోవచ్చు. ●

# జనాభా పెరుగుదలపై పాలకుల దృష్టి

తరిగోపుల నారాయణస్వామి

భారతదేశ జనాభాకు సంబంధించి ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య తీవ్రమైన వ్యత్యాసం ఉన్నట్లు నివేదికలు తెలియచేస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలలో జనాభా పెరుగుతుంటే దక్షిణాది రాష్ట్రాలలో జనాభా తగ్గుతున్నది. ఈ జనాభా తగ్గుదలకు కారణాలను అన్వేషించే పరిస్థితులలో దక్షిణాది రాజకీయ నాయకులున్నారు. ఒకప్పుడు జనాభా నియంత్రణ గురించి మాట్లాడిన ఈ నాయకులే నేడు జనాభా పెరుగుదల ఆవశ్యకతను గుర్తించి ప్రజలకు జనాభా పెంచినట్లయితే ప్రోత్సాహకాలు కూడా ఇస్తామని ప్రకటనలు గుప్పిస్తున్నారు. జనాభా తగ్గుదలకుగల కారణాలను మొదటిగా విశ్లేషించుకోవాలి. అందులో ముఖ్యంగా ఆలస్యంగా వివాహాలు జరగడం, వివాహాలే వద్దనుకునేవారి సంఖ్య పెరగడం, జీవన వ్యయం రోజురోజుకు పెరగడం, కొంతమందిలో ఒత్తిడితో కూడినటువంటి జీవన విధానం ఉండడం, ఫలితంగా వివాహాలు జరగకపోవడం.సూక్ష్మంగా చెప్పాలంటే దక్షిణాదిన జనాభా తగ్గుదలకు ప్రధాన కారణం రాజకీయ నాయకులే వస్తువుల రేట్లు గణనీయంగా పెంచడంమూలంగా జీవన వ్యయం రోజురోజుకు అనేక రెట్లు పెరుగుతుంది. దీనిమూలంగా వివాహం చేసుకున్న దంపతులు కుటుంబపోషణభారమై ఏకసంతానానికి వస్తున్నారు. అదే సమయంలో రోజురోజుకు నిరుద్యోగ సమస్య పెరగడం




మూలంగా జీవితంలో స్థిరపడకపోవడంవలన కొంత మంది వివాహాలు చేసుకోవడంలేదు. అలాగే మరికొందరు వివాహం చేసుకున్నప్పటికీ పిల్లలను కనాలనే ఆలోచన లేకుండా సరి కొత్త జీవనవిధానాన్ని కొనసాగిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు దక్షిణాది రాష్ట్రాలలో ఎక్కువగా ఉన్నాయి.ఫలితంగా ఉత్తరాదిరాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాలలో గణనీయంగా జనాభా తగ్గుతున్నది. జనాభా తగ్గుదల వలన ప్రజలకన్న ఎక్కువగా రాజకీయ పార్టీలలో కలవరం మొదలైయింది. దీనికికారణాలు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే బడ్జెట్ జనాభాపరంగా కేటాయిస్తారు.దీని ఫలితంగా ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాదిరాష్ట్రాలకు కేటాయింపులు తగ్గిపోయి ప్రజలకు మౌలికవసతులుకల్పించడం, మెరుగైన జీవనవిధానాన్ని కల్పించడం పాలకులకు కష్టమవుతుంది. అదే సమయంలో జనాభాఆధారంగా పార్లమెంటు సభ్యుల స్థానాలు,అసెంబ్లీ స్థానాలు తగ్గిపోతాయి.అదే సమయంలో వృద్ధుల సంఖ్య పెరిగి యువత సంఖ్య తగ్గిపోతే అభివృద్ధిమీద తీవ్రప్రభావం చూపడమేగాక రాష్ట్రఅభివృద్ధికి, దేశాభి వృద్ధికి తీవ్ర ప్రతిబంధం అవుతుంది. ప్రధానంగా జీవన వ్యయం తగ్గించాలి. అన్ని స్థాయిలలోఉన్న ప్రజలు సౌకర్య వంతంగా జీవనవిధానం కొనసాగించే పరిస్థితులు కల్పించాలి. ప్రభుత్వరంగంలోనే అన్నిసదుపాయాలు మెరుగైన స్థితిలోకల్పించాలి.ప్రతిఒక్కరికి ఉపాధిఅవకాశాలు కల్పించాల్సినబాధ్యత కూడాఉన్నది.ప్రపంచ ఆర్థికవ్యవస్థలోభారత దేశం మెరుగైన స్థితిలోఉండాలి అంటే జనాభానే స్థిరంగా ఉంచుకోవాలి.2047నాటికి ప్రపంచంలోనే మూడవ అగ్రశ్రేణి ఆర్థికవ్యవస్థగా ఉండాలని పాలకులు కలలుకంటున్నారు. వారికల నిజంకావాలంటే దేశంలో యువతరం ఉండాలి. ●

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

ఒకరితో స్నేహం చేసేటప్పుడు నెమ్మదిగా ప్రారంభించాలి. స్నేహం కలిసిన తర్వాత మరెన్నడూ విడిచిపెట్టకూడదు.



సోక్రటీస్

# ప్రజావాక్కు



### కాలుష్యాన్ని తగ్గించాలి

దీపావళి అంటే దీపాల పండుగ. కానీ నేడు కేవలం బాంబుల మోతతో శబ్దకాలుష్యాన్ని పొగతో వాయుకాలుష్యం చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ అసలైన దీపావళి కాదు. అసలే దేశంలో రోజురోజుకు వాయుకాలుష్యం పెరుగుతుంది. వాహనాలద్వారా విష వ్యర్థాల వల్ల ఎంతో కాలుష్యం పెరుగుతుంది. దీనివల్ల ఊపిరితిత్తుల అనారోగ్యాలు కలుగుతాయి అనిడాక్టర్లు చెబుతున్నారు. ఈ వాయుకాలుష్యం వల్ల జంతు జలానికి పక్షులకు సైతం ఎంతో నష్టం జరుగుతోంది. పుడమికి నష్టం కలిగించే ఈ బాంబుల మోతతో కాకుండా కేవలం వెలుగులు నింపే కాంతులు వెదజల్లే దీపాలను వెలిగించి పండగ చేసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలి

తెలంగాణలో ఇటీవల హైదరాబాద్ మహానగరంతోపాటు జిల్లాలోని అనేకప్రాంతాలలో రెస్టారెంట్లు హోటళ్లలో తయారు చేస్తున్న ఆహార పదార్థాలను అందులో ఉపయోగిస్తున్న వస్తువులను ఫుడ్‌సేఫ్టీ స్థానిక సంస్థల అధికారులు పరిశీలిస్తున్నారు.నాసిరకమైన కుళ్లిపోయిన పదార్థాలను పరిశీలించి ఆయా యజమానులపై తగు చర్యలు తీసుకోవడం పాటు వాటిని మూసివేస్తూ కేసులు కూడా నమోదు చేస్తున్నట్లు దినపత్రికలు ప్రసార మాధ్యమాల ద్వారా చూస్తున్నాం. వీధుల్లో నిర్వహిస్తున్న భోజనశాలలు, టిఫిన్ సెంటర్లలో కూడా ఫుడ్ సేఫ్టీ, స్థానిక సంస్థ అధికారులు కలిసి తరచుగావారు ఉపయోగిస్తున్నఆహారపదార్థాలను పరిశీలించాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### మేధావి వర్గం చైతన్యం ఇదేనా?

గ్రాడ్యుయేట్ మండలి ఎన్నికల ఓటర్ నమోదులో విద్యావంతులు, మేధావి వర్గం ఓటు నమోదు ప్రక్రియ శాతం చాలా తక్కువగా ఉంటుంది.సాధారణ ఎన్నికలకు భిన్నంగా ఉండే ఓటునమోదు ప్రక్రియలో విద్యావంతులు ఓటు నమోదులో అలసత్వం చూపిస్తున్నారు. అటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఓటు హక్కు నమోదు చేయకుండా ఉండే ఉపాధ్యాయుల శాతం ఎక్కువగా ఉంటుంది. ఈ విషయంలో ప్రభుత్వ యాజమాన్యాల ఉపాధ్యాయుల కంటే ప్రైవేట్ పాఠశాలలో సెకండరీ స్థాయి బోధన చేసే ఉపాధ్యాయులు ఓటు నమోదు అధికంగా ఉండే అవకాశం ఉంది.

-బి.సురేష్, శ్రీకాకుళం జిల్లా

### అమరావతి రైల్వే స్టేషన్

ఎపి రాజధాని అమరావతిలో రాబోవు నాలుగేళ్లలో రైల్వేస్టేషన్ ఏర్పాటు కానుండడం రాష్ట్రప్రజలకు శుభసూచకం. గుంటూరు జిల్లా నంబూరు నుంచి అమరావతి మీదుగా ఖమ్మంజిల్లా ఎర్రుపాలెం వరకు 57 కిలోమీటర్ల రైలు మార్గం నిర్మించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకు రూ. 2,245 కోట్లు ఖర్చు చేయనున్నారు. దీంతో అమరావతి నుంచి దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, నాగపూర్, ముంబై వంటి నగరాలతో రైలు మార్గం ఏర్పడడమే కాక, కృష్ణపట్నం, కాకినాడ,మచిలీపట్నం వంటి ఓడరేవులకు కూడా రవాణా సౌకర్యం కలుగనుంది. ఎన్నో దశాబ్దాలుగా తెలుగు ప్రజలు కొత్త రైలు మార్గాల ఏర్పాటును ఆకాంక్షిస్తున్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చొరవతో కేంద్రం ఈ కొత్త రైలు మార్గాన్ని కేటాయించింది. భవిష్యత్తులో పారిశ్రామిక, వ్యవసాయ రంగం ఊపందుకోనుంది.

- చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో మన పూర్వీకులు నిర్మించిన అపురూప,చారిత్రకకట్టడాలు శిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. అనేక కోటలు, బురుజులు కాలగమనంలో కూలిపోతున్నాయి. కరీంనగర్‌లోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపురం మండల కేంద్రంలోని కోటగుళ్లు, జనగామా జిల్లా రఘునాథ్‌పల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో గల నాలుగువందల ఇరవై సంవత్సరాల చరిత్ర ఉన్న చారిత్రక కట్టడం కూలిపోవడం బాధాకరం. చారిత్రాత్మక సుందరమైన కట్టడాలను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. తక్షణమే శిథిలావస్థకు చేరుకున్న పురాతన కట్టడాలను గుర్తించి మరమ్మత్తు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పేదలకు శాపంగా మారిన హైడ్రా

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం హైడ్రాపేరుతో పేదల ఇండ్లు కూల్చడం అన్యాయం. వారు రూపాయి రూపాయి పోగు చేసుకున్న డబ్బుతో ఇల్లునిర్మించుకుంటే, మరికొందరు అప్పులు చేసి ఇల్లు నిర్మించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చడం సరైన నిర్ణయం కాదు. ఇండ్లు కూల్చి వారికి పునరావాసం కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇండ్లు కోల్పోయిన వారిని ఆదుకోవాలి.

-ఎం.అఖిలప్రియా, నల్గొండజిల్లా


**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలెప్పటికి?

జవ్వాజి దిలీప్

విద్య అనేది మనదేశంలో పురాతన కాలం నుంచి సైతం అతి ప్రాముఖ్యమైనదిగా భావించేవారు. విద్యకు విజ్ఞానాన్ని బోధించే వారికి సైతం అధిక ప్రాముఖ్యతని ఇచ్చేందుకు అవకాశం ఉండేది. అందుకే అప్పట్లోనే మనదేశంలో నలంద,తక్షశిల లాంటి విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసుకున్నాం.అయితే ఇప్పుడు విద్య అందులోనూ ఉన్నత విద్య, డిగ్రీ ఇంజినీరింగ్, మెడిసిన్, వివిధ వృత్తి విద్యా కోర్సులు రూపాంతరంచెందింది.ఈ ఉన్నతవిద్య అన్నివర్గాలకు దళిత గిరిజనులకు, బీద, బడుగు బలహీన వర్గాలకు, శ్రామిక కార్మిక, కర్షకవర్గాలకు సైతం అందుబాటులో ఉండే విధంగా గత ప్రభుత్వాలు ఆలోచించి మహత్తరమైన వ్యూహంతో ఒక గొప్ప పథకానికి శ్రీకారం చుట్టారు. ఆ పథకానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంగా నామకరణం చేశారు. యుద్ధ ప్రాతిపదికన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి విధి విధానాలను రూపొందించారు. ప్రభుత్వ ఉద్యోగం లేని రెండు లక్షల వార్షికాదాయంలోపు గల కుటుంబాలకు సంబంధించిన అర్హులైన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని వర్తింప చేసి, ఇంజినీరింగ్ కోర్సు చదవాలని భావిస్తే ఇంజినీరింగ్ కోర్సుకి అయ్యే మొత్తం ఫీజును, అంతేకాకుండా వివిధ రకాల కోర్సులను చదివితే ఆయా కోర్సుల ఫీజులను మొత్తం ప్రభుత్వమే చెల్లించాలని నిర్ణయించి ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ అనే పథకాన్నిప్రారంభించారు.ఆ ప్రభుత్వ హయాంలో కొన్ని సంవత్సరాల పాటు అంతరాయం లేకుండా జరిగినప్పటికీ,ప్రభుత్వాలు, అధికారులు మారుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి బదులుగా మిగతా సంతుష్టీకరణ పథకాలు ఇకా వేరే పథకాలపై శ్రద్ధవహించి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడుస్తూ ఆ పథకాన్ని నీరుగార్చారు. అయితేప్రభుత్వం రేపటితరం కోసం రానున్న రోజుల్లో రాష్ట్రం తద్వారా దేశ అభివృద్ధి కొరకు పెడుతున్న పెట్టుబడిగా భావించాల్సిందిపోయి ఈ పథకాన్ని ఒక వృధా ఖర్చులాగా భావించారు. దాని కారణంగా బీద,బడుగు బలహీనవర్గాలకు ఉన్నత విద్య దూరమయ్యే పరిస్థితి వచ్చింది. అల్పసంఖ్యాక వర్గాలకు, గిరిజనులకు ఉన్నత విద్య ఒక అందని ద్రాక్షలాగా తయారైంది.ప్రతిసంవత్సరం దాదాపుగా ప్రతియేటా 10 లక్షల నుండి 12 లక్షల విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి నమోదు చేసుకుంటున్నారు. దీని కారణంగా ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం రెండువేల కోట్ల నుండి 2450 కోట్ల వరకు ఆర్థిక భారం పడనున్నది. అయితే ఇంతకు పూర్వం పూర్తిగా ఆయా కోర్సుల మొత్తం ఫీజును ప్రభుత్వమే భరిస్తూఉండేది. అయితే ఇప్పుడు మాత్రం ఇందుకు భిన్నంగా ఫీజు35వేల రూపాయల కంటే అదనంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం కేవలం 35వేల రూపాయలుమాత్రమే ప్రభుత్వంచెల్లిస్తుంది. దీనికారణంగా మిగతా ఫీజును చెల్లించే క్రమంలోసైతం సామాన్య విద్యార్థుల మీద వారి కుటుంబాలమీద తీవ్రమైన ఆర్థికభారం పడుతుందనేది ఎవరు కాదనలేని నిజం.దీని కారణంగా విద్యార్థులు ప్రభుత్వం విడుదల చేసే 35వేలు కాకుండా తక్కిన అనగా



మిగతా ఫీజుకోసం ఐదు రూపాయలకి, పది రూపాయలకు అప్పులను తీసుకువచ్చి చెల్లిస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసే 35వేల రూపాయలు సైతం సమయానికి విడుదల చేయని కారణంగా విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నత విద్యను అభ్యసించాలి అనే ఆశను కోరికలను చంపుకుంటున్నారు. దీని కారణంగా అనేక మంది విద్యార్థులు ఆర్థికపరమైన ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రభుత్వం చేస్తున్న ఆలస్యం, పథకాల అమలు తీరు సరిగా లేని కారణంగా చివరకు కోర్సులు పూర్తయిన విద్యార్థులు సైతం ఇంకా పై చదువుల కోసమో,ఉద్యోగ అవకాశాల కోసమో ఏమో విద్యార్థులుధ్రువ పత్రాలు ఇవ్వాలి అని యాజమాన్యాలను కోరటం,చదువులు అయిపోయిన విద్యార్థులకు సైతం ప్రభుత్వంవిడుదలచేయాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదలచేయని కారణంగా విద్యార్థులు అత్యంత తీవ్రమైన మనో వేదనకు గురవుతూ యాజమాన్యాలుచేస్తున్న పాశవికచర్యలకు విద్యార్థులు బలైపోతున్నారు. చివరకు ఉన్నత చదువుల అవకాశం వదులుకోలేక, వచ్చినఉద్యోగ అవకాశాన్ని వదులుకోలేక తల తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి కళాశాలల ఫీజులను చెల్లించి విద్యార్థులు ధృవపత్రాలను తీసుకుంటున్నారనేది ఎవరు కాదనలేని నిజం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి కూడా తెలంగాణలో విద్యారంగ పరిస్థితి అత్యంత దయనీయంగా రోజురోజుకు దిగజారుతూ విద్యాలయాల ప్రమాణాలు పడిపోతూ వస్తున్నాయి. గత ప్రభుత్వహయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడిచారు. విడుదల చేసేనిధులను సమయానికి విడుదల చేయలేదు. విద్యారంగాన్ని గాలికి వదిలేశారు అనేది ఎవరు కాదనలేని నిజం. అయితే కనీసం ఇప్పుడు గద్దెనెక్కిన ముఖ్యమంత్రి స్కిల్ యూనివర్సిటీ లాంటి గొప్ప ఆలోచనలు చేస్తుంటే రాష్ట్రంలో విద్యారంగంలో గణనీయంగా మార్పులు వస్తాయి అని అనుకున్నారు. కానీ ఈ ప్రభుత్వంతీరు సైతం అలాగేఉంది. ఈ రోజువరకు విద్యాశాఖకి ఒక మంత్రి లేరు. విద్యాశాఖపై ఒక సమావేశం నిర్వహించింది లేదు.ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు అయితే ముందు ఏ ప్రభుత్వం ఉన్నా ఇప్పుడు ఉన్న ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థి సమాజానికి భరోసా ఇవ్వాలి. దాదాపుగా 2020-21 విద్యాసంవత్సరం నుండి 2021-22, 2022-23, 2023-24 వరకు దాదాపుగా 8350 కోట్ల రూపాయలు ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి. ప్రైవేట్ కళాశాలల్లో, ప్రభుత్వ కళాశాలల్లో ప్రభుత్వం ఫీజురీయింబ్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోతే మేమే చెల్లిస్తాం అని సైతం భయభ్రాంతులకు గురి చేసి బాండ్ పేపర్‌పై అండర్ టేకింగ్ రాయించుకుంటున్నారు. ప్రభుత్వకళాశాలల్లో సైతం 100రూపాయల, 200 రూపాయల బాండ్ పేపర్‌పై అండర్ టేకింగ్ రాసి ధృవపత్రాలను తీసుకొనే దుస్థితి ప్రభుత్వ విశ్వవిద్యాలయ, కళాశాల్లోనే ఉంటే ఇక ప్రైవేట్ కళాశాలల్లో ఎంతటి దారుణ పరిస్థితులు ఉంటాయో. కావున ప్రభుత్వం విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేస్తే విద్యాలయాల్లో చక్కని విద్యా వాతావరణం ఉంటుంది అని విద్యార్థి సంఘాలు భావిస్తున్నాయి.దాదాపు నాలుగు సంవత్సరాల నుండి బకాయిలు విడుదల కానీ కారణంగా రాష్ట్రంలో డిగ్రీ, పిజి, ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలు, కళాశాలలను మూసివేసి ప్రభుత్వానికి తమ సమస్యలను తెలియచేస్తున్నాయి. ఇదిలానే కొనసాగితే నెమ్మదిగా ఇంజినీరింగ్ కళాశాలలను సైతం మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దాని కారణంగా విద్యార్థులు విలువైన తమ విద్యాసంవత్సరాన్ని కోల్పోవాల్సి వస్తుంది. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలనీ, విడుదల చేసి విద్యార్థులకు అండగా ఉంది అనే భరోసా కల్పించాలి. ●



# నవంబరు 26న పార్లమెంటు ప్రత్యేక సమావేశం

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** భారత రాజ్యాంగానికి ఆమోదం లభించి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నవంబరు 26న పార్లమెంటు ఉభయ సభలు ప్రత్యేకించి సమావేశం నిర్వహిస్తున్నాయి. 1949 నవంబరు 26న రాజ్యాంగాన్ని ఆమోదించిన పార్లమెంటు సెంట్రల్ హాలులోనే ఉభయసభల సభ్యులు సమావేశం అవుతారు. రాజ్యాంగానికి ఆమోదం లభించినప్పటినుంచి ఇప్పటివరకూ వివిధ అధికరణాలు చట్టాల్లో జరిగిన మార్పులు చేర్పులకు సంబంధించిన అంశాలు ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. గతంలో నవంబరు 26వ తేదీని జాతీయ న్యాయదినోత్సవంగా నిర్వహించేవారు. అయితే 2015లో అంబేద్కర్ 125వ జయంతి పురస్కరించుకుని ఆరోజును రాజ్యాంగ దినోత్సవంగా మార్చారు. వచ్చే నవంబరు 26 నాటికిమన రాజ్యాంగం ఆమోదం పొంది సరిగ్గా 75ఏళ్లు పూర్తవుతుంది. ఈనేపథ్యంలో ఆరోజున పార్లమెంటు ఉభయసభలను ప్రత్యేకించి సమావేశపరచాలని కేంద్రం నిర్ణయించింది.

## యువ న్యాయవాదులకు సరైన జీతాలివ్వాలి

### సీనియర్లకు చీఫ్ జస్టిస్ సూచన

**న్యూఢిల్లీ,అక్టోబరు 27:** న్యాయవాదుల వద్దకు శిక్షణ నిమిత్తం వచ్చే యువ లాయర్లకు సరైన పారితోషికాలు ఇవ్వడంనేర్చుకోవాలని సుప్రీంకోర్టుప్రధాన న్యాయమూర్తిజస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు. న్యాయరంగం ఆత్యం




త క్లిష్టమైనదని, యువ లాయర్లకు తొలిరోజుల్లో పడే పునాదే వారి భవితను చివరివరకూ నడిపిస్తుందని అన్నారు. న్యాయవాద వృత్తిలోకి వస్తే తొలిరోజుల్లోనే పెద్దమొత్తాల్లో జీతాలు రావని, కష్టపడటం చేసేపనిలో చిత్తశుద్ధి కనిపించడం వంటివినేర్పించి ఈ రంగంలో నిలబడలేఆ యువ లాయర్లనుప్రోత్సహించడం అవసరం. ఎంతో నేర్చుకోవాలనే తపనతో వారు వస్తారు. ఎన్నో విషయాలను వారు పంచుకోవాలనుకుంటారని, ఈవిషయంలో ఒకరికొకరు సహకరించుకుంటూ వెళ్లాలని, వారి వేతనాలు పారితోషికాల విషయంలో వ్యవస్థాపరంగాను తప్పనిసరిగా కొన్ని మార్పులు రావాలన్నారు. శాస్త్రీయ సంగీత కళాకారిణి అయిన మా అమ్మ నన్ను అప్పుడప్పుడూ ముంబయిలోని ఆకాశవాణి స్టుడియోకు తీసుకెళ్లేదని, అప్పుడు తాను మూడు, నాలుగు తరగతుల్లో ఉన్నానని గుర్తుచేసుకున్నారు. మా కుటుంబం ఢిల్లీకి వచ్చాక కాలేజి రోజుల్లో అక్కడి ఆకాశవాణిలో స్వర పరీక్షలో ఎంపికై హిందీ, ఆంగ్లభాషల్లో వ్యాఖ్యాతగా కార్యక్రమాలు నిర్వహించానని చీఫ్ జస్టిస్ తెలిపారు. ఆకాశవాణి వార్తలు చదువుతున్నది అంటూ ప్రముఖ న్యూస్ ప్రెజెంటర్లు దేవకీ నందన్‌పాండే,పమేలా సింగ్, లోతికా రత్నం వంటి వారు చదువుతుంటే ఆసక్తిగా వినాలనిపించేదని ఆ గాత్రాలు మనం ఎప్పటికి మరువలేమన్నారు.

# బెంగాల్‌లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యం

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**కోల్‌కత్తా, అక్టోబరు 27:** పశ్చిమబెంగాల్‌లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేయడమే తమకు ముందున్న పెద్ద లక్ష్యమని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. కోల్‌కత్తాలో పర్యటన సందర్భంగా బిజెపి శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బెంగాల్‌లో మమత బెనర్జీ ప్రభుత్వం చొరబాట్లను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. తక్షణమే అరికట్టాలని కోరారు. బంగ్లాదేశ్‌నుంచి చొర బాట్లు, అవినీతి ఆగాలంటే 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిప్రభుత్వం ఏర్పాటుతోనే సాధ్యమన్నారు. బెంగాల్‌లో మహిళలకు భద్రత లేదని చెప్పడానికి సందేశ్‌ఖాళీ హింస, ఆర్జీకర్ ఆసుపత్రి సంఘటనలే నిదర్శనమన్నారు. బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు అక్రమ వలసలు పెరగడం వల్ల దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆందోళన వ్యక్తం చేసారు. అక్రమ చొరబాట్లను ఆపినప్పుడే



పశ్చిమబెంగాల్‌లో శాంతి నెలకొంటుం దన్నారు. అక్రమ వలసలు ఇందో బంగ్లా శాంతిని భగ్నం చేస్తాయని వీటిని నివారించాలంటే బెంగాల్ ప్రజలు 2026 ఎన్నికల్లో బిజెపిని గెలిపిం చాల ని మా ప్రభుత్వం మాత్రమే అక్రమ వలసలను నిరోధించగలదని అమిత్‌షా పేర్కొన్నారు. బెంగాల్‌లో శాంతిని నెలకొల్పేందుకు ల్యాండ్ పోర్టులు ముఖ్యమన్నారు. ఇరుదేశాల మధ్య కనెక్టివిటీనిసంబంధాలు మెరుగుపరచడంలో ఈ రేవులు కీలకపాత్ర పోషిస్తాయని, వాణిజ్య సంబంధాలు మెరుగుపరుస్తాయన్నారు. బెంగాల్ అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న నిధులను మమతా బెనర్జీ ప్రభుత్వం దోచుకుంటున్నదన్నారు.గత పదేళ్లలో కేంద్రం 56వేల కోట్ల నిధులను రాష్ట్రానికి ఇచ్చిందన్నారు. పశ్చిమబెంగాల్‌లోని భారత్ బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని పెట్రాపోల్ ల్యాండ్‌పోర్టులో కొత్త ప్యాసింజర్‌టెర్మినల్ భవనం, కార్గోగేట్‌ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. పెట్రాపోల్ ల్యాండ్ పోర్టువద్ద టెర్మినల్ భవన నిర్మాణానికి సుమారు రూ.500 కోట్లు వెచ్చించారు.

# దీపావళి తర్వాతే జార్ఖండ్‌లో మోడీ ప్రచారం

**రాంచి, అక్టోబరు 27:** జార్ఖండ్‌లోజరిగే అసెంబ్లీ ఎన్నికలకు దీపావళి తర్వాతనుంచే ప్రధానిమోడీ ఎన్నికల ప్రచారం మరుచేస్తారని బిజెపి చెప్తోంది. నవంబరు ఒకటినుంచి నవంబరు 10వరకూ ఎన్నికల ర్యాలీలకోసం ప్రధాని మోడీతో సహా అందరు స్టార్ క్యాంపెయినర్లకు సమయం కేటాయించాలని పార్టీ సన్నాహాలు చేస్తోంది. జార్ఖండ్‌లో దీపావళి తర్వాత బిజెపి స్టార్ క్యాంపెయినర్ ప్రధానిమోడీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాలు ఎన్నికల ర్యాలీలు జరుగుతాయి. ప్రధానమంత్రి ఆరు ఎన్నికల ర్యాలీల్లో పాల్గొనేలా బిజెపి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. పార్టీలోని ఆరు సంస్థాగత విభాగాల్లోను ప్రధాని



ఎన్నికల సభలను నిర్వహించేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. కొంతకాలం క్రితమేప్రధానిమోడీ రాష్ట్రంలో రెండుర్యాలీలు నిర్వహించారు. గడచిన నవంబరు 15న జంషెడ్‌పూర్‌లో ప్రధాని మోడీ తన మొదటి ర్యాలీ నిర్వహించారు. రెండో ర్యాలీ అక్టోబరు రెండున హజారీబాగ్‌లో జరిగింది. బిజెపి పరివర్తన్ యాత్రను ఆయన రాష్ట్రంలో ముగించారు. బిజెపి అగ్రనేత అమిత్‌షా సాహిబ్‌గంజ్, గిరిడిలో ఎన్నికల ర్యాలీల్లో పాల్గొన్నారు.రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగం అవినీతి అక్రమ బంగ్లాదేశ్ చొరబాట్లు వంటి వివిధ సమస్యలు ప్రధాని మోడీ అమిత్‌షాల ప్రచారాస్త్రాలుగా ఉండనున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. దీనితోపాటు పేపర్ లీక్ ఉదంతం కూడా ఎన్నికల్లో ప్రధాన అంశంగా ఉంది.

# మహారాష్ట్రలో కాంగ్రెస్ మూడో జాబితా విడుదల

## 16 మందితో కలిపి మొత్తం 85 మంది అభ్యర్థుల వెల్లడి

**ముంబయి, అక్టోబరు 27:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలంటే దేశవ్యాప్తంగా అందరి ఫోకస్ ఇక్కడే ఉంటుంది. రాష్ట్రంలోని మహావికాస్ అగాఢి, మహాయుతి పార్టీలు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే తమతమ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించేసాయి. కాంగ్రెస్ పార్టీ తమ తరపున పోటీచేసే అభ్యర్థులమూడోజాబితాను విడుదలచేసింది. ఈ జాబితాలో16 మంది అభ్యర్థులపేర్లను ప్రకటించారు. మొత్తం మూడుజాబితాలతో కలిపి కాంగ్రెస్ ఇప్పటివరకూ 87 మంది అభ్యర్థుల పేర్లను వెల్లడించింది. మూడో జాబితాలో డిగ్రాస్ నుంచి మాణిక్‌రావ్ ఠాక్రే పోటీలో ఉన్నారు. బాంద్రా వెస్ట్‌నుంచి ఆసిఫ్‌జకారియా, అంధేరి వెస్ట్‌నుంచి సచిన్ సావంత్‌లకు పార్టీ టికెట్లు ఇచ్చింది. మాలెగాంవ్ సెంట్రల్‌నుంచి కాంగ్రెస్ ఎజాజ్‌బేగ్‌కు ఛాన్స్ ఇచ్చింది. సమాజ్‌వాఈపార్టీ ఈ సీటుకోసం పట్టుబడుతోంది.గతంలో కాంగ్రెస్ తన జాబితాలో 23 మంది అభ్యర్థులపేర్లను ప్రకటించగా తొలిజాబితాలో 48 మందిని ప్రకటించింది. మరోవైపు ఎంవిఎ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకానికి సంబంధించి, ఫార్ములా ప్రకటించింది. థాకరే శివసేన, కాంగ్రెస్, ఎన్సీపీ శరద్‌చెరో 85 స్థానాల్లో పోటీ చేస్తాయి,కొన్ని సీట్ల విషయంలో ఇంకా ప్రతిష్టంభన నెలకొంది. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబరు 20న జరుగుతుంది. ఓట్ల లెక్కింపు అదేనెల 23న జరిపి ఫలితాలు కూడా అదేరోజు వెల్లడిస్తారు.



# క్షీణిస్తున్న ఖమైనీ ఆరోగ్యం.. వారసత్వ పగ్గాలపై మెజ్తాబా పేరు..

**టెహ్రాన్, అక్టోబరు 27:** ఇరాన్ దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ యుద్ధవిమానాలతో విరుచుకుడుతున్న క్రమంలో ఇపుడు ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనికి సంబంధించిన ఆరోగ్య సమాచారం వెలుగులోకి వచ్చింది. ఆయన ఆరోగ్యపరిస్థితి విషమించిందన్న ప్రచారం భారీగా సాగుతోంది. వారసుడిగా ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనేదానిపై చర్చలుజరుగుతున్నట్లు సమాచారం. 1989లో రుహోల్లా ఖొమైనీ మృతి తర్వాత ఆ దేశ సుప్రీం లీడర్‌గా అలీఖమేనీ బాధ్యతలుచేపట్టారు. ఆయనకు ప్రస్తుతం 85 ఏళ్లు. వాస్తవానికి ఆయన వారసుడిగా భావించినిబ్రహీం రైసీ ఇటీవల హెలికాప్టర్‌ప్రమాదంలో మరణించారు. దీనితో ఖమేనీ తర్వాత ఎవరు అనే చర్చ రాజుకుంది. తాజాగా ఆలిఖమేని రెండోకుమారుడు మెజ్తాబా(55) వారసుడిగా బాధ్యతలు స్వీకరించవచ్చని అంతర్జాతీయ మీడియా కోడై కూస్తోంది. ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు ఎలా స్పందించాలనే దానిపై జరుగుతున్న చర్చల సమ



యంలో ప్రచారం మొదలయింది. దీనిపై ఇరాన్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత రాలేదు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేపట్టిన దాడులపై స్పందించిన ఖమేనీ ఇరాన్ సత్తాను ఇజ్రాయెల్‌కు చూపించాలని, ప్రజలు దేశానికి మేలుజరిగే అనువైన మార్గం అధికారులే నిర్ణయించాలని ఖమేనీ అన్నారు. ఇజ్రాయెల్‌చేస్తున్న దారుణ చర్యలను తక్కువచేసి చూడవద్దనిఅదే సమయంలో అతిగా భావించవద్దని చెప్పారని సమాచారం. టెహ్రాన్ తోపాటు ఇలామ్, కుజెస్థాన్‌ప్రావిన్సుల్లోని 20 లక్ష్యాలపై ఇజ్రాయెల్‌దళాలు దాడులుచేసాయి. ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా 100 యుద్ధవిమానాలు, డ్రోన్లతో అక్కడి క్షిపణి డ్రోన్ వ్యవస్థలకు భారీ నష్టం కలిగించినట్లు ఇజ్రాయెల్ ఐడిఎఫ్‌ప్రకటించుకున్న సంగతి తెలిసిందే. అలాగే దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయల్ రాజధాని సమీపంలో ఉగ్రదాడి జరిగింది. టెల్ అవీవ్‌దగ్గర ఒకబస్టాండ్‌లోకి ట్రక్కుదూసుకువచ్చి పలు వాహనాలను ఢీకొన్నది. సుమారు 35 మంది గాయపడగా పలువురు విషమపరిస్థితిలో ఉన్నారు. గిల్లాట్‌బేస్ బయట జరిగిన ఈచర్యతో అక్కడే ఉన్న సాయుధ బలగాలు ట్రక్కుడ్రైవర్‌ను మట్టుబెట్టాయి.



# మెక్సికోలో ఘోర ప్రమాదం

## 19 మంది మృతి, ఆరుగురికి తీవ్రగాయాలు

**మెక్సికోసిటీ, అక్టోబరు 27:** మెక్సికోలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో 19మంది మృతిచెందారు. మెక్సికోలోని సెంట్రల్ స్టేట్ జకాటెకాస్‌లోని హైవేపై ఒక బస్సు ప్రమాదానికి గురైందని స్థానిక అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో 19మంది అక్కడికక్కడే మృతిచెందగా మరో ఆరుగురికి గాయాలయ్యాయి. ప్రయాణీకులతో వెళుతున్న ఈ బస్సు మక్కా వెళుతున్న ట్రాక్టర్‌ను వెనుకనుంచి ఢీకొంది. వెంటనే బస్సు, ట్రాక్టర్ రెండూ కూడా కాలువలో పడిపోయాయి. జకాటెకాస్ గవర్నర్ డేవిడ్ మాన్రియల్ ప్రమాదంలో ముందు 24 మంది మృతి చెందారని చెపితే రాష్ట్ర అటార్నీ జనరల్ కార్యాలయం తర్వాత ఈ ఘటనలో 19 మంది మాత్రమే మరణించారని, ఆరుగురు గాయపడినట్లు వెల్లడించింది.

స్థానిక ప్రభుత్వ అధికారి మాట్లాడుతూ ప్రమాదం దరిమిలా కాలువలో నుంచి మృతదేహాలను వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. అటార్నిజనరల్ కార్యాలయం వివరాల ప్రకారం ప్రమాదానికి గురైన బస్సు యుఎస్ మెక్సికో సరిహద్దులోని చివావా రాష్ట్రంలోని క్యుదాద్ జువార్జ్ అనే నగరానికి వెళుతున్నట్లు తేలింది.



## ట్రామీ తుఫాన్‌తో ఫిలిప్పీన్స్ అతలాకుతలం

# 130కి చేరిన మృతుల సంఖ్య

**మనీలా, అక్టోబరు 27:** ఫిలిప్పీన్స్‌లో ట్రామీ తుఫాను బీభత్సం సృష్టించింది. భారీ వర్షాలు, వరదల కారణంగా లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. జలమయమైన పలు ప్రాంతాలకు ప్రధాన భూభాగంతో సంబంధాలు తెగిపోయాయి. టెలిఫోన్ లైన్లు ధ్వంసమయ్యాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పలు ప్రాంతాలు అంధకారంతో మగ్గుతున్నాయి. అయితే, ఈ పరిస్థితి సహాయక చర్యలకు కూడా ఆటంకంగా మారింది. ట్రామీ ప్రభావంతో వరదల్లో కొట్టుకుపోయి కొందరు, కొండచరియలు విరిగిపడి మరికొందరు, విద్యుత్ షాక్ తదితర ప్రమాదాలతో ఇంకొందరు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు ట్రామీ కారణంగా మరణించిన వారి సంఖ్య 130కి చేరింది. పలువులు గల్లంతయ్యారు. లక్షలాది మంది ఇళ్లు, వాకిళ్లు కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఈ ప్రకృతి విపత్తు తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వం సహాయక చర్యలు వేగవంతం చేసింది. పలు ప్రాంతాల్లో దాదాపు 10 అడుగుల బురదమట్టి పేరుకుపోయింది. బండరాళ్లు, శిథిలాలు గుట్టల్లా పోగయ్యాయి. ఆ బురద, శిథిలాలను తొలగిస్తూ తప్పిపోయిన వారి కోసం వెతుకుతున్నారు. దాంతో శవాలు బయట పడుతున్న దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయి.

# గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు: 45 మంది మృతి

**టెల్‌అవీవ్, అక్టోబరు 27:** ఇజ్రాయెల్–హమాస్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. తాజాగా ఇజ్రాయెల్ దళాలు ఉత్తర గాజాపై విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో సుమారు 45 మంది మృతి చెందినట్లు సమాచారం. ఉత్తర గాజాలోని బీట్ లాహియాలో ఆరు భవనాలపై ఇజ్రాయెల్ దళాలు దాడులు చేశాయి. ఈ దాడుల్లో 35 మంది మృతి చెందారు. అదేవిధంగా ఓ ఇంటిపై జరిగిన మరో దాడిలో 10 మంది మృతి చెందగా.. అనేకమంది గాయపడినట్లు తెలుస్తోంది. తాజా దాడులపై కౌన్సిల్ ఆన్ అమెరికన్ ఇస్లామిక్ రిలేషన్స్ (సిఎఐఆర్) స్పందించింది. గాజాపై దాడులను విరమించి, సాధారణ పౌరుల ప్రాణాలు కాపాడాలని అమెరికాను కోరింది. ఈ దాడులను ఐడిఎఫ్ సైతం ధ్రువీకరించింది. హమాస్ కమాండ్ సెంటర్ లక్ష్యంగా ఈ దాడులు చేసినట్లు తెలిపింది. మరోవైపు.. ఈ దాడులను జోర్డాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. 'ఈ దాడులు అంతర్జాతీయ



మానవతా చట్టాలకు కఠోరమైన సవాలు. అమాయక పౌరులు లక్ష్యంగా దాడులు చేయడం దారుణం' అని ఎక్స్ వేదికగా పేర్కొంది. మరోవైపు బీరూట్ దక్షిణ శివారు ప్రాంతాల్లోని రెండు భవనాలను ఖాళీ చేయాలని లెబనాన్ నివాసితులకు ఇజ్రాయెల్ దళాలు సూచించాయి. ఆ ప్రాంతం లక్ష్యంగా వైమానిక దాడులు చేయనున్నట్లు తెలిపాయి.

# సల్మాన్ బహిరంగ క్షమాపణ చెపితే సరిపోతుంది

### రైతునేత రాకేష్ తికాయత్ సూచన


**ముంబయి, అక్టోబరు 27:** బాలివుడ్‌స్టార్ హీరో సల్మాన్‌ఖాన్‌కు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ నుంచి వస్తున్న బెదిరింపుల క్రమంలో రైతు నాయకుడు రాకేశ్ తికాయత్ మాట్లాడుతూ బిష్ణోయ్ తెగకు బహిరంగ క్షమాపణలు చెపితే ప్రమాదం తప్పేఅవకాశం ఉంటుందని అన్నారు. బిష్ణోయ్ తెగతో సల్మాన్‌కు ఎప్పటినుంచో వివాదం నడుస్తోందని, ఇదొక వ్యక్తి సమస్యకాదని, ఒక తెగ నమ్మకాలకు సంబంధించినదని అందుకే సల్మాన్ ఇప్పటికైనా బిష్ణోయ్‌లకు సంబంధించి ఏదైనా ఆలయానికి వెళ్లి గతంలో తానుచేసిన తప్పునకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి. దీనివల్ల వారిలో ఆయనపై ఉన్న కోపం పోతుందని, లేదంటే ఈ సమస్య ఆగదని ఆయన ప్రాణాలకు ముప్పుతెస్తుందని తికాయత్ ఆం



దోళన వ్యక్తంచేసారు. లారెన్స్ గ్యాంగ్ దుర్మార్గులని జైల్లో ఉండి అంతా నడిపిస్తున్నారన్నారు. ఆతడు ఎప్పుడు ఎవరికి ఏరకంగా హాని తలపెడతాడో తెలియదని క్షమాపణ కోరితే విభేదాలు సమసిపోయి ప్రశాంతంగా ఉండవచ్చని సల్మాన్‌కు సూచించారు. కృష్ణజింకలను వేటాడిన కేసు నేపథ్యంలో ఇప్పటికే లారెన్స్ గ్యాంగ్‌నుంచి సల్మాన్‌కు బెదిరింపులు వస్తున్నాయని తెలిసిందే. బాంద్రాలోని గెలాక్సీ అపార్టుమెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులు కాల్పులుజరిపారు.

ఇటీవల ఎన్సీపీనేత బాబా సిద్ధికీ దారుణ హత్యకు గురయ్యారు. మేమే చేసామని లారెన్స్ ముఠా ప్రకటించుకుంది. సల్మాన్ నివాసం వద్ద మహా రాష్ట్ర ప్రభుత్వం భద్రతను పెంచింది. ఇపుడు సల్మాన్ బుల్లెట్ ప్రూఫ్ కారు కొనుగోలు చేసాడు. సల్మాన్ తండ్రి సలీమ్‌ఖాన్ మాట్లాడుతూ బొద్దింకలను చంపడం కూడా సల్మాన్‌కు తెలియదని, జంతువులను ప్రేమిస్తాడని, క్షమాపణ చెపితే తప్పుచేసినట్లు అంగీకరించినట్లేనని వ్యాఖ్యానించడంతో మరింత ఉద్రిక్తతలు పెరిగాయి.

# ఇంధన తయారీ కేంద్రాలే టార్గెట్.. ఇరాన్‌పై ఇజ్రాయెల్ కీలకదాడులు



**జెరూసలేం, అక్టోబరు 27:** ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు శనివారం తెల్లవారుజామున జరిపిన దాడుల్లో ఇరాన్ క్షిపణి కార్యక్రమాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. ఆ దేశ క్షిపణుల్లో వినియోగించే ఘన ఇంధన మిశ్రమాన్ని తయారుచేసే డజనుకుపైగా ప్రదేశాలను ధ్వంసం చేశాయి. ఇక్కడి పరికరాలను ఇరాన్ సొంతంగా తయారుచేయలేదు. వీటిని చైనా లేదా మరేదైనా దేశం నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. టెహ్రాన్‌లోని అణుశక్తి కేంద్రానికి రక్షణగా ఉన్న ఎస్–300 గగనతల రక్షణ వ్యవస్థను కూడా దారుణంగా దెబ్బతీసినట్లు సమాచారం. ఇక పర్చిన్ మిలిటరీ కాంప్లెక్స్‌లో డ్రోన్ల తయారీ యూనిట్‌ను ధ్వంసం చేశాయి. అరబ్‌కు చెందిన ఎల్ఫా కథనం ప్రకారం ఖైబర్, హాజ్ ఖాసీం బాలిస్టిక్ మిసైల్స్‌లో వినియోగించే ఘన ఇంధనాన్ని తయారుచేసే కర్మాగారం పూర్తిగా ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ఇవే క్షిపణులను ఇజ్రాయెల్‌పై దాడికి గతంలో ఇరాన్ వినియోగించింది. ఈ కర్మాగారం ఇరాన్ మిసైల్ ప్రోగ్రామ్‌కు వెన్నెముకగా భావిస్తారు. దాడి దెబ్బకు అది పనికిరాకుండా పోయింది. ఇక్కడ దాదాపు 20 హెవీ ఫ్యూయల్ మిక్సర్లు ధ్వంసమయ్యాయి. ఒక్కోదాని ఖరీదు 2 మిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. ఇక్కడ ఆ మిక్సర్లను తిరిగి అమర్చాలంటే కనీసం యేడాది సమయం పడుతుందని ఎల్ఫా కథనంలో పేర్కొంది. ఉత్పత్తి పాత స్థితికి చేరాలంటే మాత్రం రెండేళ్లు పట్టొచ్చని తెలిపింది. మరోవైపు పర్చిన్‌సహా మరోచోట బాలిస్టిక్ మిసైల్ కాంప్లెక్సులు దెబ్బతిన్నట్లు ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించిన ఐరాస ఆయుధ ఇన్‌స్పెక్టర్ డేవిడ్ అల్బర్ట్, డెకర్ ఎవలెంత్ అనే సిఎన్ఎ పరిశోధకుడు పేర్కొన్నారు.

పర్చిన్ మిలిటరీ కాంప్లెక్స్‌లో మూడు భవనాలు దెబ్బతిన్నట్లు గుర్తించా మన్నారు. ఈ ఘన ఇంధన మిక్సర్‌ను తయారీ, ఎగుమతి చేయడంపై ఆంక్షలు ఉన్నాయి. ఈ మిక్సర్లను ఇరాన్ భారీగా సొమ్ము వెచ్చించి దిగుమతి చేసుకొంది. దీంతో ఇరాన్ పెద్ద మొత్తంలో క్షిపణులు తయారుచేసే సామర్థ్యంపై దెబ్బపడినట్టయిందని ఆనిపుణులు పేర్కొన్నారు.

# బాంద్రా స్టేషన్‌లో తొక్కిసలాట

## తొమ్మిది మందికి తీవ్ర గాయాలు

**బాంద్రా టెర్మినస్(ముంబయి), అక్టోబరు 27:** దీపావళి పండుగ కోసం జనం సొంతూళ్లకు వెళ్లేందుకు రైల్వే స్టేషన్లకు పోటెత్తారు. మహారాష్ట్ర రాజధాని ముంబయిలోని రైల్వేస్టేషన్లు క్రిక్కిరిసిపోయాయి. దాంతో ముంబయిలోని బాంద్రా టెర్మినస్‌లో ఆదివారం ఉదయం భారీ తొక్కిసలాట జరిగింది. ఈఘటనలో తొమ్మిది మంది తీవ్ర గాయాలపాలయ్యారు. వందలాదిమంది ప్రయాణీకులు బాంద్రా టెర్మినస్‌లోని ప్లాట్‌ఫామ్ నంబర్‌వన్‌పై వేచి ఉండగా బాంద్రానుంచి ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు వెళ్లాల్సిన నంబరు 22921 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫామ్ మీదికి వచ్చింది.

దాంతో జనం ఒక్కసారిగా రైలు ఎక్కేందుకు పరుగులు తీసారు. దాంతో తొక్కిసలాట జరిగింది. ఈ తెల్లవారుఝామున 5.56 గంటలకు ఈ సంఘటన జరిగింది. తీవ్రంగా గాయపడిన తొమ్మిదిమందిని రైల్వే భద్రతా సిబ్బంది, జనరల్ పోలీసులు హుటా హుటిన సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో ఒకరిద్దరి ఆరోగ్యపరిస్థితి విషమంగా ఉంది. ప్లాట్‌ఫామ్ నంబర్‌వన్‌పై ప్రయాణీకులు పోటెత్తడం, గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ అక్కడికి రాగానే తోపులాట జరిగిన విడియోలు ఎకువ సంఖ్యలో సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో ప్రయాణీకుల్లో మరింత అలజడి చోటుచేసుకుంది.

# కాన్పూర్‌లో శవమై తేలిన ఢిల్లీ బిజినెస్‌మెన్ భార్య

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** కాన్పూర్‌లో ఒక మేజిస్ట్రేట్ బంగ్లా సమీపంలో ఒక మహిళ మృతదేహానిన బయటపడటం తీవ్ర కలకలం సృష్టించింది. సదరు మహిళ ఢిల్లీ వ్యాపారవేత్త భార్యగా పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో ఆమెను హత్యచేసిన జిమ్‌ట్రైనర్‌ను పోలీసులు అరెస్టుచేసారు. నార్త్‌కాన్పూర్ డిసిపి శ్రవణకుమార్‌సింగ్ మాట్లాడుతూ కాన్పూర్‌లోని రాయ్ పూర్వాలో ఉన్న ఒక మేజిస్ట్రేట్ ఇంటివద్ద తాజాగా ఓ పనికోసం తవ్వకాలు చేపట్టారు. ఈ సందర్భంగానే ఒక మహిళ మృతదేహం కనిపించింది. పోస్టుమార్టం చేయగా ఢిల్లీకి చెందిన వ్యాపారవేత్త భార్య ఏక్తాగా గుర్తించామని, అయితే ఏక్తా కనిపించడంలేదని భర్త గత జూన్‌లో పోలీస్ ఫిర్యాదు చేసారని కేసు నమోదుచేసినట్లు తెలిపారు. జిమ్‌ట్రైనర్‌తో ఆమెకు పరిచయం ఉన్నట్లు గుర్తించామని, పోలీసుల దర్యాప్తులో భాగంగా అతడే ఆమెను హత్య చేసినట్లు నిందితుడు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఏక్తాజూన్ నాలుగో తేదీన నిందితుడు విమల్‌సోనీని కలిసేందుకు జిమ్‌కు వచ్చింది. విమల్‌సోనికి పెళ్లి నిశ్చయం అయినట్లు తెలుసుకుంది. దీనితో వీరిమధ్య వాగ్వాదంజరిగింది. ఇద్దరుకలిసి కారులో బయటకు వెళ్లారు. అప్పటికీ కొనసాగడంతో ఆగ్రహానికి లోనైన విమల్ ఆమెను తలపై కొట్టడంతో స్పృహకోల్పోయింది. తర్వాత ఆమెను హత్యచేసి అక్కడ పాతిపెట్టినట్లు అంగీకరించాడని డిసిపి తెలిపారు. నిందితుడివద్ద ఫోన్ లేకపోవడంతో దర్యాప్తు ఆలస్యం అయిందని, ఇదే సమయంలో మహిళ ధరించినాభరణాలు ఆతడు తీసుకున్నాడా లేదా అనేది నిర్ధారణ జరగాలని, అసలు వీరి పరిచయంపైనా వివరాలు సేకరించాల్సి ఉందని డిసిపి తెలిపారు.

# పంజాబ్ సిఎం గద్దె దిగిపోతే రెండు రోజుల్లో కర్షకుల సమస్యలకు చెక్ : కేంద్రమంత్రి రవ్‌నీత్ సింగ్‌బిట్టూ

**చండీగఢ్, అక్టోబరు 27:** పంజాబ్‌లో రైతుల నిరసనలకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వమే కారణమని కేంద్ర మంత్రి రవ్‌నీత్‌సింగ్ బిట్టూ ఆరోపించారు. సిఎం భగవంత్‌సింగ్ మాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేస్తే రైతుల సమస్యలు రెండు రోజుల్లో పరిష్కారమవుతాయని అన్నారు. బిజెపి నాయకుడైన కేంద్రమంత్రి రవ్‌నీత్‌సింగ్ బిట్టూ శనివారం ఎఎన్ఐతో మాట్లాడారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ఆ పార్టీ నేత రాఘవ్‌చద్దా పంజాబ్ ప్రజలకు శత్రువులని విమర్శించారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రైతుల సమస్యను సృష్టించిందని ఆరోపించారు. ఈ సమస్య రైతులవైపు నుంచి లేదా కేంద్ర ప్రభుత్వంనుంచి కాదన్నారు. కాగా, కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కు పంటలను సేకరించేందుకు కేంద్రం రెండునెలలకిందటే రూ.44,000కోట్లు



విడుదల చేసిందని మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ తెలిపారు. అయితే పంజాబ్‌కు శత్రువులైన అర వింద్ కేజ్రీవాల్, రాఘవ్ చద్దా వంటి వ్యక్తులు అక్కడ పట్టు కలిగి ఉన్నారని విమర్శించారు. పంటలను సేకరించేందుకు అధికారులకు ఆదే శాలు జారీచేయడం లేదని మండిపడ్డారు. 'గవర్నర్‌ను కలుస్తాం. ముఖ్యమంత్రి (భగవంత్‌సింగ్ మాన్)రాజీనామా చేస్తే,ఈ సమస్య రెండు రోజు ల్లో పరిష్కారమవుతుంది'అనిఅన్నారు. మరోవైపు వరి సేకరణతో సహా పలుడిమాండ్లకోసం రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలకు వ్యతిరేకంగా తమ నిరసనలు కొనసాగుతాయని పంజాబ్ రైతులు స్పష్టం చేశారు.



# అతివేగంతో ఇంటిలోకి దూసుకెళ్లిన కారు

## ఇద్దరు దుర్మరణం, బిఎస్ఎఫ్ జవాన్‌కు తీవ్రగాయాలు



మృతి చెందిన నరహరి, బొజ్జప్ప(ఫైల్)

**హిందూపురం, అక్టోబరు 27 ప్రభాతవార్త:** స్థానిక ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో మోతుకపల్లి వద్ద శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు ఇలా వున్నాయి. హిందూపురం సమీపంలోని పరిగి మండలం కాలువపల్లికి చెందిన బిఎస్ఎఫ్ జవాన్ ప్రవీణ్ కుమార్ తన కుమారుడి పుట్టువెంట్రుకలు తీయించే ఫంక్షన్ ఆదివారం ఏర్పాటు చేసుకుని సరుకులు తీసుకొనేందుకు తమ బంధువులైన బొజ్జప్ప, హిందూపురంకు చెందిన నరహరితో పట్టణానికి వచ్చారు. తిరిగి గ్రామానికి రాత్రి 11 గంటలు దాటిన తరువాత ఇండికా కారులో బయలుదేరగా మార్గమధ్యంలో మోతుకపల్లిలోని మలుపు వద్ద అతివేగంగా వస్తున్న వాహనం అదుపుతప్పి అశ్వత్థం కట్టను ఢీ కొని దాని వెనుక వున్న ఇంటిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో నరహరి అక్కడికక్కడే మృతి చెందగా బొజ్జప్పను ఆసుపత్రికి తరలిస్తుండగా చనిపోయాడు. తీవ్రంగా గాయపడిన ప్రవీణ్‌కుమార్‌ను బెంగుళూరుకు తరలించారు. కారు ఢీ కొని ఇళ్లు దెబ్బతినగా అందులో నివసిస్తున్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. రోడ్డు మలుపులో స్పీడ్ బ్రేకర్లు వున్నప్పటికి కారు అతివేగంగా రావడంతో ఈ దుర్ఘటన జరిగి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని స్థానికులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నర్సుల సంఘం నాయకులు

# నర్సుల సమస్యల పరిష్కారానికి కృషి

## ఏపిఎన్‌జిఓ అధ్యక్షుడు శివారెడ్డి


**గన్నవరం(కృష్ణా), అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ నర్సుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తామని ఏపిఎన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు కె.వి.శివారెడ్డి హామీ ఇచ్చారు. ఏపిఎన్‌జిఓ సహకారంతో రాష్ట్రప్రభుత్వ నర్సుల సంఘం ఎన్నికల్లో ఏపిఎన్‌జివో అసోసియేషన్ బలపరచిన ప్యానల్ అభ్యర్ధులు విజయం సాధించటంతో ఆదివారం విజయవాడలోని గాంధీనగర్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆరేళ్ళుగా ఎన్నికలు నిర్వహించుకోవటానికి అవకాశంలేని అస్తవ్యస్త పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రప్రభుత్వ నర్సుల సంఘం ఎన్నికలు సజావుగా నిర్వహించటం అనందాన్నిచ్చిందన్నారు. ఎన్నికలు నిర్వహించుకునేందుకు వస్తున్న ఇబ్బందులను సంఘం నాయకులు తమ దృష్టికి తీసుకురాగా, సంబందిత అధికారులతో చర్చించి ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వాన్ని ఒప్పించినట్లు తెలిపారు. సంఘంలోని పలువురు నిస్వార్ధనాయకులకు ఏపిఎన్‌జిఓ అసోసియేషన్ మద్దతు తెలిపిందని, తమ అసోసియేషన్‌పై ఉన్న నమ్మకంతో తాము బలపరచిన అభ్యర్ధులను గెలిపించిన నర్సుళ్ళకు ఈసందర్బంగా కృతజ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో ఏపిఎన్‌జిఓ రాష్ట్ర సహాధ్యక్షులు దస్తగిరిరెడ్డి, ఉపాధ్యక్షులు జే.మాధవ్, డివి.రమణ, ఎన్‌టిఆర్‌జిల్లా అధ్యక్షులు ఏ.విదాసాగర్, కార్యదర్శి డిఎస్ఎన్.రెడ్డి, చిత్తూరుజిల్లా జేఏసి అధ్యక్షులు సురేష్ వివిధ జిల్లాల నర్సింగ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

**నర్సుల సంఘం నూతన కార్యవర్గం:** నర్సుల సంఘం రాష్ట్రఅధ్యక్షురాలిగా ఎస్.రాధమ్మ (చిత్తూరుజిల్లా), ప్రధానకార్యదర్శిగా ఎస్.కోటమ్మ (నరసరావుపేట జిల్లా), ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి ముంజేష్(ఒంగోలు), గోవిందుశాంతిభవాని (కర్నూలు), పుప్పాల లత(అనంతపురం), విపి చంద్రసాయి (విజయ నగరం), సంయుక్తకార్యదర్శిగా యం.దయా వతమ్మ(పశ్చిమగోదావరి), కార్యనిర్వాక కార్యదర్శిగా పి.జాన్సన్‌రాణి(విజయవాడ), కోశాధి కారిగా టి.గంగాభవాని(విశాఖ)లు ఎన్నికయ్యారు. వీరితోపాటు ఇంతకుముందు ఉన్న పాతజిల్లాల పరిధిలోని 13 జిల్లాలకు ఎగ్జిక్యూటివ్ సభ్యులు కూడా ఓటింగ్ ద్వారానే ఎన్నికయినట్లు నాయకులు తెలిపారు.

# శివయ్య సేవకు పెరుగుతున్న భక్తులు: 20వేల మంది దర్శనం

## సత్ఫలితాలనిస్తున్న సంస్కరణలు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆలోచనలు, ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ సంస్కరణలు సత్ఫలితాలనిస్తుంది. రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. ఇక వరుస సెలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ వివరించారు. ఆదివారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు. ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది. ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 4వేల మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగు వేలు మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 95 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 13 జరిగాయి. అర్చనలు 155, గోపూజలకు 65 మంది దీపారాధన 50 హో మాలు 8 జరిగినట్లు అధికారులు వివరించారు.



శ్రీకాళహస్తిశ్వరాలయంలో భక్త జనం సందడి

గతంలో మ్యానువల్ విధానాలకు స్వస్తి చెప్పారు. అంతేకాకుండా దళారుల దందాకు అడ్డుకట్ట వేసారు. అన్ని సేవలను ఆన్‌లైన్ చేసారు. దాంతో వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లను సుదర్శనం చేసుకుంటున్నారు. భక్తుల సదుపాయాలకు పెద్ద పీట వేస్తున్నారు.

**భక్తులతో కిట కిట:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆదివారం ఆలయం భక్తులతో కిట కిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దాంతో

# ఎవ్వరికి ఇబ్బంది లేకుండా రహదారుల నిర్మాణం

## ఫ్లై ఓవర్లు, లిఫ్ట్ ద్వారా ఆలయానికి చేరుకునే అవకాశం

### పరిశీలించిన ఇఓ, ఇంజనీరింగ్ అధికారులు




కొత్తగా దేవస్థానం రోడ్డు నిర్మించే స్వర్ణముఖి నదీ తీరం

**శ్రీకాళహస్తి,అక్టోబరు 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తులు సన్నిధివీది నుంచి నాలగవగేటు ద్వారా ఆల యానికి వస్తున్నారు. అయితే సన్నిధివీధిలో మాస్టర్ ప్లాన్ అమలు జరిగితే పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుంది. కాబట్టి ఇప్పటినుంచే ప్రత్యామ్నాయంను తిరుపతి ఆర్‌జెసి, శ్రీకాళహస్తీశ్వరాలయ ఇన్‌చార్జి కార్యనిర్వహాణాధికారి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పరిశీలిస్తున్నారు. గతం లో ఇఓగా భ్రమరాంబ ఉన్నపుడు పరిశీలించిన రహదారిని ఆదివారం ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇశ్రీనివాసులురెడ్డి వారి సహచరులతో కలసి స్వర్ణముఖి తీరం, భక్తకన్నప్ప కొండ, సన్నిధివీధుల్లో పరిశీలనలు జరిపారు. సన్నిధివీధికి ఇబ్బంది లేకుండా దళారుల బారిన భక్తులు పడకుండా సరాసరి ఆలయానికి వచ్చే విధంగా రూపకల్పన చేయాలని సూచించారు. ఈ నేపధ్యంలో జలవినాయకుని ఆలయం సమీపంలోని వంతెన దక్షిణాన స్వర్ణముఖి నదీ తీరాన పూర్వ కాలం ఆనకట్ట నిర్మించి ఉన్నారు. దాని పక్కన ఓ స్టార్ హోటల్ నిర్మించారు. ఈ ఆనకట్టపై నుంచి టూరిస్టుబస్టాండు వరకు ఆనకట్టపైనే 56 అడుగుల రోడ్డును నిర్మించాలని పరిశీలించారు. ఆనకట్ట వెంబడి సుమారు ఒక కిలో మీటర్‌కు పైగా అధికారులు నడచి పరిశీలించారు.

**ఫ్లై ఓవర్ నిర్మాణానికి ప్రతిపాదన:** శివం టు శివం రోడ్డు నిర్మాణం జరిగే బైపాస్ రోడ్డు నుంచి జలవినాయక ఆలయం సమీపంలోని వంతెన వరకు రోడ్డు వస్తుంది. అక్కడ నుంచి దక్షిణంవైపు రోడ్డు నిర్మించాలని అలా టూరిస్టుబస్టాండు వరకు తెచ్చి అక్కడ నుంచి ఫ్లైఓవర్ నిర్మాణానికి పరిశీలించారు. టూరిస్టుబస్టాండునుంచి కన్నప్ప కొండ మీదకు ఫ్లైఓవర్ నిర్మించి అక్కడ నుంచి త్రినేత్ర అతిధి గృహం వద్దకు ప్రత్యేకంగా లిఫ్ట్‌లు ఏర్పాటు చేయుటకు పరిశీలించారు. ఆలయం వద్ద నిత్యం దళారుల దందా ఆరోపణలు చోటు చేసుకున్నాయి. ఈ ఆరోపణలను పరిష్కరించుటకు ఫ్లైఓవర్ ఏర్పాటు చేస్తామని భరోసా ఇస్తున్నారు. ఇక వాహనాలు కొండపైకి మళ్ళించి అక్కడ వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ నుంచి దక్షిణ గోపురం నుంచి ఆలయంలోని వెళతారు. అయితే వివిఐపిలు మాత్రం నాలగవ గేటు నుంచే ప్రవేశిస్తారు. ఇలా రూపకల్పన చేస్తున్నారు. ఇక్కడ భక్తుల సదుపాయాలు, అలాగే విఐపిలకు అనుకూలంగా ఏర్పాట్లుపై దృష్టి సారించారు.

# దుర్గమ్మఆలయంలో 30న శ్రీ మహాలక్ష్మి యాగం

## వేదోక్తంగా సూర్యోపాసన





దాతల వద్ద నక్లెస్‌ను అందుకుంటున్న ఇఓ కెఎస్ రామారావు,రాష్ట్ర ఆర్థికశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి పీయూష్‌కుమార్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ఈనెల 30న ధనత్రయోదశి సందర్భంగా దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. రు.1000ల రుసుము గల ఈటికెట్లతో ఉదయం 8గంటలకు దంపతులు నూతన యాగశాలలో జరిగే ఈ యాగంలో పాల్గొనాలని తెలిపారు.

**దుర్గమ్మవారి సేవలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి:** దుర్గమ్మవారిని రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి పీయూష్‌కుమార్ తమ కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సందర్భంగా వేదోక్తంగా సూర్యోపాసన సేవలను అర్చకస్వాములు నిర్వహించారు. ఆదిత్యహృదయం, సూర్యాష్టకం, అరుణపారాయణం వంటి మంత్రోచ్ఛారణలతో స్వామివారికి పూజాదికాలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలను సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**దుర్గమ్మకు నెక్లెస్ కానుక:** బెజవాడ దుర్గమ్మవారి అలంకరణ నిమిత్తం విజయవాడకు చెందిన మురిగిపూడి వేంకటేశ్వరరావు, మరియు కుటుంబ సభ్యులు 22.5 గ్రాముల బరువైన బంగారు ఫ్యాన్సీ నెకె ్లస్‌ను ఆదివారం ఇఓ కెఎస్ రామారావు కు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**అలరించిన గానామృత నీరాజనం:** దుర్గమ్మవారి ఆలయంలో కళావేదికపై ఆదివారం హైదరాబాద్‌కు చెందిన వాగ్దేవి మ్యూజిక్ అకాడమి ఆచార్యులు నాదెళ్ళ సీతారత్నం తమ శిష్యబృందంతో కలిసి అందించిన గానామృత నీరాజనం భక్తులను అలరించింది.

జయజయవైష్ణవి, దుర్గాదేవి మాతా, హిమగిరి తనయే, ఎందుకయా సాంబ శివా తదితర కీర్తనలను హృద్యంగా ఆలపిస్తూ ఆహుతుల

# భక్తుల ఇలవేల్పు వాడపల్లి వెంకటేశ్వర స్వామి

## స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

### వాడపల్లి వెంకటేశ్వరస్వామి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** భక్తుల ఇలవేల్పే కాకుండా కోరిన కోర్కెలు తీర్చే ఏడు శనివారాల దేవుడు వాడపల్లి వెంకటేశ్వర స్వామి అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. వాడపల్లి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు అంగరంగ వైభవంగా స్వామి కళ్యాణోత్సవానికి సత్యానందరావు దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా అందరికీ ఉండాలని ఆకాంక్షిస్తు_న్నానని తెలిపారు.

అంగరంగ వైభ వంగా స్వామి బ్రహోత్సవాలు నిర్వహించడానికి కృషి చేసు_న్న నాయకులకు, దేవస్థానం అధి కారులకు సత్యానందరావు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెం కటరాజు, కాయ జగన్నాథం, ఏపుగంటి వెంకటే శ్వరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, మైగపుల గురవయ్య రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఆమ్రపాలి

## తెలంగాణ నుంచి ఏపి క్యాడర్‌కు వెళ్లిన ఐఏఎస్‌లకు పోస్టింగ్‌లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు27:** తెలంగాణ నుంచి ఇటీవల ఏపీ క్యాడర్‌కు వెళ్లిన ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ఆదివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. కాటా ఆమ్రపాలిని ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వీసీ ఎండీగా ప్రభుత్వం నియమించింది. ఏపీ టూరిజం సీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ జి.వాణిమోహన్‌ను బదిలీ చేసి జిఏడీ శాఖలో సర్వీసుల వ్యవహారాల శాఖ ముఖ్యకార్యదర్శిగా నియమించారు. ప్రస్తుతం ఆ బాధ్యతలు చూస్తున్న పోల భాస్కర్‌ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కార్మిక శాఖ ముఖ్యకార్యదర్శిగా వాణీ ప్రసాద్‌ను నియమిం చారు. కార్మిక శాఖ అదనపు బాధ్యతల నుంచి ఎం.ఎం.నాయక్‌ను రిలీవన చేశారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌గా వాకాటి కరుణను నియమించారు. జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్‌గా ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ నుంచి ఏపీ కేడర్‌కు వచ్చిన రోనాల్డ్ రోజ్‌కు పోస్టింగ్ ఇంకా దక్కలేదు.

# వరద సహాయనిధికి 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ కోటి విరాళం

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబును 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రవేట్ లిమిటెడ్ ఎండీ సంజయ్ గోయెంకా సంస్థ డైరెక్టర్ అశిష్: గోయెంకా ఆదివారం కలుపుకున్నారు.

ఇటీవల ఏపీలో వరద భీభత్సం సృష్టించిన నేపథ్యంలో వరదబాధితుల సహయార్థం వారు రూ.1కోటిని విరాళంగా చెక్ రూపంలో అందించారు.

చంద్రబాబు తన ఎక్స్ వేదికలోని ఖాతా తెలియజేసారు. 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రవేట్ లిమిటెడ్ సంస్ద పామాయిల్ శుద్దిరంగంలో అగ్రగామి కంపెనీగా ఉందని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ సౌకర్యం తో రూ.300కోట్లు పెట్టుబడి పెట్టెందుకు సిద్దంగా ఉన్నారని, తద్వారా రాష్టంలో తమ వ్యాపార విస్తరణకు ఆసక్తి చూపిస్తున్నారని వివరించారు.



ఏపీ సీఎం చంద్రబాబు వరద సహయనిదికి కోటి విరాళం 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రవేట్ లిమిటెడ్ కోటి విరాళం అందిస్తున్న దృశ్యం

# కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత ఇంద్రసేన్‌రెడ్డి కన్నుమూత



**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో తీవ్రవిషాదం చోటు చేసుకుంది. ఆపార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఎస్.ఇంద్రసేన్‌రెడ్డి(81) కన్ను మూశారు. ఆయనకు భార్య అరుణ, కుమారుడు డాక్టర్ వెంకటప్రసాద్‌రెడ్డి, కుమార్తె డాక్టర్ అంజన ఉన్నారు. గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పరి స్థితి విషమించి ఆదివారం మధ్యాహ్నం సోమాజిగూడలోని ఓ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ఈ విష యాన్ని కుటుంబసభ్యులు ప్రకటించారు. గతంలో ఎమ్మెల్సీగా పనిచేసిన ఇంద్ర సేనారెడ్డికి ఇందిరాగాంధీ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా ఎన్నికై అనంతరం కాంగ్రెస్ పార్టీలో పలు కీలక పదవులు నిర్వహిస్తూ తుదిశ్వాస వరకు ఆపార్టీలో కొనసాగారు. ఆయన యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఎపి కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుగా, ప్రధాన కార్యదర్శిగా, ఎఐసిసి మెంబర్‌గా, ఎపి స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్‌గా, ఎపిఐడిసి చైర్మన్‌గా పలు బాధ్యతలు నిర్వహించారు. కాగా ఇంద్రసేనారెడ్డి మరణవార్త తెలిసిన కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు సంతాపం ప్రకటించారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఇంద్రసేనారెడ్డి అంత్యక్రియలు మంగళవారం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో నిర్వహించనున్నట్లు ఆయన సోదరుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎస్.హరినాధ్‌రెడ్డి తెలిపారు. అంతకు ముందు నల్లకుంటలోని ఆయన స్వగృహంలో ఉదయం 8గంటలకు ఆయన భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం అయన అంతిమయాత్ర మహాప్రస్థానం వరకు కొనసాగనుంది.

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిపిన ప్రఖ్యాత తమిళ దర్శకుడు,నటుడు

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను తమిళ నటుడు, దర్శకుడు, నిర్మాత పార్ధిబన్ ఆదివారం జనసేన కార్యాలయంలో కలుసుకున్నారు. వ్యక్తిగతంగా పార్ధిబన్‌కు పవన్ అభిమాని, సన్నిహితుడు, విజయవాడకు తరచు వివిధ పనులపై వచ్చే పార్ధిబన్ పవన్ తన మజిలీ కార్యాలయంలో ఉన్నారని తెలిసి, అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పార్ధిబన్‌ను పవన్ కల్యాణ్‌ను ఘనంగా సత్కరించారు. పలు జ్ఞాపికలు బహుకరించారు. పార్ధిబన్ కుడా పవన్‌కు జ్ఞాపికను అందించారు. అంతే కాకుండా తన ముఖ చిత్రంతో కూడిన ఓ పుస్తకాన్ని కుడా బహుకరించారు. ఈ బేటీకి సంబంధించిన ఫోటోలను జనసేన సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది.



తూర్పు గోదావరి, కాకినాడ
డా. బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ
వార్త
సోమవారం, 28 సెప్టెంబరు 2024


# ఘనంగా అన్నసమారాధన






**రావులపాలెం, అక్టోబరు 27 ప్రభాతవార్త:**
కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా పేరు గాంచిన ఈతకోట జాతీయ రహదారి చెంతనే వేంచేసియున్న శ్రీ కనక దుర్గమ్మవారి ఆలయం వద్ద ఆదివారం అన్న సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విజయ దశమి పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో వందలాదిగా భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ చైర్మన్ వెలుగట్ల రామకృష్ణ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు, చిన్నారులు, యువకులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించారు.

# పిఆర్ ఇంజినీర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



**అమలాపురం, అక్టోబరు27 ప్రభాతవార్త :**
పంచాయతీ రాజ్ ఇంజినీర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్ అండ్ బి మీటింగ్ హాలు నందు పంచాయతీ రాజ్ డిప్లొమా ఇంజనీర్ల అసోసియేషన్ సమావేశం లో అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యవర్గ ఎన్నిక జరిగింది. యీ కార్యక్రమంకు ఇంజినీర్స్ అసోసియేషన్ సెక్రటరీ కె రమేష్ ఎన్నికల అధికారిగా వ్యవహారించారు. రాష్ట్ర అధ్యక్షులు కె. రవీంద్ర ముఖ్య అతిధిగా ఈసాధారణ సమావేశానికి హాజరయ్యి ఇంజినీర్స్ సిసి రోడ్ల ను నాణ్యత తో ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సహాయంతో నిర్మించాలని కోరారు. ప్రభుత్వం 50శాతం ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలనీ కోరారు. పరిశీలకుడుగా ఫైనాన్స్ సెక్రటరీ మురళి వ్యవహారించారు. నూతన ప్రెసిడెంట్‌గా డి వీరభద్ర రావు, జనరల్ సెక్రటరీ వి. రమేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పిఎస్ రాజకుమార్, కోశాధికారి ఎంఎస్ఎల్ సంధ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణలకు స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్యం రాంబాబు శుభాకాంక్షలు అందజేశారు. జిల్లాలోని పిఆర్ డిప్లొమా ఇంజనీర్ల ఈ సమావేశం ఏర్పాటు చేసారు.

# పంచామృతాలతో తిరుమంజన సేవ



**మామిడికుదురు, అక్టోబర్27 ప్రభాతవార్త :**
అప్పనపల్లి శ్రీబాల బాలాజీ ఆలయంలో రెండవ రోజు ఆదివారం పవిత్రోత్సవాల పూజలు వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున చతుర స్నానాలతో ప్రారంభమైన పవిత్రోత్సవాల్లో అగ్ని ప్రతిష్టాపన, పవిత్రా రోహణ పూజలను శాస్త్రోక్తంగా ఘనంగా జరిపించారు. బాలబాలాజీ స్వామి వారితో పాటు పద్మావతి దేవి, ఆండాళ్ తాయార్, అమ్మవార్లకు 27 కలశాలతో పంచామృతాలు, సుగంధద్రవ్యాలు 11రకాల ఫల రసాలు ఉద్గ జలాలతో నిర్వహించిన స్నపన తిరుమంజన సేవ కనుల పండుగలా జరిగింది. వేద మంత్రాలు, భక్తుల గోవింద నామ స్మరణల మధ్య కార్య క్రమం కమనీయంగా సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆద్యా త్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం.సత్య నారాయణ రాజు ఆధ్వర్యంలో శ్రీమాన్ త్రిదండి శ్రీమన్నారాయణ చినజియర్ స్వామి వారి శిష్య బృందం, గుడివాడకు చెందిన చలమచర్ల మురళీకృష్ణమాచార్యులు అర్చకత్వంలో పూజా కార్యక్రమాలు వైభవోపేతంగా జరిగాయి.

నేడు పోలీస్ అమరవీరుల సంస్మరనార్ధం

# మెగా రక్తదాన శిబిరం






**పెద్దాపురం, అక్టోబర్ 27: ప్రభాతవార్త:**
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పెద్దాపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో సోమవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పెద్దాపురం ఎస్ఐ మౌలిక తెలిపారు. పెద్దాపురం పట్టణంలో గల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరుగుతుందన్నారు పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని పట్నంలో వివిధ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించమన్నారు రక్తదాన శిబిరంలో పెద్దాపురం సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది యువకులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# లూటుకుర్రు టీడీపీ సభ్యత్వ నమోదు



**మామిడికుదురు, అక్టోబర్ 27 ప్రభాతవార్త :**
మామిడికుదురు మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రెండవరోజు ఆదివారం లూటుకుర్రు గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నామన రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాంబాబు మాట్లాడుతూ రూ.100తో టీడీపీ సభ్యత్వం తీసుకుంటే సభ్యత్వం తీసుకున్న కార్యకర్తకు ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే రూ.5 లక్షలు పార్టీ తరపున ఇవ్వడంతో పాటు మట్టి ఖర్చుల నిమిత్తం స్థానిక నాయకులు వెంటనే రూ.10 వేలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోనం బాబు, చుట్టుగుల్ల కిషోర్, వర్దినేని వెంకట రామయ్య, నామన వెంకటేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలి నడకన శబరిమలైకి



**సీతానగరం అక్టోబర్ 27 ప్రభాతవార్త**
మండలంలో ముగ్గళ్ళ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి భక్తులు కాలి నడకన శబరిమలకు వెళ్లారు. ఈ నెల 28వ తేదీన ముగ్గళ్ళ నుంచీ బైలుదేరినారు. గుర్రాల స్వామి, బత్తిన శ్రీను, బొందు బాను, దూలం రమణ, ఉమ్మిడి బులిరాజు స్వాములు పాదయాత్రగా వెళ్తున్నారు. స్వామి మాట్లాడుతూ ఈ రోజున చిత్తూరు జిల్లా దాటినట్లు మరో నెల రోజులు పాదయాత్ర చేసి స్వామి సన్నిధికి చేరుకుంటామని ప్రతీ రోజూ సుమారు 30కిలోమీటర్లు పాద యాత్ర చేస్తున్నామని అన్నారు.

# సభ్యత్వ నమోదు పార్టీ కార్యకర్తలకు భరోసా



**కాకినాడ రూరల్ అక్టోబరు 27 (ప్రభాతవార్త):**
తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్తల కుటుంబానికి భరోసా లభిస్తుందని మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, కాకినాడ రూరల్ ఎన్నికల సమన్వయకర్త వెంకటేశ్వరరావులు పేర్కొన్నారు. శరవారం కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదును నులుకుర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చిక్కాల మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి జరిగే పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. రూ.100 సభ్యత్వ రుసుంతో కార్యకర్తతోపాటు వారి కుటుంబానికి భరోసా, భద్రత ఉంటుందని చెప్పారు. క్లస్టర్, యూనిట్, బూత్, డివిజన్ స్థాయిలో సభ్యత్వ నమోదును అత్యధికంగా చేసి, జిల్లాలోనే ప్ర థమస్థానంలో ఉంచాలని నులుకుర్తి వెంకటేశ్వర్రావు కోరారు. గతంలో ప్రమాద బీమా రూ.2లక్షలు ఉండేదని, అయితే దానిని రూ.5లక్షలకు పెంచారని వెల్లడించారు. ప్రమాదవశాత్తు మరణిస్తే తక్షణం మట్టి ఖర్చుల కింద రూ.10వేలు అందించడంతోపాటు కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని వివరించారు. రూ.లక్ష చెల్లిస్తే శాశ్వత సభ్యత్వం ఉంటుందని, దేశంలో ఏ పార్టీకి లేని విధంగా కార్యకర్తలకు, నమ్మినవారికి అండగా ఉండే విధంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ చొరవ చూపారని చెప్పారు. పార్టీలో పదవులు కేటాయింపు, ఇతర అంశాల్లో ప్రాధాన్యత ఉండా లంటే సభ్యత్వ నమోదు తప్పనిసరని వారు పేర్కొన్నారు. కావున సభ్యత్వ నమోదులో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టీడీపీ కరప మండల అధ్యక్షులు దేవు వెంకటేశ్వరరావు, నాయకులు మాసుమేను గంగయ్య, దమ్ము నూకరాజు, కోనాల కృష్ణ, ముగ్గళ్ల బాబురావు, కొండా వినాయక్, మల్లంపల్లి నారాయణ, దుక్కిన సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మరిడమ్మ అమ్మవారికి అష్టోత్తర అర్చన





**పెద్దాపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త:**
పెద్దాపురం పట్టణంలో వేంచేసి ఉన్న మరిడమ్మ అమ్మవారికి మఖ నక్షత్రం సందర్భంగా ఆదివారం అష్టోత్తర అర్చన పూజలు నిర్వహించారు. స్వర్ణ, వెండి పుష్పాల కలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వగా, పట్టణానికి చెందిన మహిళా సంఘ సభ్యులు అష్టోత్తర అర్చన పారాయణం చేశారు. అనంతరం భక్తులకు ఆలయ పరిపాలనధికారి సహాయ కమిషనర్ విజయలక్ష్మి ప్రసాద వితరణ చేశారు. ఆలయ పౌండర్ ట్రస్ట్ చింతపల్లి బ్రహ్మాజీ, పురోహితులు, భక్తులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసులు పునఃవిచారణ చేయాలి

## విస్తృత దళిత సంఘాల ఐక్య వేదిక డిమాండ్



**అమలాపురం, అక్టోబరు27 ప్రభాతవార్త :**
రఘు రామకృష్ణంరాజు, జేత్వాని కేసులు మాదిరిగానే దళితులపై గత ప్రభుత్వం నమోదు చేసిన సంచలన హత్యలు, కేసులు కూడా పునర్విచారణ చేయాల్సిందే నని విదసం ఐక్య వేదిక (విస్తృత దళిత సంఘాల ఐక్య వేదిక) రాష్ట్ర సమితి సమన్వయ కర్త డాక్టర్ బూసి వెంకటరావు డిమాండ్ చేశారు. అమలాపురంలో జరిగిన విదసం రాష్ట్ర సమితి సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసి కేసుల ముఖ్య మంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని వెంకటరావు తెలిపారు. సభకు ముందు బాధితుల కుటంబ సభ్యులు కోడి కత్తి శ్రీను, తల్లి జనపల్లి సావిత్రమ్మ, అన్న సుబ్బరాజు, అనంత బాబు చేతిలో హత్యకు బలైన వీధి సుబ్రమణ్యం తల్లి నూక రత్నం, సత్య నారాయణ, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చేతిలో శిరోముండనం భాదితులు దడాల వెంకట రత్నం,పట్టాభి, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి భాదితులు వాసు,విజయ కుమార్,బెనర్ల తో ప్రదర్శన చేసారు. అనంతరం వేంకట రావు మాట్లాడుతూ కోడి కత్తి కేసు ఇప్పటికి ఆరేళ్ళని శ్రీను కు విదసం అండగా నిలబడి, జగన్ తో కలబడి పోరాడి బయటకు తెచ్చామని అన్నారు. ఎన్ ఐ ఎ దర్యాప్తు లో టెర్రరిస్టు, ప్రత్యర్థి రాజకీయ కుట్ర లేదని స్పష్టం చేసినందున కేసును ఎన్ ఐ ఎ అక్టు క్లాజ్ నెం 7 బి ప్రకారం ఏపి పోలీసుకు బదిలీ చేయ వచ్చున్నారు. శ్రీను తల్లి సావిత్రి మాట్లాడుతూ నా కొడుకును జగన్ ఐదేళ్లు జైల్లో పెట్టారనీ మాకు చంద్రబాబు ఇచ్చిన హామీకి అనుగుణంగా సహాయం చేసి కేసు ఏపి పోలిసులు విచారణ చేయాలని కొరారు. కాకినాడ వీధి సుబ్రమణ్యం కేసుపై పిట్టా వర ప్రసాద్ మాట్లాడుతూ జగన్ మద్దతు తోనే అనంతబాబు కి బెయిల్ వచ్చిందని ఆరోపించారు. బెయిల్ పొందిన నేరస్తుడు సమాజాన్ని చాలెంజ్ చేస్తున్నాడనీ ఈ బెయిల్ రద్దు కోరుతూ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటీషన్ వేయాలనీ డిమాండ్ చేశారు. సుబ్రమణ్యం తల్లి నూక రత్నం ఏడుస్తూ నా కొడుకు హత్యలో అనంత బాబు భార్య, ఇతరులు ఉన్నారని కోర్టులో మెమో వేయాలని మా కుటుంబానికి కొంత ప్రత్యేక పునరుజ్జీవ సహాయం అందించి, కేసును పునస్సమీక్ష చేయాలని కోరారు. వెంకటాయి పాలెం శిరోమండనం కేసుపై గుబ్బల శ్రీను, మాట్లాడుతూ తోట త్రిమూర్తులు దోషి అని నిర్ధారణ అయిందనీ మూడేళ్లు పైబడి శిక్ష పడాల్సిన ఈ కేసులో కోర్టు కేవలం 18 నెలలు శిక్ష మాత్రమే విధించిందని శ్రీనివాస్ అన్నారు. ఈ శిక్షను కూడా రద్దు చేయాలని ముద్దాయి హైకోర్టులో అప్పీల్ చేశాడని ఈ రోజు బెయిల్‌పై వుండి కేసు నుండి తప్పించు కునేందుకు జనసేనలోకి దూకే ప్రయత్నంలో ఉన్నాడన్నారు. తోట అప్పీల్‌పై ప్రభుత్వం క్రాస్ అప్పీల్ వేయాల్సి ఉండగా జగన్ వేయనివ్వలేదని నేటి ప్రభుత్వం తక్షణమే ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పై క్రాస్ అప్పీల్ వేసి శిక్షను పునఃసమీక్ష చేయాలని కోరారు. గోపాలపురం హెూటల్లో పేపరు ప్లేట్లుపై అంబేద్కర్ బొమ్మ వేసిన కేసుపై వాసు మాట్లాడుతూ హెూటల్ యజమానిపై పోలీసులకు పిర్యాదు చేయడానికి వెళ్ళిన దళిత యువకులపై అప్పటి ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు 120బి సెక్షన్ తో కేసు పెట్టీ 15రోజులు రేమాండ్ కి పంపారని ఆరోపించారు. అంబేద్కర్ను అవమానించిన రెడ్డి కి పోలిస్ ఊడిగం చేసిందని నిందితుడు కక్ష సాధింపుతో మా బిడ్డల పై తప్పుడు కేసులు పెట్టించాడన్నారు. దీనిపై ప్రభుత్వం విచారణ జరపాలని కోరారు. రేవు తిరుపతి రావు అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో విదసం నాయకులు ఓంకార్, ప్రసాద్, కోనసీమ జిల్లా దళిత సంఘాల ఐక్య వేదిక నాయకులు జంగా బాబూరావు, ఇసుకుపట్ల రఘుబాబు, రాజమని, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



జగ్గంపేట గండేపల్లి అక్టోబర్ 27 (ప్రభాతవార్త):

## సీఐ వై.ఆర్.కె. శ్రీనివాస్

జగ్గంపేట పోలీస్ స్టేషన్ వద్ద ఆదివారం ఉదయం ట్రాన్ జెండర్స్ కు జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట సర్కిల్ పరిధిలోని గండేపల్లి మండలం మురారి వద్ద నుంచి జగ్గంపేట మండలం,కిర్లంపూడి మండలం సోమవారం గ్రామం వరకు ఉన్నటువంటి ట్రాన్ జెండర్స్ జాతీయ రహదారిని ఆనుకుని ఏ విధమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడరాదని హెచ్చరించారు. ముఖ్యంగా పెళ్లిళ్లు, ఫంక్షన్ల వద్దకు వెళ్లి అధిక స్థాయిలో డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయరాదన్నారు. పెళ్లిలో ఫంక్షన్ల వద్ద గలాటా సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ప్రభుత్వం మీకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో వేరే వృత్తులు చేపట్టి మీ యొక్క కుటుంబ పోషణ నిమిత్తం ఉపాధిని కల్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో

# రూ. 5 లక్షల ప్రమాద బీమా



**కొత్తపేట అక్టోబర్ 27, ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకుంటే పార్టీ రూ 5 లక్షల ప్రమాద బీమా భరోసా కల్పిస్తుందని టిడిపి మండల శాఖ అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాస్ అన్నారు. టిడిపి సిద్ధాంతాలు పేద సామాన్య ప్రజలకు ఎంత గానో ఉపయోగ పడతాయని అవి నచ్చే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారని కంఠం శెట్టి అన్నారు. రూ 100తో సభ్యత్వం తీసుకుంటే రూ 5 లక్షల ప్రమాద బీమా తో పాటు సాధారణ మరణానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 10,000 పార్టీ కల్పిస్తుందని కంఠం శెట్టి తెలిపారు. కొత్తపేట మండలంలో పార్టీ సభ్యత్వం ఎక్కువగా జరిగేటట్లు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నానాజీ శ్రీకారం

## స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, పార్కుల నిర్మాణానికి కోరమండల్ సిఎస్ఆర్ నిధులు



**కాకినాడ రూరల్, అక్టోబర్ 27(ప్రభాతవార్త):**
కాకినాడ రూరల్ మండలం వాకలపూడి వినాయ క రామకృష్ణ నగర్‌లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మె ల్యే నానాజీ శ్రీకారంచుట్టారు. స్థానిక కోరమాండల్ ఎరువుల కర్మాగారం సి ఎస్ ఆర్ నిధులతో నూతన పార్కు నిర్మాణం, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కొరకు ఎంఎల్ఏ నానాజీ భూమి పూజ చేశారు. మండలం లోని పలు అభివృద్ధి పనులు సహకరిస్తూ ప్రజలకు ఆనందాన్ని, ఆహ్లాదకరమైన జీవితాన్ని అందించాలనే లక్ష్యంతో పార్కు నిర్మాణానికి ముందుకు వచ్చిన కోరమాండల్ ఎరువుల కర్మాగారం యాజమాన్యానికి ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రత్యేక అభినందనలు తెలి పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం తరపు న పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ యూనిట్ హెడ్ శ్రీనివాసరావు, జి ఎమ్ హెచ్‌ఆర్ పద్మనాభం, హెచ్ ఆర్ వంశీకృష్ణ , జనసేన పార్టీ నాయకులు కరెడ్ల గోవిందు, సలాది శీను బాబు, జీను శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పాండురంగారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం



**జగ్గంపేట/గండేపల్లి అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**
జగ్గంపేట కాపు కళ్యాణ మండపం వద్ద సీతానగరంలో నిర్మాణం అవుతున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి, జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) 20 వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులు కుదప సురేష్,సింగం ఫణీంద్ర, సందల శివలకు అందించారు. ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నవంబర్ 17వ తేదీ జగ్గంపేట మండలం సీతానగరంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం జరుగుతుందని ఆలయ నిర్మాణంలో కొత్త కొండబాబు 20వేల రూపాయలు విరాళం అందించి తోడ్పాటుని ఇచ్చారని నవంబర్ 17వ తేదీ 11 గంటల నుండి మహా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం,రేఖా బుల్లిరాజు, తోలేటి సూర్యనారాయణ, ఉప్పలపాటి బుల్లబ్బులు, ఉదయ భాస్కర్ చౌదరి, నీలం చక్రధర్ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆక్రమణను అధికారులే ఆపాలి

## క్రైస్తవ సమాధుల స్థలాన్ని ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**పిఠాపురం, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**
అక్రమంగా క్రైస్తవ సమాధుల స్థలాన్ని ఆక్రమణను అధికారం యంత్రాంగం అడ్డుకట్ట వేయాలని పిఠాపురం ఆంధ్ర బాప్టిస్ట్ చర్చ్ సెమెట్రీ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఆదివారం స్థానిక చర్చ్ సెంటర్లో క్రైస్తవులందరూ ఏకమై ప్రార్థనలు ముగించుకుని ఆక్రమణదారులకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సెమిట్రీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత బుధవారం కావాలనే కొందరు ఏబీసీ చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సమాధుల పర్యవేక్షణ, పరిరక్షణ ఉండకూడదనే దురుద్దేశంతో తాళాలు పగలగొట్టారన్నారు. దానిపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వాపోయారు. 100 సంవత్సరాలకు పైబడి ఆంధ్ర బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో క్రైస్తవ సమాధుల నిర్వహణ జరుగుతుందన్నారు. గత నాలుగు రోజులుగా ఉన్నతాధికారులకు మొరపెట్టుకుంటున్న పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కావాలనే కొందరు కబ్జాదారులు క్రైస్తవుల స్మశాన స్థలాన్ని కూడా ఆక్రమించాలనుకోవడం దారుణమని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు. క్రైస్తవుల సమాధుల స్థలాన్ని ఆక్రమించాలని చూసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

### ఎవరనేది రెవెన్యూ అధికారులు చెబుతారు

గత నాలుగు రోజులుగా క్రైస్తవుల సమాధి స్థలాల ఆక్రమణ వివాదం చిలికి చిలికి గాలి వానలా ముదిరి పాకానపడి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి చేరింది. దీంతో ఆదివారం సెమిట్రీ కమిటీ ఆధ్వర్యంలో స్మశాన స్థల ఆక్రమణ కోసం క్రైస్తవులు నిర్వహించిన ఆందోళనతో జిల్లా అధికారులు స్పందించారు. రోడ్డుపై బైఠాయింపు ఆందోళన చేయడంతో నిరసనలు వద్దు ఆందోళన చేపట్ట వద్దంటూ పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసరావు క్రైస్తవ మత పెద్దలు, సంఘ కాపర్లతో నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. నిజానిజాలు వాస్తవ పరిస్థితులను నిగ్గు తేల్చాల్సిందే రెవెన్యూ అధికారులేనని సంబంధిత దస్త్రాలు ఉంటే అధికారులకు సమర్పించాలని సూచించారు. దీనిపై జిల్లా అధికారులు వివరణ కోరినట్లు సిఐ తెలిపారు. ప్రస్తుతానికి స్మశాన స్థల నిర్వహణ, తాళాలు బాధ్యత రెవెన్యూ అధికారులు చూసుకోవాలని చెబుతామన్నారు. వివాదాలకు తావివ్వకుండా సంయమనం పాటించాలని రికార్డు ఆధారంగా ఎవరిదైతే వారికి రెవెన్యూ అధికారులు అప్ప చెప్పడం జరుగుతుందన్నారు.

# కార్తీకంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

## విస్తరించనున్న సేవా కార్యక్రమాలు



**శంకవరం అక్టోబర్ 27 ప్రభాత వార్త**

పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్న సాయి ప్రియ సేవా సమితి ద్వారా సేవా కార్యక్రమాలను పలు మండలాల్లో విస్తరించనున్నామని, సాయి ప్రియ సేవ సమితి గౌరవ అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసరావు పేర్కొన్నారు. శంకవరం మండలం కత్తిపూడి లో గల ఆయన స్వగృహంలో ఆదివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల క్రితం సంస్థను ప్రారంభించి పిఠాపురం నియోజకవర్గంలో గల మండలాల్లో సేవా కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. దుర్గాడ లో స్మశాన అభివృద్ధి, డ్రైనేజీ ఏర్పాటు పిఠాపురం సంత మార్కెట్లో ప్రతి శనివారం అన్నదాన కేంద్రం, నిరుపేదలకు ప్రతినెల కిరణా సరుకులతో పాటు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు .వైద్య పరంగా అవసరమైన పేదలకు వైద్య సేవలు అందిస్తూ తమ సంస్థ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో రక్తాన్ని కూడా అందించడం జరుగుతుందన్నారు. కుల ,మత వర్గ బేధాలు లేకుండా పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి తమ సంస్థ ద్వారా సేవనందిస్తూ, ప్రజల ఆదరాభిమానాలు పొందామన్నారు. త్వరలో శంఖవరం, రౌతులపూడి ,తొండంగి మండలాల్లో తమ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు అందిస్తామని పేర్కొన్నారు. సంస్థ ద్వారా ఖర్చు పెట్టే ప్రతి రూపాయి తన సంపాదనుండే ఖర్చు పెడుతున్నానని, పేదలకు నిరాశ్యులకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతోనే ఈ కార్యక్రమాలు చేపడుతున్నను అని అన్నారు. సంస్థ కార్యదర్శి మేకల కృష్ణ మాట్లాడుతూ సంస్థ ద్వారా నిరుపేదలకు న్యాయ పరమైన సేవలు విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నామని, పేద ప్రజలకు సేవలు అందించాలని లక్ష్యంతో ఏర్పా టు చేసిన తమ సంస్థకు నిరుపేదల ఇబ్బందులు ఏమైనా ఉంటే తెలియ పరచాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఎలెక్ట్ 2025 గవర్నర్‌గా తోలేటి




**జగ్గంపేట/గండేపల్లి అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**

స్థానిక యు.టి.యఫ్.హెూం నందు వాకర్స్ డిస్ట్రిక్ట్ 103 గవర్నర్ చదరం శివాజీ అధ్యక్షతన 3వ జిల్లా క్యాబినెట్ సమావేశం జరిగింది. సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు డాక్టర్ పి.యస్. వర్మ మాట్లాడుతూ మన డిస్ట్రిక్ట్ 103 లో జగ్గంపేట క్లబ్ నుంచి తోలేటి సూర్యనారాయణ ఎలెక్ట్ 2025 గవర్నర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. డిసెంబర్ 28,29 శని,ఆది వారాల్లో రెండు రోజులు పాటు. శ్రీ కన్వెన్షన్ ఏలూరులో జరుగు తుందని దానికి మన జిల్లా నుండి ఎన్నికైన వారంతా డెలిగేట్ ఫీజు రు1600లు చెల్లించి పాల్గొనాలని తెలిపారు. జిల్లా క్యాబినెట్ సెక్రటరీ కుందం సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా క్యాబినెట్ సమావేశం నవంబర్ 10 తేదీ న మర్చెంట్ అసోసియేషన్ తుని లో జరుగుతుందని ఎక్కువ మంది వచ్చి జయప్రదం చేయాలని కోరారు. జగ్గంపేట వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షుడు ముమ్మిడివరపు సురేష్ ఈ సంవత్సరం క్లబ్ నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు.మాజీ జిల్లా గవర్నర్ కొత్త కొండ బాబు మాట్లాడుతూ 1986 జగ్గంపేట లో క్లబ్ ఏర్పాటు చేసి నేనే వ్యవస్థాపక అధ్యక్షులు గా కొనసాగానని నాటి నుండి నేటి వరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగేంద్ర బాబు మాట్లాడుతూ ప్రతి నెలా కార్యక్రమాలు నిర్వహించి రిపోర్టులు గవర్నర్ ఇంటర్నేషనల్‌కు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సప్పా నాగేశ్వరరావు, మాజీ గవర్నర్లు పచ్చికోళ్ళ శ్రీనివాసరావు, యం.భాస్కరరావు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క స్వయ విహారం 15 పశువులకు గాయాలు



**అమలాపురం రూరల్ అక్టోబర్ 27, ప్రభాతవార్త**

అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామపంచాయతీ పరిధిలో పిచ్చికుక్క స్వయ విహారం చేసి 15 పశువులకు గాయాలపాలు చేసింది. కొమరగిరిపట్నం గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. నిత్యం అనేకమంది వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తున్నారు. గ్రామ ప్రజలు పిచ్చికుక్కను పట్టుకుని చంపేశారని తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ పిచ్చికుక్క వివిధ విధి కుక్కల్ని కలిసిందని అవి కూడా పిచ్చి కుక్కలుగా తయారవుతాయని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### ఎమ్మెల్యే సత్య ప్రభ
### ఏర్పాట్లపై వివిధ విభాగాలతో సమీక్ష





**అన్నవరం అక్టోబర్ 27 ప్రభాతవార్త**

పవిత్ర కార్తీక మాసం పరిష్కరించుకుని సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు మెరిగైన సౌకర్యాలు కల్పించాలని పత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు.శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా చేపట్టవలసిన ఏర్పాట్లపై ప్రకాష్ సదన్ లో చైర్మెన్ ఐ వి రోహిత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈవో రామచంద్ర మోహన్ మాట్లాడుతూ నవంబరు ఒకటి న ఆకాశ దీప ప్రారంభంతో కార్తీకమాసం ప్రారంభమవుతుందని, నవంబర్ 13 కార్తీక శుద్ధ ద్వాదశి రోజున ఉదయం ఎనిమిది గంటలకు సుబ్బరాయపురం నుండి సత్య జ్యోతి ఊరేగింపుగా తీసుకొచ్చి సాయంత్రం ఐదున్నరకు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పంపా నది ఒడ్డుకు తీసుకొచ్చి తులసీదాత్రి పూజ నిర్వహించి అనంతరం స్వామి అమ్మవార్లు పంపా సరోవరంలో నౌక విహారం నిర్వహిస్తామన్నారు నవంబర్ 15 కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని స్వామి అమ్మవారి పల్లకి గిరిప్రదక్షిణ ఉదయం 7 గంటలకు తొలి పావంచాల నుండి ప్రారంభమవుతుందని మధ్యాహ్నం రెండు గంటలకు సత్య రధం తొలి పావంచాల వద్ద నుండి ప్రారంభమై 6 గంటలకు పంపా తీరాన పంపా హారతి తో ముగుస్తుంది అన్నారు సాయంత్రం జ్వాలా తోరణం పంచ హారతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు అక్టోబర్ 27న సత్య దీక్షల ప్రారంభమై నవంబర్ 23 తో సత్య దీక్షల విరమణ నిర్వహిస్తారని ఆయన తెలిపారు పర్వదినాల్లో ఒంటిగంట నుండి దర్శనాలు రెండు గంటల నుండి వ్రతాల ప్రారంభమవుతాయని అన్ని విభాగాల్లో 1940 మంది దంపతులు ఒకేసారి వ్రతాలు చేసుకునేలా ఏర్పాట్లు చేపట్టమన్నారు కార్తీక పౌర్ణమి రోజు రెండు లక్షల మంది వస్తారని భావిస్తున్నామని గత ఏడాది 1,50,000 మంది వచ్చారని 12 స్టాల్ ద్వారా త్రాగునీరు ఫ్రూట్స్ అందిస్తామన్నారు భక్తులకు ఇబ్బందులు లేకుండా అదనపు మరుగుదొడ్లు 10 టాటా మ్యాజిక్కులు ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి స్వామివారి కార్యక్రమాలను దిగ్విజయం అయ్యేలా చూడాలని కోరారు ముందుగా దేవస్థానం నూతనంగా కొనుగోలు చేసిన రెండు బస్సులను ఆమె ప్రారంభించారు అనంతరం ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి దర్శనానంతరం వేద ఆశీర్వాదం అందించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

## మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దు



**కోనసీమ బ్యూరో, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

దళారులు, మధ్యవ ర్తులను నమ్ముకొని మోస పోకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న కనీసం మద్దతు ధరకు విక్రయించుకొని ఆదాయాన్ని ఆర్జించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా ఓ ఆదివారం ఒక ప్రకటన లో రైతులకు సూచించారు. జిల్లాలో నవంబర్ 6 వ తేదీ నుండి రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు 370 కేంద్రాలు ప్రారంభించడం జరుగు తుందన్నారు. ఖరిఫ్ 2024-25 రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలు కల్పించాలనే లక్ష్యంతో ధాన్యం సేకరణలో నాణ్యత ప్రమాణాలకు లోబడి వున్న ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించడం జరుగు తుందన్నారు. గతంలో ఉన్న రాండమైజేషన్ ప్రస్తుతం లేదని రైతు తమకు ఇష్టం వచ్చిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించుకుని విక్రయిం చుకునే వెసులుబాటు ఉందన్నారు. కనీస మద్దతు ధరలు ప్రస్తుత ఖరీఫ్ లో సాధారణ రకం క్వింటాల్ ధాన్యానికి రూ.2300లు, 75 కేజీల ధాన్యానికి రూ.1725లు. గ్రేడ్ ఏ రకం క్వింటాల్ ధాన్యం రూ.2320లు, 75 కేజీల ధాన్యానికి రూ. 1740లు గా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిం దన్నారు. ధాన్యం కొను గోలు చేసే సమయంలో ప్రతి దశ లోను(ఐదు సార్లు) రైతుల మొబైల్ ఫోన్లకు సంక్షిప్త సందేశా లు పంపించడంతో పాటు గా ధాన్యాన్ని ప్రభుత్వాని కి విక్రయించదలచిన తేది, సమయంతో కూడి న కూపన్ రైతుకు అందజేయబడుతుందన్నారు. నిర్దేశించిన తేదిన సాంకేతిక నిపుణుడు రైతు కల్లం వద్దకు వచ్చి ధాన్యం నమూనాలను సేకరించి, కేంద్ర ప్రభుత్వం వారు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను విశ్లేషిం చడం జరుగుతుందని ఆయన అన్నారు. నాణ్యత ప్రమాణాలకులో బడి ఉన్నట్లయితే సదరు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుంద న్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన రైతు, లేదా నామిని నుంచి బయోమెట్రిక్ వేలి ముద్రలు తీసుకోవడం జరుగుతుందని, ధాన్యం వివరాలతో కూడిన రశీదు రైతుకు అందచేయబడుతుందన్నారు.

ఈ వివరాలు అన్ని సమాచారం రూపంలో రైతు చరవాణికి సందేశం పంపబడుతుందన్నారు. సేకరించిన ధాన్యాన్ని రైతు కోరిన రైస్ మిల్లుకు జిపిఎస్ కోఆర్డినేట్స్ తో కూడిన వాహనాలలో రవాణా చేయబడుతుందన్నారు. స్వీకరించిన ధాన్యం యొక్క వివరాలు నేరుగా రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి పంప బడుతుందని అక్కడ నుంచే రైతు ఆధార్కు లింక్ అయిన బ్యాంకు ఖాతాకు నేరుగా సొమ్ము జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు బహిరంగ మార్కెట్లో తాము పండించిన ధాన్యానికి అధిక ధర లభించినట్లయితే అమ్ము కోవచ్చునని కానీ ఆ యొక్క ధాన్యం పరిమాణ వివరాలను సంబంధిత రైతు సేవ కేంద్రాలలో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.

## స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలి


### కల్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కోనసీమ బ్యూరో,అక్టోబర్ 27 ప్రభాతవార్త**

భక్తుల ఇలవేల్పే కాకుండా కోరిన కోర్కెలు తీర్చే ఏడు శని వారాల దేవుడు వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. వాడపల్లి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు అంగరంగ వైభవంగా జరిగిన స్వామి వారి కల్యాణోత్సవానికి ఎమ్మెల్యే సత్యానందరావు దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు.కళ్యాణ మహోత్సవం అనంతరం స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా అందరికీ ఉండాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. అంగరంగ వైభవంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించడానికి కృషి చేస్తున్న నాయకులకు, దేవస్థానం అధికారులకు సత్యానందరావు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు, కాయల జగన్నాధం,ఎపుగంటి వెంకటేశ్వరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, మైగపుల గురవయ్య రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి రోడ్లు లో గుంతలకు మోక్షం




**కోనసీమ బ్యూరో,అక్టోబర్ 27 ప్రభాతవార్త**

గత ఐదు సంవత్సరాల నుండి ఎటువంటి అభివృద్ధికి నోచుకో కుండా వున్న ఆర్ అండ్ బి రోడ్లు మరమ్మత్తులకు రాష్ట్ర ప్రభుత్వం రు 4 కోట్ల 30 లక్షలు నిధులను విడుదల చేసినట్లు మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆదివారం తెలిపారు. మండపేటలో ఆయన మీడియాతో మా ట్లాడుతూ తుఫాన్లు కారణంగా వర్షాలు పడుతుండ టంతో మరమ్మత్తులు చేసిన తిరిగి గోతులు పడే అవకాశం ఉందన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే త్వరలోనే పనులు మొదలుపెట్టి పూర్తిచేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మండపేట నియోజకవర్గంలో రోడ్ మరమ్మత్తులకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మండపేట జొన్నాడ రహదారి మరమ్మతులు తర్వలో చేపట్టనున్నారు.

## చిల్డ్రన్ పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలి

### పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్న రాజప్ప





**పెద్దాపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త:**

పెద్దాపురం పట్నం పాండవుల మెట్ట వద్ద గల చంద్రబాబు నాయుడు శతాబ్ది చిల్డ్రన్స్ పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ఆదేశించారు. పార్కులో ఆదివారం ఆయన రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ హయాంలో పట్నాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. చెరువులు, పార్కులు అభివృద్ధి చేసి పట్టణాన్ని ఆహ్లాదకర వాతావరణంలో మార్చామన్నారు. అయితే గత ఐదేళ్లలో వీటిని నిర్వహణ అగమ్య గోచరంగా మారిందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కళ హీనంగా తయారైన శతాబ్ది పార్కును ఇటీవల యథాస్థితికి తీసుకురాగలగామన్నారు. సందర్శకుల సౌకర్యార్థం పార్కులో రెస్టారెంట్ ప్రారంభించినట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేస్తూ పార్కుకు వచ్చే పిల్లల, సందర్శకులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సూచించారు. అనంతరం పార్క్ లోని ఏర్పాటు చేసిన పిల్లల రైలు వివిధ జంతువుల విగ్రహాలను వాటర్ ఫౌంటెన్ను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రాజా సూరిబాబు రాజు ,జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు, పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మల రామస్వామి , పట్టణ టిడిపి అధ్యక్షుడు రంది సత్యనారాయణ టూతుకు రాజు మున్సిపల్ అధికారులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోరమాండల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం






**కాకినాడ రూరల్, అక్టోబర్ 27(ప్రభాతవార్త):**

కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎరువుల కర్మాగారం వారి సౌజన్యంతో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి సమన్వయంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఆదివారం స్థానిక కోరమాండల్ ఆసుపత్రి లో నిర్వహించారు. ఈ శిబిరానికి జిల్లా నలుమూలల నుండి కంటి సమస్యలతో బాధపడుతున్న సుమారు 2500 మంది ప్రజలు వచ్చి ఈ శిబిరం ద్వారా ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. అవసరం అయినా వారికి పరీక్షలు నిర్వహించి దాదాపు 350 కి పైగా శస్త్రచికిత్సలు, కంటి చూపు సమస్య ఉన్న 1400 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరమాండల్ యూనిట్ హెడ్ సి.హెచ్.శ్రీనివాసరావు, సంకురాత్రి పౌండేషన్ వ్యవస్థాపకులు డా.చంద్రశేఖర్, జిల్లా అదనపు వైద్యాధికారి డా. సుబ్బారాజు , కోరమాండల్ డి.జి.ఎమ్. సి.ఎస్. ఆర్. జయగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనిట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, కోరమాండల్ నిర్వహించు పలు సి.ఎస్. ఆర్. కార్యక్రమాల్లో ప్రజా ఆరోగ్యాభివృద్ధి కార్యక్రమాలు అత్యంత కీలకమైనవని, పరిసరప్రాంత వాసులకు మెరుగైన ఆరోగ్య వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కోరమాండల్ ఆసుపత్రి ఏర్పాటు చేయడం జరిగిందని,మరిన్ని ఆరోగ్య వైద్య సేవలు త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నామని తెలిపారు. కోరమాండల్ పరిసర గ్రామాలలో దృష్టిలోప నివారణకు సంకురాత్రి పౌండేషన్ వంటి సంస్థలతో కలసి ఇటువంటి క్యాంపులు మరెన్నో నిర్వహిస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ జి.ఎమ్.హెచ్.ఆర్. పద్మనాభం, పైనాన్స్ హెడ్ కృష్ణ కిషోర్,కోరమాండల్ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వన యోధుడికి కన్నీటి నివాళి



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**

వన మహర్షి సత్యనారాయణ మృతి తీరనిలోటు అని జగ్గంపేట జనసేనపార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. కడియపులంక సత్య దేవా నర్సరీ అధినేత పుల్లా సత్యానారాయణ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సంతాపం సానుభూతిని వ్యక్తం చేశారు. సత్యనారాయణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెడిబోయిన శ్రీను, ఎల్లపు దొరబాబు, బాలు సూరంపాలెం, గోకేడ ప్రసాద్, మాదారపు వీరబాబు, మేడిబోయిన గంగ, అంకం ఓం, సత్తి సోమరాజు ఉన్నారు.

## యధాతధంగా కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 27 ప్రభాతవార్త**

ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల స్థాయి పి జిఆర్ఎస్ కార్యక్రమం అక్టోబరు 28వ తేదీ సోమ వారం యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అందరూ జిల్లా స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని అన్నారు.

## దీపావళి మందులకు కేరాఫ్ కొమరిపాలెం ఎలుగుబంట్ల షాపు

### ఉత్సవాల్లో బహుమతులు వీరి సొంతం






**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 27 (ప్రభాతవార్త):**

తరతరాల నుండి సత్యనారాయణ సన్స్ దీపావళి మందు గుండు సామానులు తయారీలో గొప్ప నైపుణ్యం కలవారుగా పేరొందడమే కాకుండా కేరాఫ్ అడ్రస్ రాయవరం మండలం కొమరిపాలెం ఎలుగుబంట్ల షాపు మంచి గుర్తింపు పొందింది. దీపావళి వచ్చిందంటే రాజకీయ నాయకులకు, వ్యాపారస్తులకు, ఉద్యోగస్తులకు, సామాన్యమైన వారు కూడా సరసమైన ధరకు దీపావళి సామాగ్రితో పాటు, తయారీకి మందు కూడా విక్రయిస్తారు. అందరితోనూ కలిసి మెలిసిపోతూ మర్యాద పూర్వకంగా వ్యాపారం నిర్వహిస్తూ ఉంటారు.దీంతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని నలుమూలల నుండి దీపావళి సామాగ్రికి కొమరి పాలెం తరలివచ్చి కొనుగోలు చేస్తూంటారు.జిల్లాలోని పలు తిరునాళ్ళు జాతరలలో మందుగుండు కాల్పుల పోటీల్లో పాల్గొని పలు బహుమతులు పొందడంతో పాటు సన్మానాలు సత్కారాలు పొందారు.మందు గుండు తయారీలో ఇంతటి ఘనకీర్తి సాధించిన ఎలుగుబంట్ల వారి షాపు మరింత అభివృద్ధి చెంది అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కాలుష్య రహిత దీపావళికి నాంది పలికాలని పలువురు కోరుతున్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# రేవ్ పార్టీపై సమగ్ర విచారణ జరగాలి



ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## చట్టం తన పని తాను చేసుకోవాలి

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 27:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బంధువు రాజ్ పాకాల జన్వాడ ఫామ్‌హౌస్‌లో రేవ్ పార్టీ జరిగినట్లుగా ప్రచారం సంచలనంగా మారింది. ఈ వ్యవహారంపై కేంద్ర మంత్రి,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఆయన ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రేవ్ పార్టీ ఎట్లా ఉంటుందో తెలియదు, కొకైన్ అంటే కూడా పేపర్‌లో చదివి తెలుసుకున్నానని తెలిపారు. కెటిఆర్ బంధువు ఫామ్‌హౌస్‌లో రేవ్ పార్టీ జరిగిందంటే దీనిపై సమగ్రంగా విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరి ఫామ్‌హౌజ్ అయినా సిఎం రేవంత్ బంధువు అయినా,మాజీ సిఎం బంధువు అయినా దర్యాప్తు జరపాలని, ఈ వ్యవహారంపై బిజెపి స్టాండ్ ఇదేనని స్పష్టం చేశారు. మద్యం పర్మిషన్ లేకుండా లిక్కర్ సరఫరా చేశారని పోలీసులు చెప్పినట్లు ప్రొసీడింగ్ వస్తుందని తెలిపారు. డ్రగ్స్‌పై పూర్తి స్థాయిలో విచారణ కొనసాగాలని, చట్టం తన పని తాను చేసుకోవాలని కోరారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసు ఆయన స్పందిస్తూ దీనిపై బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని, ఒక పథకం ప్రకారం కావాలనే అక్రమ కేసులు పెడుతున్నారని మాట్లాడుతున్నారని చెప్పారు. గతంలో ఫామ్‌హౌస్ ఫైల్స్‌తో కెసిఆర్ మూడున్నర గంటలు అందరికీ సినిమా చూయించారని గుర్తు చేశారు. ఆ స్వామీజీ ఎవరో ఇంత వరకు మాకు తెలియదన్నారు. ఓ స్వామీజీ ముగ్గురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు వెళ్లారని, డబ్బులు దొరికాయని చెప్పారని, ఇంతవరకు ఒక్క రూపాయి కూడా డిపాజిట్ చేయలేదని అన్నారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల నేతలు ఒకరిని మించిన ఒకరు మహానుభావులు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ఆర్థిక వ్యవస్థను కెసిఆర్ నాశనం చేశారని, పది నెలల్లో కాంగ్రెస్ మరింత భ్రష్టు పట్టించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం బాగుపడుతుందని నమ్మి ప్రజలు మోసపోయారని, బిఆర్ఎస్ పదేళ్ల పాలన,కాంగ్రెస్ 10 నెలల పాలనకు తేడా ఏమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం నిరసనలతో అట్టుడుకుతోందని, అన్ని సామాజిక వర్గాలు అవస్థలు పడుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు ఎవరికి అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేదంటూనే,మూసీ ప్రాజెక్టుకు రూ. లక్షన్నర కోట్లు అంటారు? మూసీలో ఎన్ని భూములు అమ్ముతున్నారు? ఎలాంటి ప్రణాళిక ఉంది? లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి తెస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అప్పులెంత? గత ప్రభుత్వ స్కీమ్‌లు ఉన్నాయా? ఎత్తేశారా? రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# హైదరాబాద్ శివారులో విచ్చలవిడిగా డ్రగ్స్ దందా

## జన్వాడ ఫాంహౌజ్‌పై దాడుల సిసి ఫుటేజీలను విడుదల చేయాలి: మెదక్ ఎంపి రఘునందన్‌రావు



మీడియాతో మాట్లాడుతున్న మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**గజ్వేల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** హైదరాబాద్ పట్టణ శివారులో డ్రగ్స్ దందా విచ్చలవిడిగా సాగుతుందని మెదక్ ఎంపి రఘునందన్‌రావు ఆరోపించారు. ఆదివారం గజ్వేల్ పర్యటనలో భాగంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ఫాంహౌజ్‌లలో శని, ఆదివారాల్లో రేవ్ పార్టీల పేరిట డ్రగ్స్, విదేశీ మాదక ద్రవ్యాల దందా కొనసాగుతుందన్నారు. శనివారం రాత్రి జన్వాడ ఫాంహౌజ్‌లో జరిగిన రేవ్ పార్టీపై సైబర్ క్రైమ్ ఎస్‌వోడి పోలీసులు జరిపిన దాడులతో కూడిన పూర్తి సిసి ఫుటేజీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవ్ పార్టీలా లేదా రావుల పార్టీలా తేల్చాలన్నారు. ఆలస్యమైతే అందులో పాల్గొన్న ప్రముఖ నాయకులు, వారి పిల్లలను తప్పించి అమాయకులను అరెస్టు చేసే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణం చేస్తామని మైకుల ముందు చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందుకు అనుగుణంగా పనిచేయాలని డిమాండ్ చేశారు. జన్వాడ ఫాంహౌజ్‌లో రేవ్ పార్టీలో పాల్గొన్న వారి వివరాలను తెలుసుకోవాలని తెలంగాణ సమాజం కోరుతుందన్నారు. అసలైన దోషులను చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి, డిజిపి జితేందర్‌లు వెంటనే స్పందించాలని కోరారు. జన్వాడ ఫాంహౌజ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని సిఎం రేవంత్‌రెడ్డి ఆ ఫాంహౌజ్ యజమానితో రాజీ ఒప్పందం కుదిరిందని ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు.

# హైదరాబాద్ అబిడ్స్‌లో భారీ అగ్నిప్రమాదం

**హైదరాబాద్, అక్టోబర్ 27, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఆబిడ్స్‌లో ఆదివారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. మయూర్ క్రేకర్స్ షాపులో అగ్నిప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా క్రేకర్స్ కాలుతూ చెల్లా చెదరుగా ఎగిరిపడ్డాయి. భారీగా మంటలు చెలరేగడంతో పక్కనే ఉన్న హోటల్లోని సిబ్బంది, ప్రజలు బయటకు పరుగులు తీశారు. హోల్‌సేల్ దీపావళి టపాసుల షాపులో ఈ అగ్నిప్రమాదం జరిగింది. క్రేకర్స్‌కి మంటలు అంటుకోవడంతో అవిభారీ ఎత్తున పేలడం చుట్టుపక్కల అన్ని వైపులకు వెళ్లడంతో మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. విషయం తెలుసుకున్న ఫైర్ స్టేషన్ సిబ్బంది చేరుకున్నారు. 4 ఫైరింజన్ల ద్వార మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ఐతే అగ్నిప్రమాద మంటలు వ్యాప్తించి నప్పుడు హోటల్లో ఎవరు లేకపోవడం వల్ల ప్రాణ నష్టం జరుగలేదని తెలిసింది. ఈ ప్రమాదంలో 10 వాహనాలు కాలిబూడిదయ్యాయి. మంటలు అదుపులోకి తీసుకొచ్చేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ప్రమాదానాకి కారణాలను పోలీసులు అన్వేశిస్తున్నారు.

# డ్రగ్స్ విషయంలో ఉక్కుపాదం మోపాల్సిందే

## ట్విట్టర్ టిల్లు బావమర్ది ఫాంహౌజ్ రేవ్‌పార్టీ కేసు నీరుగార్చే కుట్ర మొదలైంది

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ విషయంలో ఉక్కుపాదం మోపాల్సిందేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. జన్వాడన ఫాంహౌజ్‌లో ట్విట్టర్ టిల్లుతో పాటు ఆయన కుటుంబసభ్యులు ఉన్నట్లు సమాచారం అందిందని, దేశ వ్యాప్తంగా డ్రగ్స సప్లై చేస్తున్న వాళ్లు కూడా ఈ పార్టీలో ఉన్నట్లు తెలిసిందన్నారు. కొందరు పోలీసులు కావాలనే ట్విట్టర్ టిల్లును తప్పించారన్నారు. హోంశాఖ సిఎం వద్దే ఉన్నా, ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బిఆర్ ఒక్కటేనని ఇన్నాళ్లు మేం చెబుతున్నది నిజమేనని మరోసారి రుజువైందన్నారు. కెసిఆర్‌తో ఉన్న దోస్తీ వల్లే ట్విట్టర్ టిల్లును వదిలేశారా అంటూ ప్రశ్నించారు. తెలంగాణలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మారుస్తాం అంటూ ప్రభుత్వ ప్రకటనలు అన్ని డొల్లేనా అంటూ ప్రశ్నించారు. డ్రగ్స్ రహిత రాష్ట్ర మంటే కెటిఆర్ కుటుంబ సభ్యులను తప్పించడమేనా అన్నారు. ట్విట్టర్ టిల్లుకు, ఆయన కుటుంబ సభ్యులకు మాత్రమే తెలంగాణలో డ్రగ్స్‌ను తీసుకునే స్వేచ్ఛను ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అక్కడున్న టవర్స్ లోకేషన్స్ గుర్తించి, టిల్లుతో సహా ఆయన కుటుంబ సభ్యుల పాస్‌పోర్టులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉందన్నారు. సిసి టీవి ఫుటేజీలను వెంటనే బహిర్గతం చేసి సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ట్విట్టర్ టిల్లు ఫాంహౌజ్ రేవ్ పార్టీ కేసు నీరుగార్చే కుట్ర మొదలైందన్నారు. రేవ్‌పార్టీలో డ్రగ్స్ ఆనవాళ్లు లేవని పోలీసులతో చెప్పించేలా కాంగ్రెస్ నుంచి ఒత్తిడి మొదలైందన్నారు. లిక్కర్ పార్టీయే తప్ప రేవంత్ పార్టీ కాదని బుకాయించేందుకు సిద్ధమయ్యారన్నారు. రేవంత్‌పార్టీ పంచనామాలోనే డ్రగ్స్ ఆనవాళ్లు లేకుండా కుట్ర చేశారన్నారు. విదేశీ మద్యం బాటిళ్ల పేర్లను మాత్రమే ప్రస్తావించారన్నారు. ట్విట్టర్ టిల్లు ఆయన కుటుంబ సభ్యులను తప్పించి,ఈ కేసులో అనామకుల పేర్లను చేర్చే కుట్ర మొదలైందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ ఇచ్చే దివాళీ గిఫ్ట్ ఇదే అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే అని మరోసారి రుజువైందన్నారు.

# జన్వాడలో సోదాలు చేసి రాయదుర్గంలో రచ్చ సరికాదు: బిఆర్ఎస్ మాజీ మంత్రులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 27:** జన్వాడ ఫామ్‌హౌస్ ఘటనపై బిఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్వాడ ఫామ్‌హౌజ్‌కు ఓరియన్ విల్లాస్‌కు సంబంధమేంటని ప్రశ్నించారు. పార్టీ జరిగిన ప్రదేశం వదిలేసి గేటెడ్ కమ్యూనిటీలో ఎలా తనిఖీలు నిర్వహిస్తారని మండిపడ్డారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్,సబితా ఇంద్రారెడ్డి తదితరులు మాట్లాడారు. కెటిఆర్ బావమరిది రాజ్ పాకాల జన్వాడలో సొంతిల్లు కట్టుకొని గృహ ప్రవేశం చేశారు. వారి కుటుంబ సభ్యులంతా అక్కడ కలుసుకున్నారని, పోలీసులు మాత్రం అక్కడ సీన్ మొత్తం మార్చారని ఆరోపించారు. కెటిఆర్ ఎదుగుదల ఓర్వలేకే ఇలాంటి చర్యలకు దిగుతున్నారని పేర్కొన్నారు. రాజకీయాల్లో విమర్శ,ప్రతి విమర్శలు ఉంటాయి కానీ వ్యక్తిగతమైన కక్ష/ రాజకీయాల్లో మొదటిసారి చూస్తున్నామన్నారు. సెర్చ్ వారెంట్ లేకుండా బలవంతంగా ఇంట్లోకి వెళ్లడం ఏంటీ? కచ్చితంగా దీనిపై న్యాయ పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్ నేతల స్కామ్‌లను ప్రశ్నిస్తున్నందుకే కెటిఆర్ బంధువులను రేవంత్‌రెడ్డి టార్గెట్ చేశారని ఆరోపించారు.

# ప్రత్యామ్నాయ ఆదాయమే లక్ష్యంగా టిజిఎస్‌ఆర్టీసీ కార్యాచరణ

## డోర్ టు డోర్ లాజిస్టిక్స్ సేవలు

## ఎక్కువ మందికి సేవలందించేలా తక్కువ చార్జీలు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** ప్రత్యామ్నాయ ఆదాయమే లక్ష్యంగా టీ ఆర్టీసీ వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ఇందులో భాగంగా లాజిస్టిక్స్ (కార్గో) సేవలను మరింతగా విస్తరిస్తోంది. ముందుగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో ప్రారంభించి క్రమంగా రాష్ట్రమంతా విస్తరించనుంది. ఈమేరకు ఆదివారం నుంచి హైదరాబాద్‌లోని 31 ప్రాంతాల నుంచి హోం డెలివరీ సేవలను టీ ఆర్టీసీ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సెంటర్ల నుంచి హైదరాబాద్‌లోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి నేరుగా హోం డెలివరీ చేసే అవకాశం ప్రజలకు కలిగింది.

రాబోయే రోజుల్లో ఈ సేవలను మరింతగా విస్తరించి డోర్ టు డోర్ సౌకర్యం సైతం కల్పించనుంది. కాగా, పార్సిళ్ల హోం డెలివరీ చార్జీలను 0 నుంచి 1 కేజీ పార్సిల్‌కు రూ.50, 1.01 నుంచి 5 కేజీ వరకు రూ.60, 5.01 నుంచి 10 కేజీలకు రూ.65, 10.1 నుంచి 20 కేజీలకు రూ.70, 20.1 నుంచి 30 కేజీలకు రూ.75, 30.1 కేజీలు దాటితే పైన పేర్కొన్న స్లాట్‌ల ఆధారంగా చార్జీలు వసూలు చేయాలని టీ ఆర్టీసీ నిర్ణయించింది. ఇదిలా ఉండగా, ఇటీవలి కాలంలో అదనపు ఆదాయం లక్ష్యంగా టీ ఆర్టీసీ ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నది. దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లిన వారు తిరిగి టీ ఆర్టీసీ బస్సుల్లోనే తిరిగి వచ్చే విధంగా ముందుగా రిజర్వ్ చేసుకుంటే 10 శాతం డిస్కౌంట్ ప్రకటించింది. దీంతో ఆర్టీసీకి భారీ ఎత్తున ఆదాయం సమకూరింది. మరోవైపు, ఎప్పటికప్పుడు ప్రత్యామ్నాయ ఆదాయం పెంచుకునే దిశగా కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తున్నది.

# ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యం



## గ్రామాల్లో బిటి రోడ్ల పనులకు శంకుస్థాపన

## కలకోటలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య కవచాల కిట్లు పంపిణీ

## చేపపిల్లల పంపిణీలో అవకతవకలు జరిగితే చర్యలు : డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**బోనకల్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి సంక్షేమం గురించి ఆలోచిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండలం తూటికుంట్ల నుంచి గోవిందాపురం (ఎల్) గ్రామానికి రూ.3.95 కోట్లతో నిర్మించనున్న బిటిరోడ్డుకు, బ్రాహ్మణపల్లి నుంచి రాపల్లి వరకు రూ. 2.45 కోట్లతో, కలకోట నుంచి నారాయణపురం వరకు రూ.1.50 కోట్లతో, ఆళ్లపాడు నుంచి నారాయణపురం, చిరునోముల నుంచి దబ్బాకుపల్లి గ్రామాలకు రూ.రూ.3.50 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు ఆయా గ్రామాల్లో భట్టి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా కలకోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిసి సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను భట్టి పంపిణీ చేశారు. ఆ తర్వాత కలకోట పెద్ద చెరువులో చేపల పెంపకం కోసం ప్రభుత్వం 100 శాతం రాయితీపై ఇచ్చిన చేప పిల్లలను మత్స్య సహకారం సంఘం సొసైటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి భట్టి ప్రసంగించారు.

కల్లుగీత కార్మికుల భద్రత, ఆరోగ్యం, క్షేమం అన్నింటిని పరిగణనలోని తీసుకుని కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం వృత్తిదారుల సమస్యలను పట్టించుకోలేదని, వారికి కావల్సిన సౌకర్యాలను కూడా అందించడంలో విఫలం చెందిందన్నారు. భవిష్యత్‌లో కల్లుగీత కార్మికుల భద్రత కోసం రక్షణ కవచం కిట్లు మెరుగైనవి వస్తే వాటిని కూడా పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు.

### చేపపిల్లల పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు

రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం రాయితీతో ఇస్తున్న చేప పిల్లల పంపిణీలో అవకతవకలు జరిగితే సహించేది లేదని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క హెచ్చరించారు.

గత ప్రభుత్వంలో మాదిరిగా చేప పిల్లల పంపిణీ,చేపల పెంపకంపై అవినీతి ఆరోపణలు వస్తే అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. మత్స్య సహకార సంఘాలకు నాణ్యత కలిగిన చేప పిల్లలు పంపిణీ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

### నూతన వధూవరులకు ఆశీర్వాదం

బోనకల్ మండలం రావినూతల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు జానీ కుమారుడి వివాహానికి రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టి హాజరయ్యారు. నూతన వధూవరులు సద్దాం-రిజ్వానాలకు పుష్పగుచ్ఛం అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండలాధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మినరల్స్ తవ్వకాలకు ప్రతిపాదనలు

## 5 జిల్లాల్లో గ్రానైట్, సున్నపురాయి నిక్షేపాలు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ఇసుకతో పాటు, ఇతర మినరల్స్ తవ్వకాలను చేపట్టేందుకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ నిర్ణయించింది. ఖనిజ అభివృద్ధి సంస్థ ప్రస్తుతం ఒక్క ఇసుక విక్రయాలు మాత్రమే నిర్వహిస్తుండా, మిగిలిన ఖనిజాలను టెండర్ల పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు కేటాయింపులు చేస్తోంది. అయితే అనుమతి పొంది సంబంధిత ఖనిజ తవ్వకాలను చేస్తున్న సంబంధిత కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుపుతూ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నట్లు సంస్థ గుర్తించింది. దీంతో ఇసుకతో పాటు, ఇతర ఖనిజాలను కూడా సంస్థ ద్వారా చేపట్టాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ఖనిజ అభివృద్ధి సంస్థ అధికారులు ప్రభుత్వానికి సమర్పించారు. రాష్ట్రంలో ఇసుకతో పాటు, డోలమైట్, గ్రానైట్, సున్నపురాయి, మార్బుల్, మైకా తదితర ఖనిజాల నిల్వలు ఉన్నాయి. ప్రభుత్వం నుండి అనుమతి వచ్చినట్లయితే వీటన్నింటినీ ఇక నుండి సొంతంగానే తవ్వకాలు జరిపాలని అధికారులు నిర్ణయించారు. కాగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీగా గ్రానైట్, సున్నపు రాయి నిల్వలు ఉన్నట్లు బయటపడింది. ఈ మేరకు తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షల్లో రాష్ట్రంలోని 5 జిల్లాల్లో గ్రానైట్, సున్నపు రాయి నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించింది. ప్రధానంగా కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో గ్రానైట్ నిల్వలు భారీగా ఉన్నట్లు తేల్చింది. కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు, ఖమ్మం జిల్లాలో కొత్తగట్టు, నమిలికొండ, వెంతడుప, తాళ్లపూసపల్లె తదితర ప్రాంతాల్లో 83.25 హెక్టార్ల విస్తీర్ణంలో 28,400 క్యూబిక్ మీటర్లలో తెలుపు, బ్రౌన్, నలుపు రకాలకు చెందిన గ్రానైట్ నిల్వలు ఉన్నాయి.

# నేటి నుంచి జిల్లాల్లో బిసి కమిషన్ బహిరంగ విచారణ

## బిసిలంతా పాల్గొని తమ వాణిని వినిపించాలి

## బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు జాజులశ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** నేటి(సోమవారం) నుంచి తెలంగాణ బీసీ కమిషన్ జిల్లాల్లో పర్యటించనుంది. రాష్ట్రంలో సమగ్ర కులగణను చేపట్టాలని నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్రంలో బీసీ కమిషన్ పర్యటించనుంది. జిల్లాల్లో పర్యటిస్తున్న బీసీ కమిషన్ విచారణకు బీసీలందరూ హాజరై తమ వానిని వినిపించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజులన శ్రీనివాస్ గౌడ్ బీసీ సమాజానికి పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి మొదలయ్యే బీసీ కమిషన్ పర్యటనలో సమస్త బీసీ శ్రేణులు, కుల సంఘాలు, విద్యార్థి, ఉద్యోగ, మహిళా సంఘాలు పాల్గొని బీసీల వానిని కమిషన్‌కి వినిపించాలన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను పెంచడానికి చేపడుతున్న కుల గణనలో భాగంగా రాజకీయ పార్టీలకి అతీతంగా బీసీ సంఘాలు తమ డిమాండ్లను వినతిపత్రాల ద్వారా కమిషన్ దృష్టికి తీసుకురావాలన్నారు. బీసీ మేధావులు, ఉద్యోగులు, విద్యార్థి, యువజన, మహిళా నాయకులు బీసీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఆదిలాబాద్ నుంచి ప్రారంభం కానున్న కమిషన్ పర్యటన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వరకు కొనసాగుతున్న నేపథ్యంలో బీసీలందరూ తమ డిమాండ్లను కమిషన్ దృష్టికి తీసుకురావాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

# అభివృద్ధి మంత్రంతోనే సుడాలోకి మధిర సెగ్మెంట్

## ఎపి, తెలంగాణ ఔత్సాహికుల పెట్టుబడులు ఆకర్షణ లక్ష్యం

**మధిర అక్టోబరు 27, ప్రభాతవార్త :** స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోకి మధిర నియోజకవర్గం లోని 91 గ్రామాలను విలీనం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధానంగా ప్రభుత్వానికి ఆదాయంతో పాటు అర్బన్ ఏరియా పరిధిలోకి గ్రామాలను తీసుకురావడం ద్వారా నియోజకవర్గానికి అభివృద్ధి బాటలు వేసేందుకు దోహదపడేలా మధిర సెగ్మెంట్‌ను సుడా పరిధిలో విలీనం చేయడం జరిగినట్లు తెలిసింది. సెగ్మెంట్ పరిధిలోని ముదిగొండ మండలంలో 19 గ్రామాలు చింతకాని మండలంలో 10 గ్రామాలు బోనకల్‌లో 18 మధిరలో 20 ఎర్రుపాలెం మండలంలో 24 గ్రామాలు అర్బన్ అథారిటీ పరిధిలోకి వెళ్లనున్నాయి. మధిర నియోజకవర్గం ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతంగా ఉంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని సరిహద్దు నియోజకవర్గాల అభివృద్ధికి, ఆ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి పటిష్టమైన చర్యలు చేపడుతున్న సంగతి విధితమే. ఈ నేపథ్యంలో ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు ప్రాంతంగా ఉన్న మధిర నియోజకవర్గంపై ఈ అభివృద్ధి ప్రభావం పడనుండటంతో పాటు ఈ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి పరిచేందుకు అన్ని విధాలుగా ప్రణాళికలు సిద్ధం చేస్తుండడంతో ఔత్సాహికులైన పారిశ్రామిక పెట్టుబడిదారులను ఆకర్షించేందుకుగాను సుడా పరిధిలోకి మండలాలను విలీనం చేయడం సానుకూలమైన పరిస్థితులకు దోహదపడుతుందని అంచనా.

మధిర నియోజకవర్గ ముదిగొండ మండలం చిరుమర్రి, వెంకటాపూర్, ముదిగొండ, యడవల్లి, మాదాపూర్ గ్రామాల్లో ఆదివారం సాయంత్రం 19.95 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు పనులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. వఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కాంగ్రెస్‌శ్రేణులు అధికారులు ప్రజలు బ్యాండ్ వాయిద్యాలు మేళతాళాలతో స్వాగతం పలికారు. మంగళ హారతులు ఇచ్చి వెల్కమ్ చెప్పారు.

# విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్‌పై సందిగ్ధత

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (టిఎస్ఈఆర్‌సి) మనుగడ సందిగ్ధంగా తయారైంది. కమిషన్‌కు ప్రస్తుతం ఉన్న ఛైర్మన్ శ్రీరంరావు, ఇతర సభ్యుల పదవీ కాలం ఈ నెల 29వ తేదీతో ముగియనుంది. అయితే ఈ పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఇంత వరకూ ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వ లేదు. వాస్తవంగా నిబంధనల ప్రకారం కొత్త ఛైర్మన్, సభ్యుల నియామకానికి అరు నెలల ముందే నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ అటువంటి ప్రయత్నం ఏదీ చేయలేదు. విద్యుత్ నియంత్రన కమిషన్ నియామకాలకు సంబంధించి అసలు ఇంత వరకూ ఎలాంటి ప్రగతి లేదు. దీంతో విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ భవిష్యత్ ఏమిటనేది ప్రశ్నార్థకంగా ఉంది. పాత ఛైర్మన్, సభ్యుల పదవీ కాలాన్నే పొడిగిస్తారా లేదా అనేది ఇప్పుడు విద్యుత్ అధికారవర్గాల్లో చర్చనీయాశంమైంది. అయితే పదవీ కాలాన్ని పొడిగించే అవకాశాలు లేవని అధికవర్గాల్లో మరో వాదన జరుగుతోంది. మరోపక్క చైర్మన, సభ్యుల పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో గత రెండు రోజుల క్రితం హడావిడీగా 10 మంది సిబ్బందిని నియమించడం వివాదాస్పదమైంది. ఇంత అర్థంతరంగా వారిని నియమించాల్సిన అవసరం ఏముందని అధికారవర్గాల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### కమిషన్ ఛైర్మన్‌గా నాగార్జున

కాగా తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (టిజిఈఆర్సీ) ఛైర్మన్‌గా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దేవరాజు నాగార్జును నియమించాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. త్వరలో ఈ నియామక ఉత్తర్వులు విడుదలయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం విద్యుత్ నియంత్రణ కమిషన్ ఛైర్మన్‌గా పనిచేస్తున్న తన్నీరు శ్రీరంగారావుతో పాటు, ఇద్దరు సభ్యుల పదవీ కాలం ఈ నెల 29వ తేదీతో ముగియనుంది. అదే రోజు సాయంత్రం కొత్త ఛైర్మన్‌గా జస్టిస్ నాగార్జున బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక 1986లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్న ఆయన 1991 మే 1వ తేదీన జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు.

# అయోమయంలో 80వేల మంది ఇంటర్ విద్యార్థుల భవిష్యత్!

## 250 మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ కాలేజీలకు అనుమతులు ఇవ్వని ఇంటర్ బోర్డు

## రెండేళ్లుగా జిఓ నంబర్ 29ని పెండింగ్‌లో పెట్టిన సర్కార్

## వారం, పది రోజుల్లో పరీక్ష ఫీజు తేదీలను ప్రకటన

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 80వేల మంది ఇంటర్ విద్యార్థుల భవిష్యత్ అయోమయంలో పడింది. రాష్ట్రంలోని మిక్స్‌డ్ అక్యూపెన్సీ భవనాల్లో కొన సాగుతున్న జూనియర్ కాలేజీలకి ఇంటర్ బోర్డు ఇప్పటి వరకు అనుమతులు ఇవ్వలేదు. మిక్స్‌డ్ అక్యూపెన్సీ భవనాల్లో కొనసాగుతున్న కాలేజీలు అగ్నిమాపక శాఖ జారీ చేసే ఫైర్ ఎన్‌వోసీని జతచేయక పోవడంతో.. ఇంటర్ బోర్డు ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరంలో అనుమతిని ఇప్పటి వరకు ఇవ్వలేదు. అయితే ఆయా కాలేజీలు మాత్రం తమకు అనుమతి వస్తుందని గతంలో మాదిరిగానే భావించి తమ కాలేజీల్లో అడ్మిషన్లను తీసుకున్నారు. అయితే ఇప్పటి వరకు ఇంటర్ బోర్డు అనుమతులు ఇవ్వలేదు. మరో వారం, 10 రోజుల్లో ఇంటర్ బోర్డు వార్షిక పరీక్ష ఫీజుకి సంబంధించిన తేదిలను ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటి వరకు కూడా ఆయా కాలేజీలకి అనుమతులు రాకపోవడంతో.. ఆ కాలేజీల్లో చదువుతున్న సుమారు 80వేల మంది విద్యార్థులకి సంబంధించిన భవిష్యత్ అగమ్యగోచరంగా మారనుంది. గత నాలుగైదు సంవత్సరాలుగా ఈ మిక్స్‌డ్ అక్యూపెన్సీ కాలేజీలకి అగ్నిమాపక శాఖ ఫైర్ ఎన్‌వోసీ ఇవ్వడానికి అంగీకరించడం లేదు. దీంతో గత నాలుగేళ్లుగా కాలేజీల యాజమాన్యాలు ప్రభుత్వం దగ్గరికి వెళ్లడం.. అప్పటికప్పుడు తాత్కాలిక అనుమతులు తెచ్చుకోవడమే జరుగుతోంది.

పరీక్ష ఫీజు గడువును ప్రకటించే సమయంలో.. ఇప్పటి వరకు ఆయా కాలేజీలకి అనుమతులు రాకపోవడంతో .. వాటిల్లో చేరిన విద్యార్థులతోపాటు.. తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పరీక్షలు దగ్గర పడే సమయంలో టెన్షన్ ఎంటని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు టెన్షన్ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మిక్స్‌డ్ అక్యైపెన్సీ భవనాల్లో కొనసాగుతున్న ప్రైవేటు జూనియర్ కాలేజీలకు ఫైర్ ఎన్‌వోసీని తీసుకోవల్సి ఉంటుందని పేర్కొంటూ తెలంగాణ రాష్ట్ర హోం శాఖ 2020లో జీవో ఎంఎస్ నంబర్ 29ని జారీ చేసింది. జీవో జారీ చేసిన సమయంలో రాష్ట్రంలో సుమారు 450 వరకు మిక్స్‌డ్ అక్యూపెన్సీ కాలేజీలున్నాయి. ఈ జీవోపై కాలేజీల యాజమాన్యాలు 2022లో ప్రభుత్వం దగ్గరికి వెళ్లడంతో.. జీవో ఎంఎస్ నంబర్ 29ని అభయన్స్‌లో పెడుతూ జీవో ఎంఎస్ నంబర్ 72ను హోం శాఖ ముఖ్య కార్యదర్శి 2022 డిసెంబర్‌లో జారీ చేశారు. రెండేళ్ల కాల పరిమితి ముగియడంతో.. ఈ ఏడాది ఫైర్ ఎన్‌వోసీ తప్పనిసరి. కానీ ఇప్పటి వరకు కాలేజీలకి ఎన్‌వోసీ రాకపోవడంతో.. ఇంటర్ బోర్డు అమనుమతులు ఇవ్వలేదు. రాష్ట్ర వ్యాప్తంగా 15 మీటర్ల కంటే ఎత్తులో ఉంటూ మిక్స్‌డ్ అక్యుపెన్సీ భవనాల్లో కొనసాగుతున్న ప్రైవేటు జూనియర్ కాలేజీలు ప్రస్తుతం 250 వరకు ఉంటాయి. గతంలోనే ఫైర్ ఎన్‌వోసీ కోసం ఈ కాలేజీలు అగ్నిమాపక శాఖను సంప్రదిస్తే అనుమతులు ఇచ్చేది లేదని తేల్చి చెప్పింది. గతంలో కాలేజీ యాజమాన్యాలు మిక్స్‌డ్ అక్యూపెన్సీ నుంచి ఇతర భవనాల్లోకి.. ఇతర ప్రాంతాల్లోకి మార్చు కుంటామని చెప్పాయి. కానీ ఇప్పటి వరకు కూడా ఇతర భవనాల్లోకి మార్చుకోకపోవడంతో.. ఫైర్ ఎన్‌వోసీని ఇవ్వలేదు. దీంతో ఇంటర్ బోర్డు 2024-25 విద్యా సంవత్సరానికి అనుమతులు ఇవ్వలేదు. రాష్ట్రంలోని మిక్స్‌డ్ అక్యూపెన్సీ కాలేజీల్లో సుమారు 80వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. వారిలో మొదటి సంవత్సరం వారితోపాటు.. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కూడా ఉన్నారు. ఇప్పుడు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉన్నందున విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే కాలేజీలకి అనుమతులు పూర్తిచేస్తే ఇటువంటి ఇబ్బందులు రావని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. చివరి క్షణంలో విద్యార్థులకి ఇటువంటి టెన్షన్ లేకుండా ఇంటర్ బోర్డు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. 1500 వరకు ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు 2024-25 విద్యా సంవత్సరంలో అనుమతుల కోసం దరఖాస్తు చేసు కోగా.. వాటిలో 1186 కాలేజీలకి అనుమతులను ఇచ్చింది ఇంటర్ బోర్డు. మిగిలిన వాటికి అనుమతి లేదు. వాటిలో మిక్స్‌డ్అక్యూపెన్సీ కాలేజీలే ఎక్కువగా ఉన్నాయి.

# 'సినిమాకి భాషా సరిహద్దులు ఉండవు..' 'ఫౌజా' ప్రత్యేక ప్రదర్శనలో హీరో కార్తీక్ దమ్ము



అజిత్ దాల్మియా నిర్మాణంలో ప్రమోద్‌కుమార్ తెరకెక్కించిన 'ఫౌజా' చిత్రానికి మూడు జాతీయ అవార్డులు వచ్చిన సంగతి తెలిసిందే. కార్తీక్ దమ్ము, ఐశ్వర్యాసింగ్, పవన్ మల్హోత్ర ప్రధాన పాత్రల్లో రాహి ప్రొడక్షన్స్ అండ్, పీకే ప్రొడక్షన్ సమర్పణలో వచ్చిన 'ఫౌజా' హిందీ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు ఈ చిత్రాన్ని తీసుక రాబోతోన్నారు. ఈ మూవీని హైదరాబాద్‌లోని ప్రసాద్‌ల్యాబ్స్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చిత్ర కథానాయకుడు కార్తీక్ దమ్ము, హీరో విజయ్ ధరన్ దాట్ల, ఏపీ అడిషనల్ చీఫ్ సెక్రటరీ దమ్ము మురళీ, హర్యాన ప్రిన్సిపల్ సెక్రటరీ డా. డి. సురేష్,కాంతి .డి. సురేష్ ముఖ్య అతిథులుగా ఫౌజా సినిమాను ప్రదర్శించారు. అనంతరం ఈ కార్యక్రమంలో..హీరో కార్తీక్ దమ్ము మాట్లాడుతూ, నేను హైదరాబాద్‌లో పుట్టాను. మళ్లీ ఇలా నా సినిమా కోసం ఇక్కడకు రావడం ఆనందంగా వుంది. సినిమాకి భాషా సరిహద్దులుండవు. మరీ ముఖ్యంగా ఇలాంటి చిత్రానికి భాషతో సంబంధం ఉండదు. త్వరలోనే తెలుగు, తమిళ భాషల్లోకి ఈ చిత్రం రానుంది. అందరూ మా సినిమాను చూసి ఎంజాయ్ చేయండి' అని అన్నారు.

విజయ్ ధరస్ దాట్ల మాట్లాడుతూ, 'ఫౌజా' ఎప్పటికీ ఎవర్‌గ్రీన్ మూవీ. ఈ సినిమాకు మూడు నేషనల్ అవార్డ్స్ వచ్చాయి. తర్వలోనే దీన్ని తెలుగులో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. కార్తీక్, అజిత్ దాల్మియా, ప్రమోద్ కుమార్ సహా ఎంటర్‌టీమ్‌కు కంగ్రాట్స్ అన్నారు.

చిత్ర నిర్మాత అజిత్ దాల్మియా మాట్లాడుతూ, 'మా ఫౌజా చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారని, ఆదరించాలని కోరుకుంటున్నానని అఅన్నారు.

దర్శకుడు ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ,డబ్బులు ఎన్ని ఉన్నా కూడా బ్రాండెడ్ బట్టల్ని కొనగలం..కానీ ఇండియన్ ఆర్మీ యూనిఫాంని మాత్రం కొనలేం.. దాన్ని కష్టంతో, ఇష్టంతో సాధించుకోవాలి.. దేశభక్తి ఉంటేనే అది మన సొంతం అవుతుంది. దేశం అంటే ప్రేమ, భక్తి ఉన్న ప్రతీ ఒక్కరికి ఫౌజా నచ్చుతుంది. త్వరలోనే మా ఈ చిత్రం తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది అని అన్నారు.

కాంతి డి. సురేష్ మాట్లాడుతూ,ఈ చిత్రాన్ని చూసినప్పుడు అందరూ ఏడ్చారు. అసలు సినిమాకు భాష అనేది అడ్డంకికాదు. మూవీకి భాష, జాతి , దేశం, ప్రాంతం అనేది ఉండదు. సినిమాలు, ఆటలకు ఎమోషన్స్ ముఖ్యం. వీటికి అనేది సమస్య కాదు. కార్తీక్ అందుకే ఉమెన్స్ కబడ్డీ లీగ్‌కు సపోర్ట్‌గా నిలిచారు. ఫౌజా చిత్రాన్ని మళ్లీ అందరూ చూసి ఎంజాయ్ చేయండి అని అన్నారు.

# 'మజాకా'లో హీరోయిన్‌గా రీతూ వర్మ



వీ వుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్ మార్క్ 30వ సినిమా 'మజాకా' ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా నిర్మాస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాత, ఈ మాస్ ఎక్స్‌ప్లోజివ్ ఎంటర్‌టైనర్ షూటింగ్ వైజాగ్‌లో జరుగుతోంది. 20 రోజుల లెన్తీ షెడ్యూల్‌లో యాక్షన్ బ్లాక్స్‌తో పాటు ప్రధాన తారాగణం కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.

తాజాగా మజాకా మేకర్స్ ఇంట్రస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. సందీప్ కిషన్-రీతూ వర్మ హ్యూమరస్ అనౌన్సెంట్ వీడియో ఆకట్టుకుంది. సందీప్,రీతూ వర్మల మధ్య లైట్ హార్టెడ్ మూమెంట్స్‌ని చూస్తోంది. రీతూ పెళ్లి దుస్తులలో అందంగా కనిపించింది. సందీప్‌కిషన్, రీతూ వర్మ తమ డైనమిక్ పెర్ఫార్మెన్స్‌తో అన్ లిమిటెడ్ ఎంటర్‌టైన్మెంట్‌ని అందించబోతున్నారు. రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ, దర్శకుడు త్రినాధరావు నక్కినతో సక్సెస్‌ఫుల్ అసోసియేషన్‌ని కొనసాగిస్తూ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే డైలాగ్‌లు రాశారు. త్రినాథరావు నక్కిన, ప్రసన్నమార్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండబోతోంది. ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందించారు. నిజార్ షఫీ సినిమాటోగ్రఫీ,బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్.

నటీనటులు : సందీప్ కిషన్, రితూవర్మ,రావు రమేష్.

సాంకేతిక సిబ్బంది : దర్శకత్వం : త్రినాధరావు నక్కిన, బ్యానర్లు : ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్,హాస్య మూవీస్, జీ స్టూడియోస్, నిర్మాత : రాజేష్‌దండా,కథ, స్క్రీన్ ప్లే, మాటలు : ప్రసన్నకుమార్ బెజవాడ, సహ నిర్మాత : బాలాజీ గుత్తా, లైన్‌ప్రొడ్యూసర్ కిరణ పోపూరి, సంగీతం : లియోన్ జేమ్స్, డీవీపీ : నీజార్ షఫీ,ఆర్ట్ డైరెక్టర్ : బ్రహ్మాకడలి, పీఆర్వో : వంశీ-శేఖర్, డిజిటల్ : హ్యాష్‌ట్యాగ్ మీడియా.

# 'ఎస్‌డిటి 18' మ్యూజిక్ డైరెక్టర్‌గా అజనీష్ లోకనాథ్



మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ 'విరూపాక్ష', 'బ్రో' బ్లాక్ బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్‌డిటి 18 చేస్తున్నారు. డెబ్యూటెంట్ రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె.నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి, ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇటీవలే రిలీజ్ చేసిన 'ఇంట్రూడ్ ఇన్‌టు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ' వరల్డ్‌లోకి ఈ స్నీక్ పీక్ చాలా క్యూరియాసిటీ క్రియట్ చేసింది. మేకర్స్ లేటెస్ట్‌గా మరో క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రానికి సెన్సేషనల్ కంపోజర్ బి. అజనీష్ లోకనాథ్ మ్యూజిక్ అందించనున్నారు. అజనీష్ లోక్‌నాథ్ ఈ సినిమా కోసం మాస్ ఫీస్ట్ ఆల్బని కంపోజ్ చేయబోతున్నారు. ఎస్‌డిటి 18లో సాయిదుర్గ తేజ్ మునెపెన్నడూ చేయని పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ ఐశ్వర్య లక్ష్మి సాయి దుర్గతేజ్ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా విడుదల కానుంది. మరిన్ని వివరాలు మేకర్స్ తర్వలో తెలియజేస్తారు.

# ఒక మంచి సినిమా అందించాలనే 'క' సినిమా చేశా: హీరో కిరణ్ అబ్బవరం



యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా 'క'. ఈ సినిమా నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో 'క' సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 31న దీపావళి పండగ సందర్భంగా తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. 'క' సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి, మలయాళంలో హీరో దుల్కన్ తన వేఫర్ ఫిలింస్ పై రిలీజ్ చేయబోతున్నారు. తాజాగా రిలీజ్ చేసిన 'క' సినిమా ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు 'క' సినిమా ట్రైలర్‌ను మీడియాకు ప్రత్యేకంగా ప్రదర్శించారు. అనంతరం జరిగిన ప్రెస్‌మీట్‌లో

దర్శకుడు సందీప్ మాట్లాడుతూ,'క' సినిమా ట్రైలర్ మీ అందరికీ బాగా నచ్చిందని భావిస్తున్నా. ఈ సినిమా కథను బీ, సీ సెంటర్స్ ఆడియెన్స్ కోసం రాసుకున్నాం. స్క్రీన్ ప్లే కూడా అలాగే చేశాం. కథచెప్పగానే కిరణ్ వెంటనే ఒకే చేశారు. ఆయన ఇచ్చిన కాన్ఫిడెన్స్‌తో కంటిన్యూ అయ్యా. స్క్రిప్ట్ ఒకే అయ్యాక కిరణ్‌మాకు చాలా ఫ్రీడమ్ ఇచ్చారు. మనకు కథను కొత్తగా చెప్పడమే ఇంపార్టెంట్. 'క' సినిమాను స్క్రీన్‌మీద కొత్తగా ప్రెజెంట్ చేశామని అన్నారు.

డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ 'క' సినిమా ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ట్రైలర్ రిలీజ్ అయిప్పటి నుంచి చాలా ఫోన్స్ వస్తున్నాయి. మా సినిమా దీపావళికి కాసుల వర్షం కురవాలని కోరుకుంటున్నా. ఒక ఆడియెన్‌గా ఈ సినిమాను బాగా ఎంజాయ్ చేశాను.ఫస్ట్ టైమ్ చూసినప్పుడు ఎంతగా ఎగ్జైట్ అయ్యానో 30వ సారి చూసినప్పుడు కూడా అంతే ఎగ్జైట్ అయ్యాను. మనం విరూపాక్ష గురించి మాట్లాడుకుంటూ ఉంటాం. క సినిమా రిలీజ్ అయ్యాక ఈ సినిమాను కూడా రిఫరెన్స్‌గా తీసుకుంటారనే నమ్మకం ఉందని అన్నారు.

నటి తన్వీ మాట్లాడుతూ, 'క' సినిమా కథను దర్శకులు సందీప్, సుజీత్ చెప్పినప్పుడు చాలా ఎగ్జైట్ అయ్యాను. నేను ఎప్పుడూ మూవీ సెలెక్ట్ చేసుకున్నా.. అందులో హీరోయిన్‌గా నేను చేసే రోల్ ఎలా ఉందని చూస్తాను. 'క' మూవీలో నా క్యారెక్టర్‌తో పాటు ప్రతి రోల్‌కు ఇంపార్టెన్స్ ఉంటుంది. ఈ మూవీలో భాగమవ్వడం సంతోషంగా ఉంది. 'క' సినిమాకు మీ దగ్గరనుంచి వచ్చే రెస్పాన్స్ కోసం వెయిట్ చేస్తున్నాని అన్నారు.

హీరోయిన్ నయసారిక మాట్లాడుతూ, 'క' సినిమాలో సత్యభామ అనే క్యారెక్టర్ చేశాను. ఈ క్యారెక్టర్‌లో నటించడం నాకు చాలా సంతృప్తినిచ్చింది. నాకు 'క' మూవీలో నటించే అవకాశం ఇచ్చి దర్శకులు సందీప్, సుదీప్, హీరో కిరణ్‌కి థాంక్స్ చెబుతున్నా. నా గత మూవీ ఆయ్‌లో చేసిన క్యారెక్టర్‌కు కంప్లీట్ డిఫరెంట్ రోల్ 'క' సినిమాలో చేశాను. ఈ సినిమాలో అనేక మలుపులు ఉంటాయి. అవన్నీ మిమ్మల్ని చాలా ఎగ్జైట్ చేస్తాయి. ఈ నెల 31న థియేటర్స్‌లో మిమ్మల్ని కలుస్తాం మీ ఫీడ్‌బ్యాక్ కోసం వెయిట్ చేస్తున్నామని అన్నారు.

కో ప్రొడ్యూసర్ చింతా వినీష్ మాట్లాడుతూ, 'క' సినిమా ట్రైలర్ మీ అందరికీ చూపించి మీ రెస్పాన్స్ తెలుసుకోవాలని భావించా. మీ దగ్గర నుంచి వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా వుంది. మీ టీమ్ అంతా ఒక మంచి మూవీ చేయాలనే ప్రయత్నంలో చాలా ఎఫర్ట్స్ పెట్టి పనిచేశాం. 'క' సినిమా ఔట్ ఫుట్ మేమంతా సంతృప్తి పడేలా వచ్చింది. ట్రైలర్‌ను ఎంత ఇష్టపడుతున్నారో సినిమాను అంతకంటే ఎక్కువ ఆదరిస్తారనే నమ్మకం ఉందని అన్నారు.

హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, మా 'క' మూవీ చాలా బాగుందంటూ రెస్పాన్స్ వస్తోంది. మరో నాలుగురోజులే ఉంది. సినిమా రిలీజ్‌కు. చాలా ఎగ్జైటింగ్‌గా ఫీల్ అవుతున్నాం. 31న కేవలం తెలుగులో మాత్రమే సినిమాను రిలీజ్ చేస్తున్నామని ఒక వారం తర్వాత కన్నడ, తమిళం,మలయాళంలో విడుదల చేయాలనుకుంటున్నాం.

తెలుగులో మంచి సక్సెస్ ఇస్తే ఆ భాషలనుంచి రెస్పాన్స్ బాగా వస్తుంది. 'క సినిమా విన్నప్పుడు ఇలాంటి ప్రేక్షకులకు చూపించాలి అనిపించింది. గత సినిమాల్లోని కంటెంట్ పరంగా మిస్టేక్స్ లేకుండా ఫస్ట్ సీన్ నుంచి లాస్ట్ వరకు ఎంతో జాగ్రత్తగా సినిమా చేశాం. దీని వెనుక మా టీమ్‌లోని ప్రతి ఒక్కరి కృషి ఉంది. మా మూవీ క్లైమాక్స్ 20 నిమిషాలు మాత్రం హైలైట్ అవుతుంది. 'క' సినిమా కాస్ట్ అండ్ క్రూ అందరికీ మంచి పేరు తెస్తుందని అన్నారు.




# 'సారంగపాణి' చిత్రం నుంచి సాంగ్ విడుదల

పాటంటే ఎలా ఉండాలి? ఆకాశంలో మబ్బులా కనపడాలి. చూస్తుంటే గుండె ఉప్పొంగి పోతుండాలి. ఇక్కడ ఆకాశం వేరు, మబ్బు వేరు కాదు. అలాగే కథ వేరు, పాట వేరుకాదు. కథలో పాట ఓ అంతర్భాగంలా ఉండాలి. పాత్రల తాలూకు, సన్నివేశం తాలుకు అంతరంగాన్ని పాట ఒడిసి పట్టగలగాలి. అలాంటిదే 'సారంగపాణి జాతకం'. ప్రియదర్శి, రూపా కొడువాయుర్ ఇందులో జంటగా నటించారు. 'జెంటిల్మన్', 'సమ్మోహనం' తర్వాత శ్రీదేవి మూవీస్ - మోహన కృష్ణ ఇంద్రగంటి కాంబినేషన్‌లో వస్తున్న మూడో చిత్రమిది. డిసెంబర్ 20న ఈ చిత్రం విడుదల కానుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ జరుగుతోంది. ఇందులో మొదటి పాట 'సారంగో సారంగా'ని ఆదిత్య మ్యూజిక్ ద్వారా సోషల్ మీడియాలో విడుదల చేశారు. విడుదలైన కాసేపట్లో వీక్షకులని,శ్రోతల్ని అమితంగా ఆకట్టుకోవడంతో నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ పాట గురించి దర్శకులు మోహన్ కృష్ణ ఇంద్రగంటి మాట్లాడుతూ'ఈ సినిమాలో కథానాయకుడు ప్రియదర్శి పేరు సారంగపాణి. అతని ప్రేమ కథ నేపథ్యంలో వచ్చే పాట ఇది. ఓ రకంగా ఆ ప్రేమ కథకి మూలాధారం ఈ పాటే. నిత్యజీవితంలో తనకి తారసపడే వారితో సారంగఫాణి తనప్రేమని ఎలా ఆవిష్కరించాడో అన్నదే ఈ పాటలో ప్రధానం. హైదరాబాద్‌లోని ప్రదేశాల్లో ప్రియదర్శి



పులికొండ, రూప కొడువాయూర్‌లపై వినూత్నంగా చిత్రీకరించాం. ఈ పాట అర్మాన్ మాలిక్ గళంలో రామజోగయ్య శాస్త్రి పద చాతుర్యం కొత్త పుంతలు తొక్కినట్టుగా అనిపిస్తుంది. వివేక్ సాగర్ హాయైన స్వరాలతో ఆ పాటని తీర్చి దిద్దారు. ఇక సినిమాలో సరికొత్త ప్రియదర్శిని చూడబోతున్నారు అని తెలిపారు.ప్రియదర్శి పులికొండ, రూప కొడువాయూర్, నరేష్ విజయకృష్ణ, తనికెళ్ల భరణి, శ్రీనివాస్ అవసరాల, 'వెన్నెల' 'కిషోర్, 'వైవా', హర్ష , శివరన్నారాయణ, అశోక్‌కుమార్, రాజా చెంబోలు, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్‌రుద్ర, రమేష్ రెడ్డి కల్పలత, రూపలక్ష్మి, హర్షిణి,కె.ఎల్‌కె. మణి, 'ఐమ్యాక్స్' వెంకట్ తదితరులు ఈ చిత్రం ప్రధాన తారాగణం.ఈ చిత్రానికి మేకప్ చీఫ్ : ఆర్.కె వ్యామజాల, కాస్టూమ్ చీఫ్ : ఎన్. మనోజ్‌కుమార్, కాస్ట్యూమ్స్ డిజైనర్స్ : రాజేష్ కామర్సు: అశ్విని, మార్కెటింగ్ : టాక్ స్కూప్ పీఆర్వో : పులగం చిన్నారాయణ, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్ : కె. రామాంజనేయులు (అంజిబాబు) పిన రషీద్ అమ్మద్‌ఖాన్, కో డైరెక్టర్ :కోట సురేష్‌కుమార్, పాటలు : రామ జోగయ్యశాస్త్రి, ఎడిటర్ మార్తాండ్ కె. వెంకటేష్ , డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ : పీజీ విందా, సంగీతం వివేక్‌సాగర్, లైన్ ప్రొడ్యూసర్ : విద్య శివలెంక, సహనిర్మాత : చింతా గోపాలకృష్ణా రెడ్డి, నిర్మాత : శివలెంక కృష్ణప్రదాద్, రచన - దర్శకత్వం : మోహనకృష్ణ ఇంద్రగంటి.

# భారీ యాక్షన్ డివోషనల్ ఎంటర్‌టైనర్‌గా 'రణమండల'



స్టార్ ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ నిర్మాణ సారథ్యంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై పీఎమ్ ఎఫ్ -46వ చిత్రానికి సన్నాహాలు మొదలైయ్యాయి. భారీ యాక్షన్ డివోషనల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరక్కెనుంది. హనుమంతుని నేపథ్యంలో రూపొందనున్న ఈ చిత్రంలో వీఎఫ్ ఎక్స్, యాక్షన్, ఎమోషనల్ సన్నివేశాలు కీలకంగా ఉండనున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన అధికార ప్రకటన, ఆదోని రణమండల దేవాలయంలో అట్టహాసంగా జరిగింది. రణమండ ఆంజనేయుని సన్నిధానంలో వేద పండితుల ఆశీర్వచనాలతో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ సమక్షంలో రణమండల చిత్రం టైటిల్ ఎనౌన్స్‌మెంట్‌తో పాటు ఫస్ట్‌లుకు విడుదలైంది. రణమండల ఆంజేయుని దేవాలయ క్షేత్ర నామన్నే ఈ చిత్రానికి టైటిల్‌గా పెట్టడం విశేషం. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే అధికారికంగా విడుదలవుతాయి. టైటిల్ ఎనౌన్స్‌మెంట్ సందర్భంగా నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ తన స్వస్థలం ఆదోనిలో సినిమాలు షూటింగ్ చేయాలనే ఎప్పటి నుంచో సన్నాహాలు చేస్తున్నప్పటికీ సరైన సమయం, కథ కోసం ఇన్నాళ్లు వెయిట్ చేయాల్సి వచ్చిందని, అయితే రణమండలకథ 2022 నుంచే సిద్ధం చేస్తున్నామని, పూర్తి ఆదోని పరిసర ప్రాంతాల్లోనే ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ జరుగుతుందని చెప్పారు. అలానే ఈ చిత్రానికి సంబంధించిన నటీనటుల వివరాలతో పాటు, టెక్నీషిన్ల వివరాలు త్వరలోనే ఆఫీషియల్‌గా ఎనౌన్స్‌మెంట్ చేస్తామని తెలిపారు. రణమండల ఆంజనేయని సన్నిధిలో రణమండల టైటిల్ ఎనౌన్స్‌మెంట్ జరగడం తనకు చాలా ఆనందాన్ని ఇచ్చిందని, నవంబర్‌లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి రానున్న పీఎమ్‌ఎఫ్ 47వ చిత్రాన్ని కూడా ఆదోనిలోనే పూజా కార్యక్రమాలతో ప్రారంభించి, పరిసర ప్రాంతాల్లోనే షూటింగ్ నిర్వహించే విధంగా సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

మొత్తంగా రెండు చిత్రాల్ని ఆదోనిలో ప్రారంభించి షూటింగ్ పూర్తి చేసి విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు వివరించారు. డివోషనల్, మైథాలజికల్ టచ్ ఉన్న చిత్రాలకి పాన్ ఇండియా వైడ్ రెస్పాన్స్ అద్భుతంగా ఉంటుందని, తమ బ్యానర్‌లోనే వచ్చిన కార్తికేయ 2కి వచ్చిన ఆదరణ, అవార్డులు అందుకు అద్భుతమైన ఉదాహరణ అని తెలిపారు. రణమండల చిత్రానికి కడా అదే రీతిన ప్రేక్షకుల ఆదరణ దక్కుతుందని నిర్మాత టీజీ విశ్వప్రసాద్ అన్నారు.



వ్యాక్సిన్ రంగంలో విప్లవాలు తెచ్చిన భారత్ బయోటెక్ సంస్థకఎండీగా

# హస్త కళలను ప్రోత్సహించాలని..

సుచిత్ర ఎల్ల.. అందరికీ సుపరిచితమే. వ్యాపార నిర్వహణతో విజయపథంలో నడుస్తున్నారు. మరో వక్క వ్యక్తిగత-వృత్తి జీవితాలకు సమప్రాధాన్యం ఇస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. దీపావళి వేళ బొమ్మల కొలువు ఏర్పాటుతో ఈతరం మహిళలకు స్ఫూర్తినిస్తున్నారు. స్త్రీ శక్తికి రూపం.. ఆమె ఇష్టపడితే ఎంత కష్టాన్నైనా ఎదిరించగలదు. అనుకున్నది సాధించగలదు. దసరా మనందరికీ ఇష్టే స్ఫూర్తి ఇదే. 2021లో తొలిసారి 250 బొమ్మలతో కొలువు(గొలు) పెట్టా. ఇప్పుడా సంఖ్య 500 దాటేసింది. ఈ బొమ్మలన్నీ హస్త కళాకారులవే. కళాకారులకు గౌరవం. వారి పనికి ప్రాధాన్యం ఇస్తా. ఇవి మన సంస్కృతినీ, చరిత్రనూ సజీవంగా ఉంచుతాయి. పశ్చిమ బంగ మట్టిబొమ్మలు, తమిళనాడు ఇత్తడి విగ్రహాలు.. ఇలా మనదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి హస్తకళాకృతులెన్నో సేకరించా. వీటిల్లో నల్లరాతి అందాల బాల రాముడు, కార్తికేయుడు, అన్నమయ్య బదులో బాలాజీ వంటి బొమ్మలూ కృష్ణలీల, రామ్ దర్బార్ వంటి ఘట్టాలూ ఉన్నాయి. చిన్నప్పుడు కొలువు పెట్టడం కోసం దసరా ఎప్పుడొస్తుందా అని వేచి చూసేదాన్ని. వచ్చే ఏడాదైనా అమ్మగోలు పెట్టిల్ని వెతికి నా కొలువులో పెట్టడానికి ప్రయత్నిస్తా. ఈ అలవాటు సాంస్కృతిక విలువల్ని భవిష్యత్తు తరాలకు అందిస్తుందని నా నమ్మకం. దసరా పూజలు, బొమ్మల కొలువు ఏర్పాటులో మా పిల్లలూ ఎంతో ఇష్టంగా పాల్గొంటారు.

# పదవీ విరమణ తరువాత ఎన్నో పతకాలు !

పదవీ విరమణ తరవాత నచ్చినవన్నీ చేయాలి.. మనవలు మనవరాళ్లతో ఆనందంగా గడిపేయాలి. చాలామంది ఇలా ఎన్నో ప్రణాళికలు వేసుకుంటారు. ఈ ముగ్గురు అక్కాచెల్లెళ్లు మాత్రం చిన్నప్పుడు వదిలిన ఆటలపై దృష్టిపెట్టారు. 600కు పైగానే పతకాలు సాధించడమే కాదు...గోల్డెన్ సిస్టర్స్‌గానూ గుర్తింపు తెచ్చుకున్నారు. రాజేశ్వరి, పద్మిని, భవాని, ఈ విజయరహస్యంతో తెలుసుకుందాం..

**వ్యవసాయమూ వచ్చు: ఈదుపుగంటి రాజేశ్వరి...**

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ధూళిపూడి మాది.



నాన్న టీచర్, వ్యవసాయమూ చేసేవారు. బ్యాడ్మింటన్ ఆడేవారు. మమ్మల్నీ ఆటల్లో ప్రోత్సహించారు. 1958లో ఎస్ఎస్ఎల్‌సీ రాశాక వివాహమైంది. మావారు రామ్మోహన్‌రావు పీఈటీ. మా ముగ్గురు పిల్లలు స్కూల్లో చేరాక భాషాప్రవీణ, పండిట్స్ శిక్షణ తీసుకున్నా. 1977లో అవనిగడ్డలోని గర్ల్స్ హైస్కూల్లో తెలుగు పండిట్‌గా చేరి 2000లో రిటైరయ్యాను. తెలుగులో ఎంఏ కూడా చేశా. రిటైర్మెంట్ తర్వాత ఖాళీగా ఉండాలనిపించలేదు. అప్పటికే పెద్ద చెల్లెలు పద్మిని అథ్లెటిక్స్‌లో రాణిస్తోంది. నేనూ, నా చెల్లెళ్లు చిన్నప్పుడు కబడ్డీ, ఖోఖో, రింగ్ టెన్నిస్ తెగ ఆడేవాళ్లం. మళ్లీ ఆడాలనిపించింది. అప్పటికే 60 ఏళ్లు నిండినా విశాఖపట్నంలో రాష్ట్రస్థాయి పోటీల్లో 5కి.మీ. నడక, 100మీ. పరుగు పందెంలో పాల్గొని గెలిచాను. ఆపై డిస్కస్‌త్రో, లాంగ్ జంప్, రిలే పరుగులనూ మొదలుపెట్టాను. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నా. 2018లో ఇండోనేషియాలో 100మీ. పరుగు, డిస్కస్ త్రో, లాంగ్ జంప్, రిలేల్లో బంగారు పతకాలొచ్చాయి. ఆరక తప్ప వ్యవసాయ పనులన్నీ వచ్చు. ఇప్పుడు నాకు 82 ఏళ్లు.చిన్న అనారోగ్య సమస్యా లేదు. పెయింటింగ్, ఎంబ్రాయిడరీ చేస్తా. ఇద్దరు చెల్లెళ్లనీ చదివిస్తున్నా.

**కలిసే వెళతాం: దాసరి భవాని**



నేను ఐటీఐ మెకానికల్ చేసి...డ్రిల్లింగ్ యంత్రాలకు సంబంధించి బిట్లు తయారుచేసే విభాగంలో కొన్నాళ్లు పనిచేశాను. మావారు వెంకట నారాయణ వర ప్రసాద్ విద్యుత్‌శాఖలో పనిచేసేవారు. 2011లో ఆయన మరణించాక విద్యుత్‌శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా చేరా. డిస్కం తరఫున రాష్ట్రస్థాయి పోటీల్లో డిస్కస్‌త్రోలో పాల్గొని కాంస్యం గెలుచుకున్నా. ఆ ఉత్సాహంతో నేనూ అక్కలను అనుసరించా. ముగ్గురం కలిసే పోటీలకు వెళతాం. చాలావరకూ బంగారు పతకాలతోనే తిరిగొస్తాం. హైజంప్, హర్డిల్స్, ట్రిపుల్ జంప్ పోటీల్లో పాల్గొంటున్నాను. 2018లో ఇండోనేషియాలో హై జంప్, హర్డిల్స్‌లో బంగారు పతకాలు సాధించడం మరువలేని అనుభూతి. నేను హై జంప్ చేస్తుంటే నిర్వాహకులే కంగారు పడుతుంటారు. 200 పతకాలు సాధించా. అక్కలిద్దరూ చాలా పెద్ద. అయినా వాళ్లు సాధిస్తోంటే గర్వంగా ఉండటమేకాదు. స్ఫూర్తిగానూ తీసుకుంటా. ఉత్తరాదిన మాకు గుర్తింపు ఎక్కువ. ట్రెక్కింగ్ చేస్తా. 60 ఏళ్లు దాటాయని శ్రీఖండ్ కైలాస్ ట్రెక్కింగ్‌కు అనుమతించలేదు. నాకేమైనా అయితే నాదే బాధ్యత అని లేఖ రాసిచ్చి మరీ ఎక్కా. 61 ఏళ్లవచ్చినట్లే అనిపించదు.

**నేనే మళ్లీపరిచయం చేశా : కనకమేడల పద్మిని...**



అక్కా చెల్లెళ్లకీ నేనే తిరిగి ఆట పరిచయం చేశా. బీహెచ్ఈఎల్ ఉద్యోగినిని. 2010లో అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా రిటైరయ్యా. మావారు నర్సింహారావు కూడా బీహెచ్ఈఎల్ ఉద్యోగే. 1992లో విమెన్స్ డేకి క్రీడాపోటీలు నిర్వహిస్తే.. క్రికెట్ డిస్కస్‌త్రో, క్యారమ్స్‌లో గెలిచా. అది చూసిన ఒకరు 40 ఏళ్ల దాటినవారు అథ్లెటిక్స్‌లో పాల్గొనేలా అసోసియేషన్ ఉంది.. 100 ఏళ్ల వచ్చేవరకూ ఆడొచ్చని చెప్పారు. అప్పటికే పిల్లలూ పెద్దవాళ్లయ్యారు. దీంతో చేరిపోయా. నాకిష్టమైన ట్రిపుల్ జంప్, లాంగ్ జంప్, డిస్కస్‌త్రోల్లో పాల్గొంటున్నా. మూడే ఆటలన్ని నిబంధన ఉంది కానీ లేదంటే మిగతావీ ప్రయత్నించేదాన్ని. జిల్లా, రాష్ట్ర, జాతీ, అంతర్జాతీయ పోటీలన్నింటిలో పాల్గొంటున్నా. 250కిపైగా పతకాలొచ్చాయి. నాకు 73 ఏళ్లు. ఇప్పటికీ 5 కి.మీ. నడకతోపాటు గంటసేపు గుంజీళ్లు తీస్తుంటా. పోటీలకు వెళ్లేప్పుడు కుక్కర్, పప్పులు, నెయ్యి ఉలవచారు వగైరా తీసుకెళ్లి స్వయంగా వంట చేసుకుంటాం. పోటీ పూర్తయ్యాక దగ్గర్లోని పుణ్యక్షేత్రాలనూ సందర్శిస్తాం.

# కురులకీ ఎస్‌పిఎఫ్ !



ఎండ నుంచి చర్మాన్ని రక్షించడానికి సన్‌స్క్రీన్ రాస్తుంటాం కదా! మరి కురుల సంగతేంటి? వాటికీ ఎస్‌పిఎఫ్ రక్షణ కావాలి. ఎండ వేడి, అతినీలలోహిత కిరణాల ప్రభావం కురులపైనా ఉంటుంది పొడిబారడం, ఊరికే తెగిపోవడం, చిట్లడం వంటివన్నీ ఎండ వల్లే! అందుకే కురులకీ సన్‌స్క్రీన్ వాడమంటున్నారు నిపుణులు. వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు, మాయిశ్చరైజర్, ఎస్‌పిఎఫ్ ఈ దుష్ప్రభావాల నుంచి కురులనుకాడతాయి. మాడునీ ఆరోగ్యంగా ఉంచుతాయి. అయితే ముఖానికి రాసేదే దీనికీ వాడేరు! జుట్టు కోసం ప్రత్యేకంగా సన్‌స్క్రీన్ లోషన్లున్నాయి. నిజానికి వీటిని కురులకు వేసుకున్న రంగు పోకుండా ఉండటానికి వాడమనేవారు వేడికి జుట్టు ఆరోగ్యం క్షీణించడం, ఊడిపోవడం లాంటివి పెరుగుతుండటంతో దీన్నీ ప్రత్యేకంగా సూచిస్తున్నారు. తలని ఇంతలా పట్టించుకునే సమయం లేదు. ఓపిక లేదు అంటారా అయితే ఎండలోకి వెళుతున్నప్పుడు స్కార్ఫ్‌తో కప్పడమో, టోపీని పెట్టుకోవడమో అయినా తప్పనిసరిగా చేయండి. అప్పుడు కురులకు రక్షణ దొరకడమే కాదు.. అవి ఆరోగ్యంగా మెరవడమూ గమనిస్తారు.

# మెనోపాజ్‌కి మరో కోణం !



పెరిగే బరువు, వేడి ఆవిర్లు, సరిగా నిద్ర పట్టకపోవడం.. మెనోపాజ్ అనగానే గుర్తుకొచ్చే ఇవి. ఇక మారిపోయే భావోద్వేగాలు సరేసరి. అనుభవించేవారికే తెలుస్తుంది. ఆ ఇబ్బంది ఏమిటో? అందుకే ఈ దశను మహిళల జీవితంలో ఓ సవాలు గానూ చెబుతారు. అయితే దీన్ని ఒకసారి సానుకూలంగా ఆలోచించి చూద్దామా? మామూలు రోజుల్లో ఎలాగున్నా.. పీరియడ్స్‌లో పనిచేయడం ఎంత ఇబ్బందిగా ఉంటుందో కదా! వస్తే ఒక గోల. సమయానికి రాకపోతే అదో భయం. ఇక ఆ సమయంలో ఉండే నొప్పి, చికాకు సంగతి సరేసరి. భావోద్వేగాలన్నీ ముప్పుముడతాయి. పీసీఓడీ మైగ్రెన్ ఉన్నవారి సంగతైతే చెప్పనక్కర్లేదు. ఎక్కడికి వెళ్తున్నా ప్యాడ్ మోసుకెళ్లాలి. వేడుకలు, పండగల వేళ వచ్చిందా.. సంబరాలు, పూజలన్నింటికీ దూరంగా ఉండాల్సిందే.

మెనోపాజ్‌తో నెలసరి గొడవ వదిలిపోతుంది. అంటే ఈ సమస్యలన్నీ పోయినట్లేగా! వేడుకలకైనా ఎప్పుడైనా సిద్ధమైపోవచ్చు. పెళ్లి కాకముందు చదువు, ఉద్యోగాలంటూ పరుగు. పెళ్లయ్యాక ఇంటి బాధ్యతలు, పిల్లల చదువులతో తీరికుండదు. మెనోపాజ్ దశకు చేరుకునేసరికి పిల్లలు వాళ్ల పనులు వారు చేసుకునే స్థాయికి చేరుకుంటారు. అంటే మీకోసం సమయం దొరికినట్లే. ఇప్పుడైనా ఇతరుల కోసం ఆలోచించక 'నాకేం కావాలి' అని ఆలోచించండి. ఒక అధ్యయనం ప్రకారం ఈ సమయంలో మహిళలు ఇంతకాలం తమలో గూడుకట్టుకున్న అసంతృప్తిని బయటపెడుతుంటారట. మీకూ అలా అనిపించిందా చేయండి కానీ..నచ్చినట్లుగా ఉండండి. నచ్చింది చేయండి. భావోద్వేగాలూ అదుపులో ఉంటాయి. మీకూ సంతృప్తి. యవ్వనంలో ఏదైనా చేసేయగలమన్న ధైర్యం ఉంటుంది. ఆ భావన మెనోపాజ్ కూడా కలిగిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. తిరిగి కెరియర్‌లో చేరతారా? వ్యాపారం ప్రారంభిస్తారా? ఒంటరి ప్రయాణాలను ఆస్వాదిస్తారా.. ఎందుకని చేసేయండి. యాత్రల్లో రాణిస్తున్నవారి జాబితాలో మీరూ చేరొచ్చు.

## రోజ్ కోకోనట్ బర్ఫీ



కావలసినవి : కొబ్బరి తురుము–3 కప్పులు, పంచదార–2 కప్పులు, పాలు–అరకప్పు, పాలపొడి–అరకప్పు, రోజ్‌సిరప్–పావుకప్పు,నెయ్యి 2 చెంచాలు, యాలకుల పొడి– అర చెంచా, డ్రైఫ్రూట్ పలుకులు– కొంచెం.

తయారీ : కొబ్బరి తురుమును ఒక పాత్రలోకి తీసుకుని పాలు, రోజ్ సిరప్‌లు వేసి బాగా కలపాలి. చివర్లో నెయ్యి, యాలకుల పొడి వేసి మరోసారి కలపాలి. ఈ మిశ్రమాన్ని ఒక పళ్లెంలో వేసి సమంగా సర్ది, డ్రైఫ్రూట్ పలుకులు చల్లాలి. కొంచెం ఆరిపోనిచ్చి, ఫ్రిజ్‌లో ఉంచాలి. ఓ అరగంట తర్వాత ముక్కలుగా కట్‌చేసుకోవాలి. ఇలా సులువుగా తయారైపోతుందన్నమాట రోజ్ కోకోనట్ బర్ఫీ సిద్ధం.

# క్షీరారామం..

శివక్షేత్రమైన క్షీరారామ లింగేశ్వర స్వామికి నిలయం పాలకొల్లు. పంచారామాల్లో క్షీరారామానికి ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ప్రాధాన్యముంది. సోమారామం, దాక్షారామం, కుమారారామం, అమరారామం..ఈ నాలుగూ ఇక్కడికి దగ్గరపుల్లోనే ఉన్నాయి. పాలకొల్లు అనే పేరు రావడానికి ఇక్కడి ఆలయంలో పాల రంగులో ఉన్న లింగమేకారణమంటారు. గోదావరి దక్షిణగంగా ప్రసిద్ధమైంది. శివుని జటాజూటం నుంచిదిగివచ్చిన నదిప్రవాహమే గోదావరి. గౌతమ మహర్షి గోహత్యా పాపం తొలగించడానికి శివుణ్ణి ఆశ్రయించాడు. అతడి వెంటపడి గౌతమ అయ్యింది. గోహత్యా స్థలాన్ని పునీతం చేసి గోదావరి అయ్యింది. నర్సాపురం లో సంగమమై అంతర్వేదిలో ఈ గోదావరి అంత ర్లీనం అవుతుంది. ఈ ఆలయ ప్రాంగణంలో నర్సదేవతా సమాహారం నాటి మతసామరస్యానికి సంకేతం. చైత్రశుద్ధ దశమినాడు పాలకొల్లు క్షీరారామ లింగేశ్వర స్వామి కల్యాణోత్సవం ఎప్పటిలా ఘనంగా నిర్వహిస్తున్నారు. పంచారామాలు శివుడికి ప్రీతికరమైన నివాస స్థానాలు. ఒక్కరోజు క్షీరారామంలో ఉంటే ఐదింటిపాటు కాశీలో ఉన్నంత పుణ్యఫలం దక్కుతుందని భక్తుల విశ్వాసం.

ఆధ్యాత్మికం

## తెలుసుకుందాం..



పద్మశ్రీ అవార్డు పొందిన మొదటి భారతీయ మహిళా శాస్త్రవేత్త కేరళకి చెందిన జానకీ అమ్మాళ్. డైరెక్టర్ జనరల్ ఆఫ్ ది బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా పదవి చేపట్టారామె. 1900 ల్లోనే వృక్ష శాస్త్రాన్ని ఎంచుకుని, చెరకు, వంగ మొక్కలు..అంటి వాటిపై కీలక పరిశోధనలు చేశారు అమ్మాళ్.


# మొటిమలు, బ్లాక్‌హెడ్స్ పోవాలంటే..



జామకాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్న విషయం తెలిసిందే. అయితే జామకాయలే కాదు.. జామాకుల వల్ల కూడా ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. వీటితో మొటిమలు, బ్లాక్‌హెడ్స్ సమస్యలకు చెక్ పెట్టొచ్చంటున్నారు నిపుణులు.

**మొటిమల నివారణకు....** మొటిమల సమస్యతో బాధపడే వారికి జామాకు చక్కటి పరిష్కారం చూపుతుంది. జామాకులో యాంటీసెప్టిక్ గుణాలు అధికంగా ఉంటాయి. అవి మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాని నశింపజేస్తాయి. దీనికోసం జామాకులతో చేసిన పేస్ట్‌ని మొటిమల దగ్గర అప్లై చేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ క్రమం తప్పకుండా చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది.


**బ్లాక్‌హెడ్స్ పోవాలంటే......** అమ్మాయిలను ఎక్కువగా ఇబ్బంది పెట్టే మరో సమస్య బ్లాక్‌హెడ్స్.. వీటికి జామాకు, కలబందతో చెక్ పెట్టొచ్చు. దీనికోసం ఒక టేబుల్ స్పూన్ జామాకు పేస్ట్‌ని తీసుకోవాలి. దానికి అంతే మొత్తంలో కలబంద గుజ్జు, చిటికెడు పసుపుని కలపాలి. ఇలా కలపగా వచ్చిన మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. అలా 20 నిమిషాల పాటు ఉంచిన తర్వాత చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. వారానికి మూడుసార్లు ఇలా చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.



# టపాసులు కాదండోయ్ !







ఇంటింటా దివ్వెల కాంతులు, వీధివీధిలో టపాసుల హోరు. దీపావళి అందచందాల్ని వర్ణించడానికి మాటలు సరిపోతాయా? భూచక్రాలు, విష్ణుచక్రాలు, చిచుబుడ్లు, మతాబులు, కాకర పువ్వొత్తులు, సీమ టపాకాయలు, రాకెట్లు.. ఎన్నెన్ని వెలుగులు, ఎంతెంత ధ్వనులు.. వాటి మీద మోజు కొద్దీ స్వీట్లు, చాక్లెట్లను క్రాకర్లలా చేశారు. నచ్చితే మీరూ ఇలాంటివి కొనుక్కోండి.













# రెజ్లింగ్‌లో భారత్‌కు మూడు పతకాలు



ఢిల్లీ: ప్రపంచ అండర్-23 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు పతకాల పంట పండింది. ఒక్క ఆదివారం రోజునే వివిధ విభాగాల్లో 3 పతకాలు భారత్ రెజ్లర్లు దక్కగా, మరో పతకం ఖాయమైంది. అంతకు ముందు శుక్రవారం భారత్ రెజ్లర్లు 2 కాంస్యాలు గెలుచుకున్నారు. దీంతో ఓవరాల్‌గా భారత్ ఖాతాలో 5 పతకాలు చేరాయి. అల్బేనియాలో జరుగుతున్న రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారత మహిళా రెజ్లర్ అంజలి 59 కేజీల విభాగంలో రజత పతకం కైవసం చేసుకుంది. మహిళల 59 కేజీల విభాగం సెమీ ఫైనల్లో ఇటలీకి చెందిన అరోరా రూసోపై విజయం సాధించిన అంజలి, తుది పోరులో ఉక్రెయిన్ రెజ్లర్ సోలోమియా చేతిలో ఓటమిపాలు కావడంతో రెండో స్థానంలో రజత పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే 55 కేజీల పురుషుల విభాగంలో చిరాగ్ ఫైనల్‌కు దూసుకెళ్లి మరో పతకం ఖాయం చేశాడు. 55 కేజీల గ్రీకో రోమన్ విభాగంలో రామచంద్ర మోర్ కాంస్య పతకాన్ని దక్కించుకున్నాడు. అంతేకాకుండా మహిళల 68 కేజీల విభాగంలో మోని క సైతం కాంస్య పతకాన్ని చేజిక్కించుకుంది. ఇక పురుషుల 55 కేజీల ఫైన ల్లో కిర్గిస్తాన్‌కు చెందిన అడిమాలిక్ కరాచోవ్‌తో చిరాగ్ తలపడనున్నాడు. 18 ఏళ్ల చిరాగ్ ప్రీక్వార్టర్ ఫైనల్లో 6-0తో జపాన్‌కు చెందిన ఒజావా గుకుటోపై గెలిచాడు. క్వార్టర్స్‌లో కజికిస్తాన్‌కు చెందిన ఐబస్ లజాటలోవ్‌పైన, సెమీ ఫైనల్లో కజికిస్తాన్‌కే చెందిన అలాన్ ఒరల్‌బెక్‌పై గెలిచి ఫైనల్‌కు అర్హత సాధించాడు. అభిషేక్ 61 కేజీలు, సుజీత్ 70 కేజీల విభాగంలో కాంస్య పతకా కోసం పోటీ పడనున్నారు.

# ప్రపంచ టీటీ ఛాంపియన్‌షిప్‌లో.. క్వార్టర్ ఫైనల్లోకి మనిక బత్రా



## నిరాశ పరిచిన శ్రీజ



ఢిల్లీ: ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారత్ స్టార్ మహిళా టేబుల్ టెన్నిస్ ప్లేయర్ మనిక బత్రా క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. అయితే తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ మాత్రం నిరాశే ఎదురైంది. తొలి రౌండ్‌లోనే శ్రీజ పరాజయం పాలైంది. ఫ్రాన్స్‌లోని మాంట్‌పెలియర్‌లో జరుగుతున్న ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో మనిక తన కన్నా ఎంతో మెరుగైన స్థానంలో ఉన్న రొమేనియా స్టార్ బెర్నాడెట్ సాక్స్‌కు షాకిచ్చింది. మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 30వ ర్యాంకర్ మనిక 3-1 (11-9), 6-11, 13-11, 11-9)తో టోర్నమెంట్ 8వ సీడ్ ప్రపంచ 14వ ర్యాంకర్ బెర్నాడెట్‌ను కంగుతినిపించింది. ఇద్దరు చెరో గేమ్ గెలిచి పోటాపోటీగా దూసుకెళ్తున్న తరుణంలో 3వ గేమ్‌లో మనిక పోరాటపటిమ మ్యాచ్‌లో గెలిచేందుకు దోహదం చేసింది. రెండు గేమ్ పాయింట్లను కాపాడుకున్న ఆమె ప్రత్యర్థిని ఓడించి 2-1తో ఆధిక్యంలో నిలిచింది. 4వ గేమ్‌లోనూ ఆదే ఆట తీరును కొనసాగించి మ్యాచ్‌లో గెలిచింది. మెరుగైన రొమేనియన్ క్రీడాకారిణి 29 నిముషాల్లోనే ఓడించింది. ఈ మ్యాచ్‌కు ముందు ముఖాముఖీ పోటీల్లో 5-5తో సమంగా నిలువగా, తాజా విజయంతో భారత్ ప్లేయర్ 6-5తో పై చేయి సాధించింది. పారిస్ ఒలింపిక్స్‌లోనూ భారత స్టార్ 3-2తో బెర్నాడెట్ సాక్స్‌ను ఓడించింది. ఇక తొలి రౌండ్ పోరులో శ్రీజ 2-3 (11-6, 7-11, 1-11, 11-8, 8-11)తో ప్రపంచ 13వ ర్యాంకర్ ప్యూర్టోరికోకు చెందిన ఆడ్రియాన దియాజ్ చేతిలో ఓడిపోయింది. క్వార్టర్ ఫైనల్‌లోన మనిక, చైనాకు చెందిన ప్రపంచ 21వ ర్యాంకర్ క్రియన్‌తో తలపడనుంది. మరో ప్రీక్వార్టర్స్‌లో ఆమె ఎ 3-0తో చైనాకే చెందిన టాప్ సీడ్ వాంగ్ యిది ని ఓడించింది.



# జోహార్ కప్ హాకీలో భారత్‌కు కాంస్యం

ఢిల్లీ: సుల్తాన్ జోహార్ కప్ అండర్-21 అంతర్జాతీయ పురుషుల హాకీ టోర్నమెంట్‌లో భారతజట్టు కాంస్య పతకం కైవసం చేసుకుంది. మలేషియా వేదికగా జరిగిన జోహార్ కప్ పోరులో భారత్ జట్టు షూటౌట్‌లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసి కాంస్యం ఖాతాలో వేసుకుంది. గోల్‌కీపర్ విక్రమ్‌జిత్ సింగ్ ప్రత్యర్థి మూడు గోల్స్ ప్రయత్నాలను అడ్డుకోవడంతో భారత్ జట్టు విజయం సాధించింది. నిర్ణీత సమయంలో ఇరు జట్టు రెండేసి గోల్స్ చేయగా, ఫలితం తేల్చేందుకు నిర్వహించిన షూటౌట్‌లో భారత్ 3-2తో గెలుపొందింది. షూటౌట్‌లో భారత్ తరఫున గుర్‌జోత్ సింగ్, మన్‌మీత్‌సింగ్, సౌరభ్ ఆనంద్ గోల్ కొట్టారు. అంతకు ముందుకు భారత్ తరఫున దిల్ రాజ్ సింగ్ 11వ నిముషంలోను, మన్‌మీత్ సింగ్ 20వ నిముషంలోను ఒక్కో గోల్ చేయగా, న్యూజిలాండ్ తరఫున బ్రౌన్ 51వ నిముషంలోనూ, జాంటి ఎల్మ్స్ 57వ నిముషంలోనూ చెరో గోల్ చేశారు. ఆరంభం నుండి మ్యాచ్‌పై పట్టు కొనసాగించిన భారత్ జట్టు చివరి క్వార్టర్‌లో ప్రత్యర్థికి కోలుకునే అవకాశం ఇచ్చింది.

# వరల్డ్ టెస్ట్‌లో భారత్ సంక్లిష్టం

## 6 మ్యాచ్‌ల్లో గెలిస్తేనే ఫైనల్‌కు ఛాన్స్



ఢిల్లీ: న్యూజిలాండ్‌తో ఓటమి టీమిండియాను సంక్లిష్ట పరిస్థితుల్లో నెట్టేసింది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో వరుసగా మూడోసారి ఫైనల్‌పై కన్నేసిన టీమిండియాకు బ్యాక్ టు బ్యాక్ ఎదురు దెబ్బ తగిలింది. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో వరుసగా రెండు మ్యాచ్‌లో ఓటమిని మూటగట్టుకుంది. దీంతో టీమిండియా ఫైనల్ ఛాన్స్‌లు మరింత కష్టాల్లో పడ్డాయి. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో టీమిండియాపై ఓటమి ప్రభావం చూపింది. పట్టికలో టీమిండియా అగ్రస్థానంలో కొనసాగుతున్నప్పటికీ పాయింట్ల పర్సంటేజ్‌లో తగ్గుదల చోటు చేసుకుంది. ఇప్పటి వరకూ ఆడిన 13 టెస్టుల్లో 8 విజయాలు సాధించింది. మరో4 మ్యాచ్‌లో ఓడి, ఒకటి డ్రాగా ముగించింది. దీంతో టీమిండియా ఖాతాలో 98 పాయింట్లు ఉన్నాయి. అయితే న్యూజిలాండ్‌తో పోటమి ఫలితంగా పాయింట్ల పర్సంటేజ్ 68.06 నుండి 62.82 శాతానికి పడిపోయాయి. రెండోస్థానంలో ఉన్న ఆస్ట్రేలియా 62.50 శాతంతో భారత్ దరిదాపులకు చేరింది. ఈ రెంటి మధ్య కేవలం 0.32 శాతం మాత్రమే తేడా ఉంది. ఈ నేపథ్యంలో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరాలంటే ఏదైనా మ్యాజిక్ జరగాల్సిందే. ఎందుకంటే ఫైనల్‌కు చేరడానికి టీమిండియాకు ఇంకా మిగిలిన 6 మ్యాచ్ లన్నింటిలోనూ విజయం సాధించాల్సి ఉంది. అందులో స్వదేశంలో న్యూజిలాండ్‌తో 1 మ్యాచ్, ఆస్ట్రేలియా గడ్డపై 5 టెస్టులు ఆడాల్సి ఉంది. భారత్ ఇతరుల ఫలితాలపై ఆధారపడకుండా వరుసగా మూడోసారి ఫైనల్‌కు అర్హత సాధించడంతో 70 శాతం పాయింట్ల పర్సంటేజ్ ఉండాల్సిందే. అటే మిగిలిన 6 మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచ్‌లోనూ టీమిండియా ఓడిపోకూడదు.ఇందులో 5 గెలిచి, 1డ్రా చేసుకున్నా భారత్ జట్టు 71.05 పాయింట్ల శాతానికి చేరుకుని నేరుగా ఫైనల్‌లోకి ప్రవేశించే అవకాశం ఉంటుంది. అలాగే 6 మ్యాచ్‌ల్లో 4 గెలిచినా ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. కానీ ఇక్కడ ఇతర జట్ల ఫలితాలు ఆధారంగా ఉంటాయి. న్యూజిలాండ్‌తో చివరి టెస్టు, ఆస్ట్రేలియాపై 3-2తో భారత్ గెలిస్తే ఈ శాతం 64.04 శాతంగా ఉంటుంది. అయితే ఇక్కడ శ్రీలంకపై ఆస్ట్రేలియా 2-0తో గెలవాల్సి ఉంటుంది. అలాగే 6 మ్యాచ్‌లో భారత్ 5 కంటే తక్కువ గెలిచినా, దక్షిణాఫ్రికా తదుపరి అన్ని మ్యాచ్‌ల్లోనూ గెలవకూడదు. ఎందుకంటే దక్షిణాఫ్రికా తదుపరి 5 మ్యాచ్‌లు గెలిస్తే ఆ శాతం 69.44 శాతంగా ఉంటుంది. ఇందువల్ల భారత్ జట్టు ఫైనల్ రేస్‌కు దూరమయ్యే అవకాశం ఉంది. ఈ లెక్కన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని భారత్ 4-0 లేదా 5-0తో కైవసం చేసుకోవాలి. అది దాదాపు అసాధ్యమే అవుతుంది. లేదా 2 మ్యాచ్‌లో విజయం సాధించి, మిగిలిన 4 టెస్టులను డ్రా గా ముగించుకుంటే 60 వృత్తం పాయింట్ల పర్సెంటేజ్‌తో ఉంటుంది. అయితే అప్పుడు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. మరోవైపు పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ 4వ స్థానంలో కొనసాగుతోంది. 10కి గాను 5 మ్యాచ్‌ల్లో నెగ్గి, మరో 5 టెస్టుల్లో ఓడింది. దీంతో ప్రస్తుతం 60 పాయింట్లు, 50.00 శాతం పర్సంటేజ్‌తో ఉంది. న్యూజిలాండ్ ఇంకా 4 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అందులో 4 మ్యాచ్‌ల్లో నెగ్గితేనే ఫైనల్ అవకాశాలు ఉంటాయి.

# వెస్టిండీస్ విజయం

## 8 వికెట్ల తేడాతో శ్రీలంక ఓటమి

ఢిల్లీ: శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల్లో 8 వికెట్ల తేడాతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన వెస్టిండీస్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ తొలుత శ్రీలంకను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. అయితే శ్రీలంక స్కోర్ 17.2 ఓవర్లలో 81-1 వద్ద వర్షం మ్యాచ్‌కు అంతరాయం కలిగించింది. ఆ తర్వాత దాదాపు రెండు గంటల తర్వాత మ్యాచ్ మళ్లీ తిరిగి ప్రారంభమైంది. మ్యాచ్‌ను 23 ఓవర్లకు కుదించారు. ఈ క్రమంలో మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత




ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 156 పరుగులు చేసింది. లంక బ్యాటర్లలో కుశాల్ మెండిస్ 22 బంతుల్లో 56 పరుగులు, 9 ఫోర్లు, 1 సిక్స్, నిస్సాంక 56 పరుగులతో హాఫ్ సెంచరీలతో మెరిశారు. అనంతరం డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం వెస్టిండీస్ టార్గెట్‌ను 23 ఓవర్లలో 195 పరుగులుగా నిర్ణయించారు. ఈ భారీ లక్ష్యాన్ని వెస్టిండీస్ సునాయసంగా ఛేదించింది. 22 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి కరేబియన్లు ఊదిపడేశారు కాగా మూడేళ్ల తర్వాత విండీస్ వన్డే జట్టులోకి వచ్చిన ఓపెనర్ ఎవిన్ లూయిస్ విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. కేవలం 61 బంతుల్లోనే 9 ఫోర్లు, 4 సిక్సులతో లూయిస్ 102 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు, సర్విన్ రూథర్ ఫర్డ్ 26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులతో 50 పరుగులు చేసి మెరుపు హాఫ్ సెంచరీ సాధించాడు. ఇక ఈ ఓటమితో వెస్టిండీస్ వైట్‌వాష్ నుండి తప్పించుకుంది. అదే విధంగా తొలి 2 వన్డేల్లోనూ విజయం సాధించిన శ్రీలంక 2-1 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకుంది.

# వాణిజ్యం

# ఆఫీస్ స్పేస్‌కు పెరిగిన డిమాండ్

న్యూఢిల్లీ, అక్టోబరు 27: కార్యాలయ వసతుల లీజింగ్ (ఆఫీస్ స్పేస్)కు బలమైన డిమాండ్ కొనసాగుతోంది. సెప్టెంబరు త్రైమాసికంలో దేశవ్యాప్తంగా ఎనిమిది ప్రముఖ పట్టణాల్లో 24.8 మిలియన్ చదరపు అడుగుల మేర (ఎస్ఎఫ్‌టి) ఆఫీస్ లీజింగ్ నమోదైంది. క్రితం యేడాది ఇదే కాలంలోని గణాంకాలతో పోలిస్తే 66శాతం పెరిగింది. ఆఫీస్ స్పేస్ లీజింగ్ మార్కెట్ చరిత్రలో త్రైమాసికం వారీ ఐదీ రెండో గరిష్ట స్థాయి. ఈ యేడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకు 9 నెలల్లో 66.7 మిలియన్ జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఆఫీస్ మార్కెట్ గణాంకాలతో కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ ఒక నివేదికను విడుదల చేసింది. మార్కెట్ మూలాలు బలంగా ఉండటంతో భారతఆఫీస్ మార్కెట్లో లీజింగ్ అసాధారణ స్థాయిలో కొనసాగుతోంది. టాప్-8 పట్టణాల్లో వేకెన్సీ రేటు తక్కువగా ఉండటం ఆఫీస్ వసతులకు బలమైన డిమాండ్‌ ను సూచిస్తోంది అని కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ ఇండియా సిఇఒ అన్షుల్ జైన్ తెలిపారు. ఈ వృద్ధిలో గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు (జిసిసి) కీలక పాత్ర పోషిస్తున్నా యని, అదిప్యరలు, వృద్ధికి కీలక అవుట్ సోర్స్ మార్కెట్‌గా భారత్ స్థానాన్ని బలోపేతం చేస్తున్నాయని కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ నివేదిక తెలిపింది. జీవిత కాలంలో నగటు త్రైమాసిక లీజింగ్ 20 మిలియన్ ఎస్ఎఫ్‌టిగా ఉంటోందని,2024 మొత్తం మీద లీజింగ్ 80 మిలియన్ ఎస్ఎఫ్‌టిని దాటుతుందని కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ టెనెంట్ రిప్రజెంటేషన్ ఎండీ వీరబాబు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో సరఫరా పరిమితంగా ఉన్నట్లు చెప్పారు. సమీప కాలంలో సరఫరా పెరగొచ్చని, అయినా సరే డిమాండ్ ఎక్కువగా ఉంటుందన్నారు. టాప్-8 పట్టణాల్లో వేకెన్సీ రేటు 17.1 శాతంగా సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైంది. ఇది 14 త్రైమాసికాల కనిష్ట స్థాయి కావడం విశేషం. జూన్ త్రైమాసికంతో పోలిస్తే 0.60 శాతం మేర వేకెన్సీ రేటు తగ్గింది. హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ ఎన్‌సిఆర్, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, పుణె, అహ్మదాబాద్ పట్టణాల గణాంకాలు ఈ నివేదికలో ఉన్నాయి.



ఎస్ఎఫ్‌టి మేర లీజింగ్ నమోదైంది. పూర్తి యేడాదికి 80 మిలియన్ ఎస్ఎఫ్‌టి దాటి పోతుందని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్ సంస్థ అంచనా వేసింది. గతేడాది టాప్-8 పట్టణాల్లో 74.5 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ లీజు లావాదేవీలు నమోదయ్యాయి. 2018లో 49.1 మిలియన్ ఎస్ఎఫ్‌టి, 2019లో 67.7 మిలియన్ ఎస్ఎఫ్‌టి, 2020లో 46.6 మిలియన్ ఎస్ఎఫ్‌టి, 2021లో 50.4 మిలియన్ ఎస్ఎఫ్‌టి, 2022లో 72 మిలియన్ ఎస్ఎఫ్‌టి చొప్పున లీజింగ్ నమోదైంది.

# ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై సంస్థల శ్రద్ధ

న్యూఢిల్లీ, అక్టోబరు 27: ఇటీవల కీలక కంపెనీల్లో పని చేస్తున్న ఉద్యోగులు పని ఒత్తిడి కారణంగా ఆత్మహత్య చేసుకోవడం దేశీయ కార్పొరేట్ రంగంలో కీలక చర్చకు దారితీసింది. దీంతో చాలా కంపెనీలు ఉద్యోగుల శ్రేయస్సు, ఉత్పాదకత పై ప్రభావాన్ని చూపే వారి మానసిక ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం ప్రారంభించాయి. ఇప్పటికే పలు కంపెనీలు ఆఫీసు ఒత్తిడిని ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు తీసుకోగా, జీవిత ఘటనలతో మరి కొన్ని కంపెనీలు ఈ అంశంపై దృష్టిసారిం చాయి. ఉద్యోగులు ఇతర కంపెనీలకు వెళ్లకుండా, సంస్థ వృద్ధికి ఆటంకం కలగకుండా ఉండేందుకు తగిన వాతావరణం కల్పించాలని భావిస్తున్నాయి. దానికోసం మెంటల్ హెల్త్‌డే, కౌన్సిలింగ్ సర్వీసెస్‌తో పాటు మేనేజర్లు తమ టీమ్‌కు సరైన సూచనలు చేసేవిధంగా శిక్షణ అందించడం మొదలు పెట్టాయి. అంతేకాకుండా ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా రహస్యంగా కొన్సి లింగ్, సపోర్ట్ ఇవ్వడం కోసం ఎంప్లాయి అసిస్టెన్స్ ప్రోగ్రామ్ (ఇఎపి) వంటి కార్యక్రమాలను అమలు చేస్తు న్నాయి. దీనిద్వారా ఉద్యోగు లకు అవసరమైన సహాయాన్ని, వారితో పాటు కుటుంబసభ్యులకు కూడా సహకారం అందిస్తున్నాయి. 24 గంటల పాటు ఇఎపి కౌన్సిలింగ్ సపోర్ట్ ఉద్యోగులకు లభి స్తుందని అన్నారు. గత సంవత్సరం మెంటల్ హెల్త్ అండ్ వెలెనెస్ కోషియంట్ ఎట్ వర్క్‌ప్లేస్ 2023 సర్వే, దేశంలోని కార్పొరేట్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సవాళ్ల గురించి అధ్యయనం చేసింది. దీని ప్రకారం దాదాపు 48శాతం కార్పొరేట్ ఉద్యోగులు తాము మానసిక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నట్టు చెప్పారు. వారిలో 56శాతం మహిళా ఉద్యోగులు మరింత ఎక్కువ ఇబ్బంది పడ్డారు. ప్రధానంగా 35-45 యేళ్ల వయస్సు గలవారు దాదాపు 50శాతం మంది ఒత్తిడి వల్ల వారు ఉత్పాదకతలో వెనుకబడి ఉన్నారని అధ్యయనం పేర్కొంది. ఈ ఒత్తిడి




అత్యధికంగా ఇ-కామర్స్ రంగంలో ఉన్నట్లు గుర్తించారు. ఈ రంగంలో 64శాతం మంది ఉద్యోగులు సవాళ్లు ఉన్నాయని చెప్పారు. ఇతర ప్రభావిత రంగాలలో ఎఫ్ఎంసిజి 56శాతం, ఆటోమొబైల్, హెల్త్‌కేర్ 55శాతం, హాస్పిటాలిటీ 53శాతం, టిపిఒ 47శాతం, బ్యాంకింగ్ 41శాతం, విద్య 39శాతం, ఈటీ 38 శాతం మంది ఆయా కంపెనీల్లో పని ఒత్తిడి ఉన్నట్లు ధృవీకరించారు.

# యుపిఐ వర్సెస్ యుపిఐ వాలెట్ మధ్య తేడా?

ముంబై, అక్టోబరు 27: దేశంలో నగదు రహిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యుపిఐ చెల్లింపుల విధానం అంతకంతకూ వృద్ధి చెందుతోంది. మొబైల్ నంబర్ ద్వారా బ్యాంకు ఖాతాలను అనుసంధానం చేసుకుని సులభంగావినియోగించుకునే అవకాశం ఉండడంతో చాలామంది ఈచెల్లింపుల విధానంలోకి మారారు. ఇంకా మారుతున్నారు. దీంతో జేబులో నగదు తీసుకెళ్లే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో యుపిఐ చెల్లింపుల విధానాన్ని మరింత సురక్షితంగా, సులభంగా మార్చడంలో భాగంగా ఎన్‌పిసిఐ (నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఎప్పటికప్పుడు మార్పులు తీసుకుంటోంది. ఇందులో భాగంగా చిన్న చిన్న లావాదేవీల కోసం 'యుపిఐ వాలెట్' విధానాన్ని ఈ మధ్యే ప్రవేశ పెట్టింది. యుపిఐపేమెంట్లతో పోలిస్తే యుపిఐ వాలెట్ పేమెంట్లు మరింత సౌకర్యవంతంగా, పలు విధాలా సురక్షితంగా ఉంటాయి.





యుపిఐలో వినియోగదారుడు తన బ్యాంకు ఖాతాలను అనుసంధానం చేయాల్సి ఉంటుంది. యుపిఐ వాలెట్‌లో బ్యాలెన్స్‌ను యుపిఐ నుంచి ట్రాన్స్‌ఫర్ చేసుకోవాల్సి ఉంటుంది. యుపిఐలో బ్యాంకు ఖాతాలను అనుసంధానించుకోవాలి. యుపిఐ వాలెట్‌లో యుపిఐకి లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. యుపిఐ విధానంలో ట్రాన్స్‌ఫర్ చేసే నగదు బ్యాంకు ఖాతాల నుంచి కట్ అవుతుంది. అయితే యుపిఐ వాలెట్‌లో మాత్రం వాలెట్ నుంచి అవతలి వ్యక్తి బ్యాంకు ఖాతాకు బదిలీ అవుతుంది. యుపిఐ వాలెట్ ను ఉపయోగించి చిన్న చిన్న లావాదేవీలు మాత్రమే చేయాల్సి ఉంటుంది. ఒక ట్రాన్సాక్షన్‌లో గరిష్టంగా రూ.1000 మాత్రమే పంపించే అవకాశం ఉంటుంది. ఒక రోజులో గరిష్టంగా రూ.10వేల వరకు పంపించవచ్చు. కాబట్టి ఇందులో సైబర్ మోసాలు జరిగినా రిస్క్‌లో ఉండే డబ్బు తక్కువగా ఉంటుంది. ఇక యుపిఐ వాలెట్‌లో యుపిఐ మాదిరిగా డబ్బు బదిలీ చేసే ప్రతిసారి పిన్‌ను ఎంటర్ చేయాల్సిన అవసరం లేదు. దీంతో చెల్లింపులను వేగంగా, సులభంగా చేసేందుకు అవకాశం ఉంది. కిరాణా దుకాణాలు, టీస్టాల్ వంటి చిన్న ఖర్చులకు యుపిఐ వాలెట్ ప్రయోజనకరంగా ఉంటుంది. మొత్తంగా యుపిఐ వాలెట్ పరిధి తక్కువే అయినా భద్రత, సౌలభ్యం విషయంలో కాస్త మెరుగనే చెప్పుకోవాలి.

# స్టాక్ మార్కెట్‌పై జెరోధా సిఇఒ సలహాలు!

ముంబై, అక్టోబరు 27: దేశీయ స్టాక్ మార్కెట్లు ఇటీవల భారీగా పడిపో తున్న నేపథ్యంలో స్టాక్‌బ్రోకింగ్ సంస్థ జెరోధా వ్యవస్థాపకుడు నితిన్ కామత్ ఇన్వెస్టర్లకు సలహా ఇచ్చారు. సరైన రిస్క్ మేనేజ్‌మెంట్‌తోనే స్టాక్ మార్కెట్లో లాభాలు పొంద వచ్చన్నారు. మార్కెట్ ట్రెండ్‌కు తగిన వ్యూహం అనుసరించని వారు త్వరగా నష్టపోతారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన తన ట్విటర్‌లో కొన్ని అంశాలను పంచుకున్నారు. 'ఈక్విటీ మార్కెట్లో దాదాపు 20 యేళ్ల అనుభవం ఉంది. సరైన రిస్క్ మేనేజ్‌మెంట్ లేనివారు లాభాలు ఆర్జించడం ఇప్పటి వరకు చూడలేదు. మార్కెట్ ట్రెండ్‌కు తగిన ప్రణాళిక లేకుండా ట్రేడింగ్ చేసేవారు త్వరగా నష్టపోతారు. మార్కెట్ రిస్క్‌లకు తగిన విధంగా పోర్ట్‌ఫోలియోను నిర్వహించాలి. లేదంటే డబ్బు సంపాదించడం కష్టం. రిస్క్ తక్కువగా తీసుకుంటే రిటర్న్‌లు కూడా అందుకు అనుగుణంగానే తక్కువ ఉంటాయి. అలాగని ఎక్కువ రిస్క్ తీసుకోవడం ప్రమాదం. కొన్నిసార్లు మొత్తం డబ్బు నష్టపోవాల్సి వస్తుంది. కాబట్టి రిస్క్ నిర్వహణ చాలా ముఖ్యం. పోర్ట్‌ఫోలియో ఆధారంగా రిస్క్ మేనేజ్‌మెంట్ ఉండాలి. ఇది ట్రేడర్, ఇన్వెస్టర్ క్రమశిక్షణపై ఆధారపడి ఉంటుంది అని కామత్ అన్నారు. అంతర్జాతీయ అనిశ్చితులు, అమెరికా ఎన్నికలు, పెరుగుతున్న ఎఫ్ఐఐ అమ్మకాలు వెరసి స్టాక్ మార్కెట్లు ఇటీవల భారీగా నష్టపోతున్నాయి. దీర్ఘకాలంలో రాబడులు ఆశించే ఇన్వెస్టర్లకు ఇలా మార్కెట్లు నష్టపోతుండడం మంచి అవకాశంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో మరిన్ని ఎక్కువ స్టాక్‌లు తక్కువ ధరకే లభించే అవకాశం ఉందని సూచిస్తున్నారు.

# దేశంలో డిజిటల్ చెల్లింపుల హవా

న్యూఢిల్లీ, అక్టోబరు 27: గతంలో బయటకు వెళితే జేబులో డబ్బులు పెట్టుకుని వెళ్లేవారు. అత్యవసర సమయంలో ఉపయోగించుకునేందుకు ఏటిఎం కార్డును ఉంచుకునేవారు. కానీ ఇప్పుడు కేవలం స్మార్ట్‌ఫోన్ జేబులో ఉంటే చాలా అన్ని పనులూ చక్కబెట్టవచ్చు. బ్యాంకు ఖాతాలో డబ్బులుంటే అన్ని రకాల షాపింగ్‌లు చేయవచ్చు. పేదవారి నుంచి సంపన్నుల వరకూ తమ పరిధిలో డిజిటల్ లావాదేవీలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో గత మూడేళ్లలో డిజిటల్ చెల్లింపులు దాదాపు రెట్టింపు అయ్యాయని ఆర్‌బిఐ నివేదిక చెబుతోంది. దేశంలో జరుగుతున్న డిజిటల్ చెల్లింపులపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధ్యయనం చేసింది. ముఖ్యంగా కరోనా మహమ్మారి తర్వాత దేశంలో డిజిటల్ చెల్లింపులు అత్యంత వేగంగా పెరిగాయని వెల్లడించింది. ఆర్‌బిఐ నివేదిక ప్రకారం, గడిచిన మూడేళ్లలో డిజిటల్ చెల్లింపులు రెట్టింపు అయ్యాయి. అయితే నగదు చెల్లింపులు ఇప్పటికీ 60శాతం ఉండడం విశేషం. 2021 మార్చి ముగింపునాటికి 14 నుంచి 19 శాతంగా ఉన్న డిజిటల్ చెల్లింపులు 2024 మార్చి నాటికి దాదాపు 40 నుంచి 48శాతానికి చేరాయి. అంటే దాదాపు మూడేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగాయి. ఆర్‌బిఐ కరెన్సీ మేనేజ్‌మెంట్ విభాగానికి చెందిన ప్రదీప్ భూయాన్ తెలిపిన వివరాల ప్రకారం, 2021 జనవరి-మార్చి మధ్య కాలంలో ప్రైవేట్ వినియోగంలో నగదు చెల్లింపుల వాటా 81 నుంచి 86 శాతం నమోదైంది. అదే 2024లో అదే సమయానికి 52 నుంచి 60శాతానికి పడిపోయింది. ఫిజికల్, డిజిటల్ చెల్లింపు రీతులను అధ్యయనం చేసే



క్యాష్ యూసేజ్ ఇండికేటర్ ద్వారా ఈ విషయాన్ని అధ్యయనం చేశారు. దీని ద్వారా 2011 నుంచి 2024 వరకూ ప్రజల ఖర్చు వివరాలను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం 2016లో 500, 1000 రూపాయల నోట్లను రద్దు చేసింది. ఆ సమయంలో యుపిఐ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆర్థిక లావాదేవీలకు ఇబ్బంది కలుగకుండా ఈ చర్యలు తీసుకుంది. అయితే 2020లో కోవిడ్ సమయంలో డిజిటల్ లావాదేవీలు ఊపందుకున్నాయి. వ్యక్తి నుంచి వ్యాపారికి జరిగే లావాదేవీలలో యుపిఐ వాటా 2020-2021లో 33శాతం ఉండేది. అది 2023-24 నాటికి 69శాతానికి గణనీయంగా పెరిగిపోయింది. సాధారణంగా నగదు చెల్లింపులు జరిగినప్పుడే చిల్లర సమస్య ఎక్కువగా ఉంటుంది. ఆ విషయంలో ఎక్కువ వ్యాపారస్తుడు, కొనుగోలుదారుడు మధ్య వాగ్వాదాలు కూడా జరిగేవి. డిజిటల్ పేమెంట్ విషయంలో ఆ ఇబ్బంది ఉండదు. డబ్బులను ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేయడం చాలా సులువుగా ఉంటుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.